ninadam.in

తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

| శనివారం, జనవరి 31, 2026 | సంపుటి - 22 | సంచిక 129 | వెల - 7 | పేజీలు - 12 - 8 |
|---|---|---|---|---|

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam



## మేడారం

# జనసంద్రం

### పోటెత్తిన భక్తులు

- చీరే.. సారే.. నిలువెత్తు బంగారం..
- తల్లుల దర్శనంతో భక్తుల తన్మయత్వం
- పలువురు ప్రముఖుల దర్శనాలు
- క్యూలైన్లలో గంటలతరబడి నిరీక్షణ

2

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో /మేడారం, (నినాదం):**

మేడారం గద్దెలపై వనదేవతలు కొలువుదీరడంతో మొక్కులు చెల్లించుకునేందుకు భక్తులు పోటెత్తు తున్నారు. సమ్మక్క, సారలమ్మను చూసి తన్మ యత్వంతో భక్తులు ఉప్పొంగిపోతున్నారు. మేడారం మహాజాతర మూడోరోజు శుక్రవారం పలువురు ప్రముఖులు మేడారం చేరుకుని తల్లులను దర్శించుకున్నారు. నిలువెత్తు బంగారం(బెల్లం), చీరె సారె సమర్పించు కున్నారు. లక్షలాది మంది రాకతో జంపన్నవాగు తోపాటు గద్దెలకు వెళ్లే దారులన్నీ జనంతో కిటకిటలాడాయి.

## మరోమారు

### కేసీఆర్‌కు సిట్ షాక్

# నోటీసులు



- ఫామ్‌హౌస్ విచారణ కుదరదని స్పష్టీకరణ
- నందినగర్ ఇంట్లోనే విచారిస్తామని వెల్లడి
- ఆదివారం 3గంటలకు విచారణకు సిద్ధంగా ఉండాలని నోటీస్
- న్యాయనిపుణులతో చర్చించి నోటీసులు ఇచ్చిన సిట్

2

**ఫోన్ ట్యాపింగ్ కేసుకు సంబంధించి తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు బిగ్ షాక్ తగిలింది. సిట్ అధికారులు శుక్రవారం మరోసారి ఆయనకు నోటీసులు ఇచ్చారు. ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే కేసీఆర్‌ను విచారించాలని నిర్ణయించారు. ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు అందుబాటులో ఉండాలని తెలిపారు.**

**హైదరాబాద్,జనవరి30(నినాదం):**

నిన్న( గురువారం) సిట్ అధికారులు కేసీఆర్‌కు నోటీసులు ఇచ్చిన సంగతి తెలిసిందే. నందినగర్‌లోని కేసీఆర్ నివాసానికి సిట్ అధికారులు వెళ్లి నోటీసులు అంద జేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3:00 గంటలకు విచార ణకు అందుబాటు లో ఉండాలని నోటీసులో స్పష్టం చేశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న కేసీఆర్ అభ్యర్థనను సిట్ తిరస్కరించింది.



2

దానం అనర్హతపై

## స్పీకర్ విచారణ

- కౌశిక్ రెడ్డి పిటిషన్ ఆధారంగా క్రాస్ ఎగ్జామిన్
- సమయం కోరిన బిజెపి నేత మహేశ్వరెడ్డి
- 18న విచారణకు హాజరు కావాలని గడువు

**హైదరాబాద్,జనవరి30 (నినాదం):**

పార్టీ ఫిరాయింపు కేసులో ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ విచారణ పూర్తయ్యింది. బీఆరఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి వేసిన పిటీషన్లపై తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారణ చేపట్టారు. దానంపై అనర్హత వేటు వేయాలని పాడి కౌశిక్ రెడ్డి, మహేశ్వర్ రెడ్డి పిటిషన్‌లు దాఖలు చేశారు. ముందుగా బీఆరఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిగింది. దానం తరపున న్యాయవాదులు కౌశిక్ రెడ్డిని క్రాస్ ఎగ్జామినేషన్ చేశారు.



## 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయాం

- తెలంగాణ ఏర్పడినా అభివృద్ధి లేదు
- సమ్మక్క జాతరలో కవిత ఆవేదన

**ములుగు,జనవరి30(నినాదం):**

2

తెలంగాణ ఏర్పడిన తర్వాత 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయామని మాజీ ఎమ్మెల్సీ,తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో వేటిని కూడా సంపూర్ణంగా సాధించుకోలేక పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సామాజిక న్యాయం కూడా జరగ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మేడారంలో సమ్మక్క, సారలమ్మను ఆమె దర్శించుకు న్నారు. అంతకు ముందు గట్టమ్మకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

### పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును

# తొలగించాలి

కమిటీ ముందు తెలంగాణ డిమాండ్ • జలశక్తి కమిటీ ముందు ముగిసిన భేటీ

**న్యూఢిల్లీ,జనవరి30 (నినాదం):**

2

కేంద్ర జలవివాదాల పరిష్కార కమిటీ సమావేశం ముగిసింది. దాదాపు రెండు గంట లపాటు ఈ భేటీ జరిగింది. అజెండాలో 12 అంశాలు చేర్చాలని తెలంగాణ ప్రభుత్వం ప్రతి పాదించింది. పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును అజెండాలో పెట్టవద్దని కోరింది. ట్రైబ్యునల్ తీర్పు వచ్చే వరకు 50 శాతం వాడుకునే అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేసింది. తెలంగాణ అధికారులు లేవనెత్తిన పలు అంశాలపై ఏపీ ప్రభుత్వం అభ్యంతరం వ్యక్తం చేసింది. వారంలోగా అజెండా అంశాలు ఖరారు చేసి లిఖితపూర్వకంగా ఇవ్వాలని సీడబ్ల్యూసీ ఛైర్మన్ తెలిపారు. అజెండా అంశాలు ఖరారయ్యాక భేటీ తేదీని ఖరారు చేస్తామని ఛైర్మన్ స్పష్టం చేశారు.

## తెలంగాణ ప్రాజెక్టులకు పాతర

### చంద్రబాబుతో దోస్తీతో ఎపికి లైన్ క్లియర్

- నల్లమల సాగర్ ప్రాజెక్ట్ కోసం నాటకాలుడుతన్న రేవంత్
- ఇరిగేషన్ మీటింగ్ బాయ్‌కాట్ చేయడం ఒక్కటే మేలు
- రేవంత్‌ను ప్రజాక్షేత్రంలో ఎండగడతామన్న హరీష్ రావు

**హైదరాబాద్,జనవరి 30(నినాదం):**

ఏపీ సీఎం చంద్రబాబుతో సీఎం రేవంత్‌రెడ్డి దోస్తీ కట్టి తెలంగాణకు అన్యాయం చేస్తున్నడని బీఆరఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. చంద్రబాబుతో దోస్తీ కోసం రాష్ట్రానికి అన్యాయం చేస్తున్న రేవంత్‌రెడ్డిని తెలంగాణ సమాజం క్షమించదని అన్నారు. శుక్రవారం తెలంగాణ భవన్‌లో ప్రెస్ మీట్ పెట్టి హరీష్‌రావు మాట్లాడారు. కేసీఆర్ హయాంలో కేంద్రానికి 10 డీపీఆర్‌లు పంపి ఏడు ప్రాజెక్టులకు అనుమతులు తెచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ఒక్క అనుమతి కూడా తేలేదని ఎద్దేవా చేశారు.



## తెలంగాణ నీటి ప్రయోజనాలను

# వదులుకోం



- పోలవరం నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టుపై చర్చే లేదు
- హరీష్‌రావు నిజాలు తెలుసుకొని మాట్లాడాలి
- పదేళ్లలో సాగునీటి రంగాన్ని భ్రష్టు పట్టించిన బీఆర్ఎస్
- మండిపడ్డ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

2

***కేంద్ర జలసంఘం ఛైర్మన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పోలవరం `నల్లమలసాగర్ లింక్ ప్రాజెక్టు అంశాన్ని అధికారులు పూర్తిగా వ్యతిరేకించినట్టు తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి తెలిపారు. నదీ జలాల్లో తెలంగాణ ప్రయోజనాలు పరిరక్షించేలా అవసరమైన వాదనలను అధికారులు వినిపించారని చెప్పారు. పోలవరం `బనకచర్ల లేదా నల్లమల సాగర్‌కు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని శుక్రవారం నాటి సమావేశంలో సీడబ్ల్యూసీ ఛైర్మన్ స్పష్టంగా చెప్పారన్న మంత్రి... గతంలో కేంద్ర మంత్రి సీఆర్ పాటిల్ కూడా లిఖితపూర్వకంగా తెలిపారని అన్నారు.***

**హైదరాబాద్, జనవరి 30(నినాదం):**

పదేళ్ల బీఆరఎస్ హయాంలో తెలంగాణకు నీటి వాటాల్లో నష్టం జరిగిందని ఆరోపించారు. కష్ణా, గోదావరి నదీ జలాల్లో తెలంగాణ ప్రభుత్వం చుక్క నీరు కూడా వదులుకోదని.. తెలంగాణ నీటి హక్కుల కోసం సర్వశక్తులు ఒడ్డుతూ పోరాడుతు న్నట్లు వివరించారు. నీటి వాటాలపై చర్చలకు తాము సిద్ధమేనని అన్నారు. ఢిల్లీ సమావేశం గురించి మాజీమంత్రి హరీశ్ రావు తెలుసుకొని మాట్లాడితే బాగుండేదని ఉత్తమ్ సూచించారు. బీఆరఎస్ హయాంలో కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా కేవలం 60, 70 టీఎంసీలను మాత్రమే వ్యవసా యానికి ఉపయోగించారని.. రూ.లక్ష కోట్లు ఖర్చు పెట్టి లక్ష ఎకరాలకు కూడా నీరు ఇవ్వలేదని విమ ర్శించారు. నీటిపారుదల రంగాన్ని సర్వనాశనం చేసిన బీఆరఎస్ నేతలు తమను విమర్శించడం విడ్డూరంగా ఉందని ఆక్షేపించారు. ఆదిత్యనాథ్ దాస్ గురించి పదేపదే మాట్లాడడం తగదన్న ఆయన... తెలంగాణ ప్రాజెక్టులపై పూర్తి అవగా హన ఉన్నందుకే ఆదిత్యనాథ్ దాస్‌ను ప్రభుత్వ సల హాదారుగా పెట్టుకున్నట్లు వివరించారు. కేంద్ర జల వివాదాల పరిష్కార కమిటీ సమావేశం దాదాపు రెండు గంటల ఈ భేటీ సాగింది. ఈ అంశంపై తెలంగాణ ఇరిగేషన్ సెక్రటరీ రాహుల్ బొజ్జా మాట్లాడుతూ.. తెలంగాణ నుంచి 12 అంశాలు చర్చించాలని ప్రతిపాదించామన్నారు. పోలవరం నల్లమల్ల సాగర్ ప్రాజెక్టును అజెండాలో

6



### హార్వర్డ్ వర్సిటీలో

## సిఎం రేవంత్ శిక్షణ

వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

**హైదరాబాద్, నినాదం:**

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు.

6

## ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ

అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

- భారీగా నామినేషన్లు వేసిన అభ్యర్థులు
- సాయంత్రం క్యూలో ఉన్న వారికి అనుమతి



2

**హైదరాబాద్,జనవరి30(నినాదం):**

తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆఖరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. శుక్రవారం సాయంత్రం 5 గంటలకు నామినేషన్‌ల దాఖలుకు గడువు మగియగా.. అప్పటికే క్యూలైన్ లలో ఉన్నవారు నామినేషన్‌లు వేసేందు కు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్‌ల ఉపసంహరణకు ఫిబ్రవరి 3 వరకు గడువు విధించారు. కాగా ఫిబ్రవరి 11న రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లకు పోలింగ్ జరగనుంది. మొత్తం 2,996 వార్డులు, డివిజన్లకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 13న ఓట్లను లెక్కించి ఫలితాలను వెల్లడించనున్నారు. మున్సిపల్ ఎన్నికల ఫిర్యాదులకు రాష్ట్ర ఎన్నికల సంఘం 'టీఈ పోల' మొబైల్ యాప్ ఏర్పాటు చేసింది.

## శాఖల వారీగా ఉద్యోగాల ఖాళీల సేకరణ

ఉగాది నాటికి జాబ్ క్యాలండర్ ప్రకటించే ఛాన్స్

**అమరావతి, నినాదం:** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్.

## శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

లేకుంటే భూస్థాపితం కాక తప్పదు వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక

**అమరావతి, నినాదం:** తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్ర ప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు.

5 6

## 4 లక్షల ఉద్యోగాల కల్పనకు కృషి

- 80శాతం స్థానికులకే ఉద్యోగాలు
- జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి
- కర్మయోగి పోర్టల్‌లో ఎపి రికార్డు
- ఆనందం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

## మరోమారు నోటీసులు

హైదరాబాద్ నందినగర్లోని నివాసంలో అందుబాటులో ఉండాలని కేసీఆర్ కు సూచించింది. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరుకావాలని జనవరి 29న 160 సీఆర్ పీసీ కింద సిట్ నోటీసులు జారీ చేసింది. కేసీఆర్ ఫామ్ హౌస్ లో ఉండగా..బంజారాహిల్స్ లోని నందినగర్ లో ఆయన నివాసంలో అధికారులు నోటీసులు అందించారు. జనవరి 30న మధ్యాహ్నం 3 గంటలకు విచారణకు హాజరుకావాలని తెలిపారు. అయితే మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో విచారణకు హాజరుకాలేనని సిట్ అధికారులకు కేసీఆర్ లేఖ రాశారు. ఎర్రవల్లిలోని తన ఫామ్ హౌస్ లోనే విచారించాలని అధికారులకు సూచించారు. అలాగే భవిష్యత్ లోనే ఎలాంటి నోటీసులైనా..ఎర్రవల్లిలోని ఫామ్ హౌస్ అడ్రస్ కే పంపాలని విన్నవించారు. అయితే కేసీఆర్ వినతిపై న్యాయనిపుణులతో చర్చించిన సిట్ ఫామ్ హౌస్ లోనే విచారించాలన్న అభ్యర్థనను తిరస్కరించింది. అలాగే ఫిబ్రవరి 1న మధ్యాహ్నం 3గంటలకు బంజారాహిల్స్ నందినగర్లోని కేసీఆర్ నివాసంలో విచారిస్తామని నోటీసు జారీ చేసింది. శుక్రవారం మున్సిపల్ ఎన్నికల కారణంగా విచారణను వాయిదా వేయాలని కోరారు. మరో రోజు విచారణకు పిలిస్తే తప్పకుండా హాజరవుతానని, విచారణ కోసం వేరే తేదీ నిర్ణయించాలని సిట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. కేసీఆర్‌ను ఎక్కడ విచారించాలనే దానిపై సిట్ అధికారులు ఈ రోజు సమావేశం నిర్వహించి, న్యాయ నిపుణులతో చర్చించారు. ఈ నేపథ్యంలోనే కేసీఆర్‌ను ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కాకుండా హైదరాబాద్‌లోనే విచారించాలని నిర్ణయించారు.

## 12 ఏండ్లలో ఏమీ సాధించుకోలేక పోయాం

నిలువెత్తు బంగారాన్ని అందించి మొక్కులు తీర్చుకున్నా రు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడారు. అమ్మవార్లు వారి జాతి కోసం చేసిన పోరాటం చరిత్రాత్మకమని చెప్పారు. ఇవాళ తెలంగాణ జాతి కోసం అందరం నిలబడాల్సిన అవసరం ఉందన్నారు. మన హక్కులను సాధించుకునేందుకు సమ్మక్క, సారలమ్మ స్ఫూర్తితో పోరాడాల్సిన అవసరం ఉందని చెప్పారు. తల్లుల దయతో తెలంగాణ బాగుండాలని కోరుకుంటున్నట్టు ఆమె తెలిపారు.

## పోలవరం, నల్లమలసాగర్ ప్రాజెక్టును తొలగించాలి

ఏపీ, తెలంగాణ రాష్ట్రాల మధ్య నదీ జలాల నిర్వహణ, వినియోగం విషయంలో కొనసాగుతున్న వివాదాల పరిష్కారానికి కేంద్ర జలశక్తి శాఖ ఏర్పాటు చేసిన కమిటీ తొలి సమావేశం శుక్రవారం ఢిల్లీలో ప్రారంభమైంది. సీడబ్ల్యూసీ చైర్మన్ అనుపమ్ ప్రసాద్ అధ్యక్షతన ఈ సమావేశం జరుగుతోంది. కమిటీ తదుపరి చర్చల కోసం జల వివాదాలకు సంబంధించిన అజెండా అందజేయాలని కమిటీ సభ్యులను సీడబ్ల్యూసీ చైర్మన్ కోరారు. ఈ సమావేశానికి ఏపీ, తెలంగాణ జలవనరుల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, జలవనరుల శాఖ సలహాదారులు, ఇంజనీర్ ఇన్` చీఫ్‌లు, జలవనరుల శాఖ అధికారులు, కేఆర్ఎంబీ, జీఆర్ఎంబీ చైర్మన్లు, ఎన్‌డబ్ల్యూడీఏ చీఫ్ ఇంజనీర్ హాజరయ్యారు. ఏపీ నుంచి జలవనరుల శాఖ అడ్వైజర్` వెంకటేశ్వరరావు, ఈఎన్సీ నరసింహమూర్తి పలువురు అధికారులు హాజరయ్యారు. అలాగే తెలంగాణ నుంచి ఆదిత్యనాథ్, ఇరిగేషన్ శాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జ, ఇంజనీరింగ్ ఇన్ చీఫ్ అంజద్ హుస్సేన్, కేంద్ర రాష్ట్ర సమన్వయ అధికారి గౌరవ్ ఉప్పల్ హాజరయ్యారు.

## దానం అనర్హతపై స్పీకర్ విచారణ

దానంపై పిటిషన్ ఎందుకు వేశారు?.. పార్టీ మారారని చెప్పేందుకు గల ఆధారాలపై పాడి కౌశిక్‌ను ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తన వద్ద ఉన్న ఆధారాలను స్పీకర్‌కు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అందజేశారు. బీఆర్ఎస్ నుంచి దానం పోటీ చేసి ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా గెలుపొందడం, ఆ తరువాత కాంగ్రెస్ నుంచి సికింద్రాబాద్ ఎంపీగా పోటీ చేయడం, దానం ప్రచార ఫొటోలు, వీడియోలు.. దానం కాంగ్రెస్ కండువా వేసుకున్న ఫొటోలను స్పీకర్ ముందు ఉంచారు పాడి కౌశిక్ రెడ్డి. దీంతో స్పీకర్ ఎదుట పాడి కౌశిక్ రెడ్డి విచారణ ముగిసింది. ఇక, దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై సాక్ష్యాలను అఫిడవిట్ రూపంలో దాఖలు చేశారు బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి. మహేశ్వర్ రెడ్డి తరఫు న్యాయవాదులు.. స్పీకర్ ముందు హాజరయ్యారు. దానం నాగేందర్‌ను అనర్హుడిగా ప్రకటించేందుకు ఎవిడెన్స్ అఫిడవిట్‌ను పొందుపరిచానని మహేశ్వర్ రెడ్డి తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో తాను వ్యక్తిగతంగా హాజరుకాలేనని ఆయన తెలిపారు. వ్యక్తిగతంగా హాజరు కావాలంటే సమయం కావాలని విజ్ఞప్తి చేశారు. ఫిబ్రవరి 20 తరువాత సమయం ఇస్తే తాను విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అఫిడవిట్‌లో మహేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. దీంతో బీజేపీ పిటిషన్‌పై ఫిబ్రవరి 18న స్పీకర్ విచారించనున్నారు. ఇక, పార్టీ ఫిరాయింపుల కేసు కీలక దశకు చేరుకుంది. ఇప్పటివరకూ పది మంది ఎమ్మెల్యేలపై ఆరోపణలు రాగా.. ఎనిమిది మందికి సంబంధించిన విచారణ పూర్తి అయ్యింది. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి విచారణ జరగాల్సి ఉండగా... దానంను స్పీకర్ విచారించారు. దానం చెప్పే విషయాలను స్పీకర్ పరిగణనలోకి తీసుకునే అవకాశం ఉంది. గతంలో ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ సమయంలోనూ ఇదే జరిగింది. విచారణ సమయంలో ఏ పార్టీలో ఉన్నారనే విషయాన్ని ఫిరాయింపు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎమ్మెల్యేలను స్పీకర్ ప్రశ్నించగా.. వారంతా బీఆర్ఎస్‌లోనే ఉన్నామని సమాధానం ఇచ్చారు. ఇక దానం నాగేందర్ కూడా మొన్నటి వరకు తాను కాంగ్రెస్ పార్టీలోనే ఉన్నానని, అవసరమైతే ఉపఎన్నికకు వెళ్లేందుకు సిద్ధమని ప్రకటించారు. అయితే గత రెండ్రోజులుగా దానం యూటర్న్ తీసుకున్న పరిస్థితి. తాను బీఆర్ఎస్‌లోనే ఉన్నానని, పార్టీకి ఇంకా రాజీనామా చేయలేదని చెప్పుకొచ్చారు. స్పీకర్ తనపై అనర్హత వేటు వేస్తే.. ఉప ఎన్నికకు సిద్ధమని దానం పదేపదే చెప్పుకొచ్చారు.

## తెలంగాణలో ముగిసిన మున్సిపల్ నామినేషన్ల ఘట్టం

వెబ్‌సైట్ ద్వారా కూడా ఫిర్యాదులకు అవకాశం కల్పించినట్టు ఎసఈసీ తెలిపింది. చివరి రోజు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలయ్యాయి. సాయంత్రం 5 గంటలకు నామినేషన్ గడువు మగియగా.. అప్పటి వరకు క్యూలైన్‌లో ఉన్న వారిని నామినేషన్ వేసేందుకు అనుమతించారు. శనివారం అభ్యర్థుల నామినేషన్ల పరిశీలన జరగనుంది. ఫిబ్రవరి 3 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది.అదే రోజు ఫైనల్ అభ్యర్థులకు గుర్తులు కేటాయిస్తుంది ఈసీ. మొత్తం 2,996 వార్డులకు ఎన్నికలు నిర్వహిస్తుండగా.. 8203 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఓట్ల కౌంటింగ్ కోసం 136 కౌంటింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 3 వరకు విత్ డ్రాలు నిర్వహించి అదే రోజు అభ్యర్థులకు గుర్తులను కేటాయిస్తారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో 48 గంటల ముందే ప్రచారం ముగుస్తుంది. అంటే వచ్చే ఫిబ్రవరి 9వ తేదీన ప్రచారం బంద్ అవుతుంది. ఈ లెక్కన అభ్యర్థులు కేవలం ఆరు రోజులు మాత్రమే ప్రచారం చేయాల్సి ఉంటుంది.

## ఐపిఎస్ అధికారిపై ఎమ్మెల్యే అనుచిత వ్యాఖ్యలు

**క్షమాపణలు చెప్పాలని అధికారుల సంఘం డిమాండ్**

**బేషరతుగా క్షమాపణలు చెప్పిన కౌశిక్ రెడ్డి**

హైదరాబాద్, నినాదం: తెలంగాణ ఐపీఎస్ అధికారుల సంఘానికి బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పారు. ఈ మేరకు ఆయన ఎక్స్‌లో పోస్ట్ చేశారు. 'ఎవరినీ ఉద్దేశ్యపూర్వకంగా అన్న మాటలు కాదు.. మనోభావాలు దెబ్బతింటే క్షమాపణలు చెబుతున్నాను. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్బలంతో నాపై, నా కుటుంబం పై రాజకీయ కక్షకు తెగబడ్డారు. పోలీసులు, అధికారులు అంటే నాకు ఎంతో గౌరవం ఉంది. కానీ కొందరు.. మేము సమ్మక్క జాతరకు వెళ్తున్న క్రమంలో అడ్డుకొని, తీవ్ర ఒత్తిడికి గురి చేశారు. ఆ ఫ్రస్టేషన్, ఒత్తిడిలో తెలియకుండా నోరు జారాను. అంతే తప్ప ఉద్దేశ్య పూర్వకంగా అన్న మాటలు కావు. నా మాటలతో ఎవరివైనా మనోభావాలు దెబ్బతింటే వారికి నా క్షమాపణలు తెలియజేస్తున్నాను. ఈ విషయంలో కొందరు పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ఈ వివాదాన్ని ఇంతటితో ముగించాలని అందరిని వేడుకుంటున్నాను.' అని అభ్యర్థిస్తూ కౌశిక్ రెడ్డి వీడియో విడుదల చేశారు. గురువారం నాడు వీణవంకలోని స్థానిక సమ్మక్క సారలమ్మ జాతరకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి కుటుంబ సమేతంగా వెళ్లారు. ఆ సమయంలో పోలీసులకు, కౌశిక్ రెడ్డికి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. సహనం కోల్పోయిన కౌశిక్ రెడ్డి.. ఐపీఎస్ అధికారిని మతం పేరుతో దూషించారు. దీన్ని తీవ్రంగా పరిగణించిన రాష్ట్ర ఐపీఎస్ అధికారుల సంఘం.. కౌశిక్ రెడ్డి తీరును తీవ్రంగా ఖండించింది. ఆయన చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని.. వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఈ నేపథ్యంలో స్పందించిన కౌశిక్ రెడ్డి.. పోలీసులకు క్షమాపణలు చెబుతూ ఎక్స్ వేదికగా వీడియో విడుదల చేశారు.ఈ వివాదాన్ని ఇక్కడితో ముగించాలని కౌశిక్ రెడ్డి కోరారు.



# మేడారం జనసంద్రం

**నేడు వన ప్రవేశం**

సమ్మక్క, సారలమ్మ, పగిడిద్ద రాజు, గోవిందరాజులు శనివారం వన ప్రవేశం చేయనున్నారు. ఈ కార్యక్రమం అయిపోగానే మేడారం మహాజాతర పూర్తయినట్లు గిరిజన పూజారులు అధికారికంగా ప్రకటిస్తారు. బుధవారం సారలమ్మ, పగిడిద్ద రాజు. గోవిందరాజులు రాకతో మొదలైన మహాజాతర వన ప్రవేశంతో ముగుస్తుంది. సమ్మక్క, సారలమ్మను వనం నుంచి జనంలోకి తీసుకొచ్చిన పూజారులే తిరిగి వనప్రవేశం చేయిస్తారు. ఇందుకోసం శనివారం మధ్యాహ్నం నుంచే గద్దెల దగ్గర పూజలు జరుగుతాయి.

**ఎటుచూసినా జనమే**

మూడు రోజుల్లో కోటి మందికి పైగా భక్తులు తరలివచ్చారని దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం సాయంత్రం ప్రకటించారు. సారలమ్మను కన్నెపల్లి నుంచి గద్దెలపైకి తీసుకొచ్చిన బుధవారం నుంచి సమ్మక్కను తీసుకొచ్చిన గురువారం, శుక్రవారంతో కలిపి కోటికి పైగా భక్తులు వచ్చినట్లు అంచనా వేస్తున్నారు. మేడారం చుట్టూ రెడ్డిగూడెం, ఊరట్టం, నార్లా పూర్, కన్నెపల్లి ఏరియాలన్నీ పూర్తిగా భక్తులతో నిండిపోయాయి. బుధవారం రాత్రి నుంచి శుక్రవారం రాత్రి వరకు మేడారం గద్దెలు నిమిషం కూడా ఖాళీలేకుండా భక్తులతో నిండిపోయి ఉన్నాయి. ఇలా మూడు రోజుల్లో కలిపి సుమారు కోటి మందికి పైగా మేడారానికి వచ్చారని అధికారులు ప్రకటించారు. మహాజాతరకు శనివారం చివరి రోజు కావడంతో భక్తుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది.

**పలువురు ప్రముఖుల దర్శనాలు..**

మేడారం మహాజాతర నేపథ్యంలో వనదేవతలు గద్దెలపై కొలువుదీరడంతో శుక్రవారం పలువురు ప్రముఖులు అమ్మవార్లను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క, ఎంపిక బలరాం నాయక్‌లు కుటుంబసమేతంగా అమ్మవార్లను దర్శించుకున్నారు. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, రాష్ట్ర జైళ్ళ శాఖ డిజి సౌమ్య మిశ్రా, సికింద్రాబాద్ కాంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్, వర్ధ దంపతులు, భూపాలపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ, మంత్రి కొండా సురేఖ, రాష్ట్ర పాఠశాల విద్యా శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ దేవసేనాతో పాటు పలువురు మేడారం గద్దెలపై కొలువుదీరిని సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు.

**సంప్రదాయ వేషాధారణలో...**

మేడారం మహాజాతర సందర్భంగా సమ్మక్క సాలరమ్మ దర్శనం కోసం బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ ఓవెన్ సంప్రదాయ హ్యాండ్లూమ్ వస్త్రధారణలో రావడం అందరినీ ఆకట్టుకుంది. ముందుగా తులాభారం కార్యక్రమంలో పాల్గొని అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించారు. మేడారం మహాజాతర ప్రాధాన్యత, నూతనంగా నిర్మించిన గద్దెలు, ఆదివాసీ చరిత్ర, భక్తులకు కల్పించిన ఏర్పాట్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ టి.ఎస్. దివాకర్ ఆయనకు వివరించారు. జాతర విశేషాలను ఆయన ఆసక్తిగా తిలకించారు.



## కర్మయోగి పోర్టల్‌లో ఎపి రికార్డు ఆనందం వ్యక్తం చేసిన సిఎం చంద్రబాబు

కాకినాడ : 4 లక్షల ఉద్యోగాలు స□ష్టిస్తామని.. అందులో 80 శాతం స్థానికులకే ఇస్తామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ హామీ ఇచ్చారు. ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేసి, మందులు అందుబాటులో తెచ్చామన్నారు. ఉచిత బస్సు ప్రయాణం వల్ల తలెత్తుతున్న ఇబ్బందులు తన ద□ష్టికి వచ్చాయని, త్వరలో పరిష్కారం చేస్తామని మంత్రి నారా లోకేశ్ తెలిపారు. కాకినాడలో పర్యటించిన జేఎన్‌టీయూలో విద్యార్థులతో లోకేశ్ ముఖాముఖి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాదయాత్ర చేసిన తర్వాత చాలా విషయాలు నేర్చుకున్నానని తెలిపారు. ప్రతి నెలా విద్యార్థులతో మాట్లాడతానని.. ఇలాంటి కార్యక్రమాలు ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. తాను చిన్నప్పుడు బట్టీ పట్టి చదవలేదని, పాఠం మొత్తం విని నేర్చుకునేవాడినని గుర్తుచేశారు. కుంభమేళా కార్యక్రమం చూసి క్రౌడ్ మేనేజ్‌మెంట్ నేర్చుకున్నానని తెలిపారు. 'డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను మొదటిసారి హైదరాబాద్‌లో చంద్రబాబు ఇంటికి భోజనానికి పిలిచినప్పుడు చూశాను. ఆ తర్వాత రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద చంద్రబాబును అరెస్టు చేసిన సమయంలో మా కుటుంబానికి అండగా నిలబడ్డారు. కష్టకాలంలో తోడుగా వచ్చిన వారిని ఎప్పుడూ మరచిపోకూడదు. వి□రు కూడా ఈ విషయం గుర్తుంచుకోవాలి' అని విద్యార్థులకు మంత్రి నారా లోకేశ్ సూచించారు. కులం, మతం, ప్రాంతం పేరుతో కొంతమంది గొడవలు పెడుతున్నారని, ఏ కుటుంబంలో పుడతామో ఎవరి చేతుల్లోనూ ఉండదని చెప్పారు. కెమికల్ ఇంజనీరింగ్ మంచి కోర్సు అని, భవిష్యత్తులో అనకాపల్లిలో కెమికల్ ఫార్మా కంపెనీలు పెడతామని లోకేశ్ తెలిపారు. త్వరలో రాష్ట్రానికి 760 కంపెనీలు తీసుకొస్తున్నామని, అగ్రికల్చర్ ఎంత ముఖ్యమో.. పరిశ్రమలు కూడా అంతే ముఖ్యమని మంత్రి నారా లోకేశ్ అన్నారు. దావోస్ వెళ్లి వచ్చిన తర్వాత విశాఖపట్నంలో చాలా కంపెనీలకు శంకుస్థాపన చేశామని చెప్పారు. విద్యార్థులు అడిగిన పలు ప్రశ్నలకు మంత్రి ఆసక్తికర సమాధానం ఇచ్చారు. 'వి□రెప్పుడైనా క్లాస్‌లకు బంక్ కొట్టారా?' అని విద్యార్థులు అడగగా, లోకేశ్ నవ్వుతూ 'తాను ఎప్పుడు బంక్ కొట్టలేదు' అని సమాధానమిచ్చారు. తాను ఎంబీఏ చదువుతున్న సమయంలో 90శాతం అటెండెన్స్ ఉందని, తన భార్య బ్రాహ్మణికి 100 శాతం అటెండెన్స్ ఉందని ఆయన చెప్పారు. విద్యార్థులతో స్నేహపూర్వకంగా సంభాషించిన లోకేశ్.. వారి సందేహాలను నివ□త్తి చేశారు.

## స్వాట్ కమాండో హత్య కేసులో దర్యాప్తు

**రికార్డు చేసుకో.. మీ అక్కను చంపేస్తున్నా**

**బావమరదికి ఫోన్ చేసి మరీ భార్యను చంపిన దుర్మార్గుడు**

**న్యూఢిల్లీ, నినాదం:**

దేశ రాజధాని నగర పోలీసు విభాగంలో స్వాట్ కమాండోగా పనిచేస్తున్న కాజల్ చౌధరి(27)ని ఆమె భర్త అంకుర్ డంబెల్‌తో కొట్టి చంపిన కేసులో దర్యాప్తు కొనసాగుతోంది. మ□తురాలి సోదరుడు నిఖిల్ తాజాగా వి□డియాతో మాట్లాడుతూ.. హత్యకు సంబంధించిన పలు కీలక విషయాలు వెల్లడించాడు. 'హత్యకు ముందు నా సోదరి కాల్ చేసి, తన భర్త వేధిస్తున్నట్లు చెప్పింది. అదే సమయంలో అక్కడే ఉన్న అంకుర్ ఆమె నుంచి ఫోన్ లాక్కొని రికార్డు చేసి పెట్టుకో.. పోలీసులకు ఆధారంగా పనికొస్తాయి. వి□ అక్కను చంపుతున్నా అని బెదిరించాడు. ఆ సమయంలో అతడిని ఎంత సముదాయించడానికి ప్రయత్నించినప్పటికీ నా మాటలు వినలేదు. కొంతసేపటి తర్వాత అంకుర్ కాల్ చేసి, కాజల్ చనిపోయిందని.. గాజియాబాద్ ఆస్పత్రికి వచ్చి చూసుకొమ్మని చెప్పాడు. వెంటనే పోలీసులకు సమాచారం ఇచ్చి ఆస్పత్రికి వెళ్లగా గర్భిణి అయిన నా సోదరి మ□తిచెంది ఉందని సోదరుడు నిఖిల్ బావురుమన్నాడు. 2023లో అంకుర్‌తో కాజల్ వివాహం అయిన సమయంలో పెద్ద మొత్తంలో కట్నం ఇచ్చామని, అయినా అత్తింటివారు అదనపు కట్నం కోసం తన కుమార్తెను వేధించేవారని మ□తురాలి తల్లి ఆరోపించింది. రక్షణశాఖలో క్లర్కుగా పనిచేస్తున్న అంకుర్‌కు ఆర్థికపరమైన అంశాల్లో భార్య కాజల్‌తో తరచూ గొడవలు జరిగేవి. ఈ నెల 22న దంపతుల మధ్య గొడవ తీవ్రరూపం దాల్చడంతో విచక్షణ కోల్పోయిన అంకుర్ ఆమెపై దాడిచేసి, డంబెల్‌తో తలపై కొట్టాడు. తీవ్రంగా గాయపడిన కాజల్ గాజియాబాద్ ఆసుపత్రిలో అయిదు రోజులు మ□త్యువుతో పోరాడి మంగళవారం మ□తి చెందగా.. ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అంకుర్‌ను అరెస్టు చేసిన పోలీసులు హత్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఢిల్లీలోని మోహన్ గార్డెన్ ప్రాంతంలో కాజల్`అంకుర్ నివాసంలో ఈ ఘటన జరిగింది. భర్త.. నిందితుడైన అంకుర్ తన భార్య కాజల్ తలని తలుపు ఫ్రేమ్‌కు బలంగా కొట్టి, ఆపై బరువైన డంబెల్ తో ఆమె తలపై దాడి చేశాడు.

## బంగారం ధరల్లోఒడిదుడుకులు

**ఒక్కరోజులోనే 5లక్షల కోట్లకు క్రాష్ - సాయంత్రానికి తిరిగి పుంజుకున్న మార్కెట్**

న్యూఢిల్లీ :

ప్రస్తుతం ఎక్కడ చూసినా బంగారం, వెండి ధరలపై చర్చ సాగుతోంది. అనూహ్యంగా అడ్డూఅదుపుల లేకుండా పెరుగుతున్న ధరలు ఎందాక పోతాయా అన్న ఆందోళన కనిపిస్తోంది. సామాన్యుల నుంచి బడా ఇన్వెస్టర్లు, వ్యవస్థాగత మదుపర్ల వరకూ అన్ని వర్గాల వారినీ పసిడి ధరల పరుగు ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏ రోజు ధర ఎంత పెరుగుతుందో? ఎంత తగ్గుతుందో? అసలు పసిడిపై పెట్టుబడికి ఇది సరైన సమయమో కాదో తెలియక సామాన్యుల తలకిందులవుతున్నారు. అయితే, చరిత్రలో మునుపెన్నడూ లేని విధంగా గురువారం బంగారం మార్కెట్ విలువ తీవ్ర హెచ్చుతగ్గులకు లోనైంది. అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనై,గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం ఒక ట్రేడింగ్ సెషన్‌లోనే పసిడి మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ని స్టాక్ మార్కెట్ వ్యవహారాల కామెంటరీ వేదిక 'ది కొబేసీ లెటర' నెట్టింట పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. ది కొబేసీ లెటర' చేసిన ట్వీట్ ప్రకారం, గురువారం ఉదయం అమెరికా కాలమానం ప్రకారం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య బంగారం మార్కెట్ విలువ ఒక్కసారిగా 3.2 ట్రిలియన్ డాలర్ల మేర పడిపోయింది. ఆ తరువాత క్రమంగా కోలుకుని మార్కెట్స్ క్లోజ్ అయ్యే సమయానికి కనిష్ఠ స్థితి నుంచి 2.3 ట్రిలియన్ డాలర్ల మేర ఎగబాకింది. అంటే.. ఒక్క సెషన్‌లోనే బంగారం మార్కెట్ క్యాపిటలైజేషన్ హెచ్చుతగ్గుల విలువ 5.5 ట్రిలియన్ డాలర్లను చేరింది. బంగారానికి ఉన్న వాస్తవ డిమాండ్‌కు మించి ధరల్లో ప్రస్తుతం హెచ్చుతగ్గులు నమోదవుతున్నాయని నిపుణులు చెబుతున్నారు. భౌగోళిక అనిశ్చితులు, డాలర్ బలహీనత, అమెరికా వడ్డీ రేట్లపై అనిశ్చితి వంటి వాటితో పాటు ఇతర కీలక అంశాలు ధరలను ప్రభావితం చేస్తున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవస్థాగత మదుపర్లు కమోడిటీ మార్కెట్స్‌పై ద□ష్టిపెట్టడం, ఆల్గోరిథమ్`ఆధారిత ట్రేడింగ్ పెరగడం, బంగారం హెచ్చుతగ్గుల ఆధారంగా డెరివేటివ్ మార్కెట్స్‌లో కూడా ట్రేడింగ్ అధికమవడంతో పసిడి ధరలు అంచనాలకు మించి హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. పసిడితో పాటు వెండి, ఎ□`లాటినమ్, పెలాడియం వంటి విలువైన లోహాలన్నీ ఇదే స్థాయిలో ఒడిదుడుకులకు లోనుకావడం కమోడిటీ మార్కెట్స్‌లో ఒత్తిడికి సూచిక అని విశ్లేషకులు కామెంట్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్నా బంగారం ధరలకు ఈ ఏడాది బ్రేకులు ఉండకపోవచ్చని ప్రముఖ కన్సల్టెన్సీ సంస్థ గోల్డ్‌మన్ శాక్స్ అంచనా వేస్తోంది. అంతర్జాతీయ మార్కెట్స్‌లో ఔన్స్ మేలిమి బంగారం ధర 6 వేల డాలర్ల మార్కు దాటొచ్చనేది మెజారిటీ మార్కెట్ విశ్లేషకుల అంచనా. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది. దీనికితోడు కంప్యూటర్ ఆధారిత ఆటోమెటిక్ అల్గారిథమ్ ట్రేడింగ్ కూడా ధరల కదలికలను తీవ్రంగా ప్రభావితం చేసిందని మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు. నేటి రోజుల్లో బంగారం ట్రేడింగ్ అనేది భౌతిక బంగారం డిమాండ్ మీద మాత్రమే ఆధారపడట్లేదని, ఈటీఎఫ్‌లే మార్కెట్‌ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు పాతర



'ఢిల్లీ మీటింగ్‌కు వెళ్లేందుకు ఆదిత్యనాథ్ మినహా తెలంగాణ సోయి కలిగిన ఒక్క ఇంజినీర్ దొరకలేదా..?' అని హరీష్‌రావు ప్రశ్నించారు. మన తెలంగాణ నీళ్లను ఏపీకి తీసుకువెళ్లే కుట్ర ఇది. తెలంగాణ సోయి ఉన్న ఒక్క ఇంజినీర్ దొరకలేదా..? దొంగలు దొంగలు ఊళ్లు పంచుకున్నట్లు చేస్తున్నారు. పోనుపోను అంటూనే మీటింగ్‌లకు అటెండ్ కావడం ఏమిటి..? తెలంగాణ నీటి హక్కులను గంపగుత్తగా ఏపీకి అప్పజెప్పడమే మీచర్చల లక్ష్యమా..?' అని ప్రశ్నించారు. సమైక్య పాలనలో మనకు నీటి వాటాల్లో తీరని అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ.. నేడు మరో చారిత్రక ద్రోహం చేస్తున్నదని మాజీ మంత్రి హరీష్‌రావు విమర్శించారు. ఇవాల్టి ఇరిగేషన్ మీటింగ్ ద్వారా రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు తెలంగాణకు మరణశాసనం రాయబోతున్నదని చెప్పారు. పోలవరం నల్లమలసాగర్ విషయంలో రేవంత్ ప్రభుత్వం ఒక పద్ధతి ప్రకారం ఏపీకి సహకరిస్తున్నది. ఆ కుట్రల తీరును ఒకసారి గమనించండి. పోను పోను అనుకుంటూనే రేవంత్ రెడ్డి నాడు ఢిల్లీ మీటింగ్‌కు వెళ్ళాడు. ఎజెండాలో లేదంటూనే బనకచర్లపై చర్చ జరిపాడు. పెట్టబోను అంటూనే సంతకం పెట్టి తెలంగాణ నదీ జలాల హక్కులను కాలరాశాడు. వేయను అంటూనే కమిటీవేసి ఏపీ జలదోపిడీకి రెడ్ కార్పెట్ వేశాడు. టెండర్ చివరి తేదీ అయిపోయాక సుప్రీంకోర్టుకు వెళ్ళి నల్లమలసాగర్ ప్రాజెక్టుకు పరోక్షంగా అంగీకారం తెలిపాడు. పసలేని రిట్ వేసి పరిపూర్ణంగా నల్లమలసాగర్‌కు మద్దతు ప్రకటించాడు' అని రేవంత్ కుట్రలను వెల్లడించాడు. చంద్రబాబుకు రేవంత్ గురుదక్షిణ చెల్లిస్తున్నడు. ఏపీ ఒత్తిడితో ఇవాళ జరుగుతున్న ఢిల్లీ వి టింగ్‌లో ఇంజినీర్లు పాల్గొంటున్నారు. ఇది పేరుకు జలవివాదాల మీటింగ్ కానీ, మన 200 టీఎంసీల నీటిని గంపగుత్తగా తరలించుకుపోయే నల్లమలసాగర్ అనే ప్రాజెక్టుకు సంబంధించిన కుట్ర. ఇలాగే గతంలో కేంద్ర జలశక్తి శాఖ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఈ ప్రాజెక్టునే ఏకైక ఎజెండాగా ముందుపెట్టింది. ఇప్పుడు కూడా ఏపీ పాలకులు నల్లమలసాగర్ లింకు ప్రాజెక్టునే తెరమీదకు తెచ్చి చర్చ చేస్తున్నరు' అని హరీష్‌రావు విమర్శించారు. కేసీఆర్ హయాంలో గోదావరిలో 400 టీఎంసీలకు కేంద్రం నుంచి అనుమతులు తెచ్చారు. గోదావరి వి□ద 10 డీపీఆర్‌లు పంపి.. 7 ప్రాజెక్టులకు అనుమతులు సాధించారు. రెండేళ్లలో ఒక్క డీపీఆర్ పంపింది లేదు. ఒక్క అనుమతి తెచ్చింది లేదు. వార్ధా, కాళేశ్వరం మూడు టీఎంసీలకు సగం అనుమతులు వస్తే, పూర్తి చేయకుండా డీపీఆర్‌లు వాపస్ చేసింది. రేవంత్‌రెడ్డి పాలనలో డీపీఆర్‌లు వాపస్ వచ్చిన పరిస్థితి. నువు మన డీపీఆర్‌లు వాపస్ తెచ్చుకుంటవు, నల్లమలసాగర్‌కు జెండా ఊపుతవు. అలాంటి చంద్రబాబుతో దోస్తీ కట్టి, తెలంగాణకు తీరని అన్యాయం చేసేందుకు సిద్ధమైన రేవంత్ రెడ్డీ నిన్ను తెలంగాణ సమాజం క్షమించదు' అని హరీష్‌రావు వ్యాఖ్యానించారు. బీఆరఎస్ హయాంలో కేసీఆర్ నీటిని ఒడిసిపట్టిండ్రని, ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి విడిచిపెట్టిండని హరీష్‌రావు మండిపడ్డారు. ఏపీ పాలకులతో కలిసి తెలంగాణకు జలద్రోహం చేస్తున్నడని విమర్శించారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగడుతామని హెచ్చరించారు. కేసీఆర్ పాలన గురించి ఎకనామిక్ సర్వే రిపోర్టే స్పష్టం చేసింది. తెలంగాణ అద్భుతమైన ప్రగతి సాధించింది. రెండు కోట్ల 20 లక్షల ఎకరాలు మాగాణిగా మారింది. కాళేశ్వరం, మిషన్ కాకతీయ ద్వారా అద్భుతమైన ఆయకట్టు వచ్చింది. కాళేశ్వరం ద్వారా 17 లక్షల 823 ఎకరాల స్థిరీకరణ, మిషన్ కాకతీయ ద్వారా పదిహేను లక్షల ఎకరాల ఆయకట్టు సాధ్యమైంది. 32 లక్షల ఎకరాల ఆయకట్టు బీఆరఎస్ సాధించింది' అని మాజీ మంత్రి చెప్పారు.

**BRANCH SHIFTING**

మా వినియోగదారుల కష్టమర్ల కోసం, మా **HYDERABAD – VANASTALIPURAM** బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి **02.05.2026** నుండి మార్చబడు తుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది:

Muthoot Finance Ltd
Ground Floor,
Opp. Vivekananda Park,
Vanasthalipuram, Hyderabad District,
Telangana State, Pin - 500070.
Phone No - 04024241775,
09188902797, 09567263819.
Email id : mgvan627@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise


# మున్సిపల్ ఎన్నికల్లో బంజారా సమాజానికి అన్యాయం

**10 శాతం రిజర్వేషన్ అమలు చేయకపోతే పాలకులు రాజకీయ మూల్యం చెల్లించాల్సిందే**

**బంజారా నాయకుల ఆగ్రహం**





**హైదరాబాద్, జనవరి 30(నినాదం) :** ప్రస్తుతం జరుగు తున్న మున్సిపల్ ఎన్నికల్లో 10 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా, 2011 జనాభా ప్రాతిపదికన 12 మున్సిపాలిటీలలో ఉండాల్సిన చైర్మన్ పదవులను ఐదుకు పరిమితం చేయడం ద్వారా బంజారా సమాజాన్ని రాజకీయంగా తొక్కిపెట్టే ప్రయత్నాలు జరుగుతున్నాయని నాయకులు తీవ్రంగా విమర్శించారు. గిరిజన జాతిని పరిపా టలనలో భాగస్వామ్యం కాకుండా చేయాలనే కుట్ర లను ప్రభుత్వం తక్షణమే నిలిపివేయాలని, లేనిపక్షంలో భవిష్యత్తులో పాలకులు తప్పనిసరిగా రాజకీయ మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరిం చారు. శుక్రవారం గిరిజన విద్యుత్ భవన్, విద్యుత్ సౌదా మిట్ కాంపౌండ్ లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు మోహన్ సింగ్ రాథోడ్ అధ్యక్షతన 74వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సంఘం 1953లో ఆవిర్భవించిన నాటి నుంచి ఇప్పటివరకు బంజారా సమాజ అభ్యున్నతి కోసం చేపట్టిన పోరాటాలు, అందించిన సేవలను ఈ సందర్భం గా వక్తలు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో అమర్ సింగ్ తిలావత్- మాజీ మంత్రి, కే. జగన్నాధ రావు ఐపీఎస్ (రిటైర్డ్) - నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, రవీంద్ర నాయక్ ఐపీఎస్ (రిటైర్డ్) - సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్, ధనుంజయ నాయక్ - జాతీయ ప్రధాన కార్యదర్శి, సుమన్ రాథోడ్ - మాజీ కార్పొరేటర్, లక్ష్మణ్ నాయక్- సర్పంచ్ ఒ మాజీ జడ్పీటీసీతో పాటు ఇతర నాయకులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**దివ్యశక్తి లిమిటెడ్**
(పూర్వపు దివ్యశక్తి గ్రానైట్స్ లిమిటెడ్)
దివ్యశక్తి కాంప్లెక్స్,
ఫ్లాట్ నెం. 301-304, 3వ అంతస్తు, 7-1-58, అమీర్‌పేట్, హైదరాబాద్-500 016. ఇండియా
CIN No: L99999TG1991PLC012764

**నోటీసు**

"సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (LODR), రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, కంపెనీ డైరెక్టర్ల బోర్డు సమావేశం **06.02.2026**న ఉదయం **10.30** గం||లకు హైదరాబాద్‌లో వీడియో కాన్ఫరెన్స్ (VC)/ఇతర ఆడియో విజువల్ (OVAM) ద్వారా నిర్వహించబడుతుందని ఇందుమూలముగా తెలియజేస్తున్నాము. ఈ సమావేశం **31 డిసెంబర్, 2025**తో ముగిసిన త్రైమాసికపు ఆడిట్ కాని ఆర్థిక ఫలితాలను ఆమోదం పొందుటకు మరియు రికార్డులోకి తీసుకోవడం కోసం జరుగుతుంది.

దివ్యశక్తి లిమిటెడ్ తరపున
సం/- (ఎన్. హరి హర ప్రసాద్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN : 00354715
ప్రదేశము: హైదరాబాద్
తేది: 30.01.2026


# చిత్తరమ్మ తల్లి ఒడిబియ్యంతో భక్తులకు అన్న ప్రసాద వితరణ

**అన్న ప్రసాద వితరణలో పాల్గొన్న కూనా శ్రీనివాస్ గౌడ్**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో వెలిసిన శ్రీ చిత్తరమ్మ తల్లిని కూన శ్రీనివాస్ గౌడ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. శ్రీ చిత్తరమ్మ దేవి జాతర వేడుకల్లో భాగంగా చివరి రోజు ఆలయ కమిటీ వారు చిత్తరమ్మ దేవికి భక్తులు పోసిన ఒడిబి య్యంతో అన్న ప్రసా దాలు సిద్ధం చేయించారు. అనంతరం ఆలయ కమిటీ వారు ఏర్పాటు చేసిన అన్నవి తరణ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భక్తులకు అన్న ప్రసా దాలు స్వయం గా అందజేశారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ భక్తుల చింతలను తీర్చే ఆ శ్రీ చిత్తారమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలంద రికీ ఉండాలని ఆకాంక్షిం చారు. ఈ కార్య క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, స్థానిక డివిజన్ నాయకులు పాల్గొన్నారు.

# బీజేపీకి దేశవ్యాప్తంగా ప్రజాధారణ పెరిగింది

**ఎం పి కొండ విశ్వేశ్వర్ రెడ్డి**



**వికారాబాద్, జనవరి30(నినాదం):** దేశ వ్యాప్తంగా ప్రధాని మోదీ పాలనలో బీజేపీకి ప్రజాధారణ పెరిగిందని చేవెళ్ళ ఎంపీ కొండ విశవేశ్వర్ రెడ్డి అన్నారు. మున్సిపల్ నామినేషన్ల చివరిరోజు ఆయన జిల్లా కేంద్రంలో బీజేపీ అభ్యర్థులకు మద్దతుగా వికారాబాద్ కు వచ్చారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులతో కలిసి మాట్లా డుతూ ఇటీవల ఆయా రాష్ట్రల్లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఊహించని విధంగా ఫలితాలు సాధించిందని అన్నారు. ఈ నేప థ్యంలో జిల్లా కేంద్రంలోని 34 వార్డులు కైవశం చేసుకొనున్నదని అన్నారు. స్థానిక నాయకులు అధికారంలో ఉన్నత స్థాయిలో ఉన్నప్ప టికీ బీజేపీ ఫలితాలు అనుకూలంగా రానున్నాయనే సాంకేతాలు కార్యకర్తల ద్వారా తెలుస్తోందని చెప్పారు. ప్రధాని మోదీ సమర్థతను పట్ల ప్రజలు విశ్వసిస్తున్నారని ఈ తరుణంలో రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం తథ్యమని ధీమా వ్యక్తం చేశారు. ఆయా పార్టీలు బలంగా ఉన్న రాష్ట్రల్లో ఫలి తాలు బీజేపీకి అనుకూలంగా వచ్చాయని చెప్పారు. ఇక్కడ కూడా అదే తీరున ఫలితాలు రానున్నాయని అన్నారు. గతంలో సింగిల్ డిజిట్ ఫలి తాలు ఉన్న నేపథ్యం చూశామని నేడు అందుకు భిన్న మైన ఫలి తాలు చూడబోతున్నారని ఆయన జోష్యం చెప్పారు. ఈ కార్య క్రమంలో స్థానిక నాయకులు అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏదులాపురాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతాం

**మీరు హామీ ఇవ్వండి అమలు భాధ్యత నాది**

**మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**ఏదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ అభ్యర్థులు, ఇన్‌చార్జీలతో సమావేశం**



**ఖమ్మం ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** వార్డుల్లోకి వెళ్లి ప్రజల సమస్యలను గుండెలకు హత్తుకుని వినాలని, పరిష్కరిస్తామని గట్టిగా హామీ ఇవ్వాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు సూచిం చారు. ఆ హామీలను నెరవేర్చే బాధ్య త తనదేనని స్పష్టం చేశారు. ఖమ్మం లోని తన క్యాంపు కార్యాల యంలో ఏదులాపురం మున్సిపాలిటీ పరిధి లోని 32 వార్డుల అభ్యర్థులు, జోనల్ ఇన్‌చార్జీలతో శుక్రవారం రాత్రి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటే ఏదులా పురం రూపురేఖలను పూర్తిగా మా ర్చుతానని హామీ ఇచ్చారు. అభివృ ద్ధిలో ఏదులాపురాన్ని రాష్ట్రా నికే దిక్సూచిగా, ఆదర్శ మున్సి పాలిటీగా నిలబెట్టే బాధ్యత తనదేనని భరోసా ఇచ్చారు. నియోజకవర్గ అభివృద్ధిలో ఏదులాపురాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు తన వంతు కృషి చేస్తానని పేర్కొన్న మంత్రి, ప్రచారంలో భాగంగా ప్రతి వార్డులో తానే స్వయంగా పర్యటించి ప్రచారం నిర్వహిస్తానని వెల్లడించారు. ప్రత్య ర్థుల ఎత్తుగడలను చిత్తు చేస్తూ దూకుడుగా ముందుకు సాగాలని సూచించారు. వార్డు, జోనల్ ఇన్‌చా ర్జులు, అభ్యర్థులు సమన్వయం తో ప్రతి ఓటరును కలిసి కాంగ్రెస్ వైపు తిప్పుకోవాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించా లని మంత్రి సూచించారు. ఏదులాపు రం మున్సిపాలిటీని కాంగ్రెస్ కైవసం చేసుకోవడమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఒక సైనికుడిలా పనిచేయా లని మంత్రి పొంగులేటి దిశానిర్దేశం చేశారు.

# అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**అల్వాల్, జనవరి 30 ( నినాదం) :** మల్కాజ్‌గిరి శాసనసభ్యులు, అలియాబాద్ మున్సిపల్ ఎన్నికల ఇన్‌చార్జి శ్రీ మర్రి రాజశేఖర్ రెడ్డి అలియాబాద్ మున్సిపల్ పరిధిలో విస్తృతంగా పర్యటిస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగ లాల్‌గడి మలక్‌పేట్ వార్డు నెంబర్లు తలారి కృష్ణ 6, చీదు వనజ శ్రీనివాస్ రెడ్డి 16, అలియాబాద్ వార్డు నెంబర్లు దాసరి నరసింహ 7, బండి రామ్ రెడ్డి 8, బోయిని రోజా రాజు 20, తుర్కపల్లి వార్డు నెంబర్లుదాసరి రవి 3, జీడిపల్లి కవిత జనార్దన్ రెడ్డి 4, యూసఫ్ బాబా 13ప్రాంతాలలో ఇంటింటి ప్రచారం చేపట్టారు.ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడిన ఎమ్మెల్యే, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్రానికి అందించిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను గుర్తు చేస్తూ, ప్రస్తుత మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ చింతల శాంతి శ్రీనివాస్ రెడ్డి, అలియాబాద్ మున్సిపల్‌లో పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులు,మల్కాజ్‌గిరి నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి నాయకులు బద్దం పరుశురాం రెడ్డి, రావుల అంజయ్య, జె.ఏ.సి. వెంకన్న, మురుగేష్, రాము యాదవ్, లక్ష్మణ్ యాదవ్, అరుణ్ రావు, వంగ వెంకట్ రెడ్డి, మారెడ్డి రాజశేఖర్ రెడ్డి, మారుతి ప్రసాద్, ఉస్మాన్, శివ గౌడ్, సుమన్ గౌడ్, సాయి గౌడ్, నవీన్ రాజ్, రాజేష్, శంకర్ రావు, శ్రీనివాస్, శ్రీధర్ గౌడ్, మోసిన్, లతా తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**లాంఛనప్రాయ స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారు దిగువ సంతకము చేసిన అధీకృత అధికారి జారీ చేసిన డిమాండ్ నోటీసులలోని దిగువ పట్టికలో తెలిపిన రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేసినారు. కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **28 జనవరి, 2026న లాంఛనముగా స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) రాజు మంకు, తండ్రి మల్లయ్య ఎం @అలియాస్ మల్లేశం,** వయస్సు: 47 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: **చిరునామా-1:** ఇంటి నెం. 9-1697, వైఎస్ఆర్ కాలనీ, బొల్లారం ఐడిఎ, ఐఎఐ బొల్లారం, జిన్నారం (మం॥), మెదక్-502325, **చిరునామా-2:** 4-114, పోచమ్మ బస్తీ, దుర్గమ్మ దేవాలయం దగ్గర, జిన్నారం మం॥, బొల్లారం, ఐడిఎ బొల్లారం, మెదక్-502325, బి/ఓ. "గాంధీ సెంట్రింగ్ కాంట్రాక్టర్ యూనియన్" యొక్క యజమాని, నెం. బొల్లారం (గ్రా॥), జిన్నారం (మం॥), మెదక్ జిల్లా, 9848758137. **(2) భూలక్ష్మి మంకు, తండ్రి రాజు ఎం,** వయస్సు: 63 సంవత్సరాలు, వృత్తి: గృహిణి, నివాసం: **చిరునామా-1:** ఇంటి నెం. 9-1697, వైఎస్ఆర్ కాలనీ, బొల్లారం ఐడిఎ, ఐఎఐ బొల్లారం, జిన్నారం (మం॥), మెదక్-502325, **చిరునామా-2:** 4-114, పోచమ్మ బస్తీ, దుర్గమ్మ దేవాలయం దగ్గర, జిన్నారం మం॥, బొల్లారం, ఐడిఎ బొల్లారం, మెదక్-502325, 9848884126. **(3) సూరంశెట్టి గోపి, తండ్రి వెంకటేశ్వరరావు,** వయస్సు: 42 సంవత్సరాలు, వృత్తి: స్వయం ఉద్యోగి, నివాసం: ఇంటి నెం. 6-155, బీరప్ప కాలనీ, ఐడిఎ బొల్లారం, జిన్నారం, ఐఎఐ బొల్లారం, మెదక్-502325, బి/ఓ. "ఎస్‌వీఆర్ మెటీరియల్ సప్లయర్స్", యొక్క యజమాని, పైన తెలిపిన నివాస చిరునామా వలెనే, 9247406840. | రూ. 35,36,834/- (రూపాయలు ముప్పై ఐదు లక్షల ముప్పై ఆరు వేల ఎనిమిది వందల ముప్పై నాలుగు మాత్రమే) |

....రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీత/హామీదారు/చట్టబద్ధవారసులు

**ATTAPTF1803310002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు **మంకు భూలక్ష్మి,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **02.04.2018,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **12259/2018, సంగారెడ్డి (ఆర్.ఓ.)** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. మెదక్ జిల్లా, జిన్నారం మం॥, బొల్లారం గ్రా॥, వైఎస్ఆర్ కాలనీ వద్ద సర్వే నెం. 284 లో 200 చ॥గ॥ల విస్తీర్ణములోని ఇంటి నెం. 9-1697 యావదాస్తి. **సరిహద్దులు: తూర్పు:** రోడ్డు, **పడమర:** ఖాళీ స్థలం, **ఉత్తరం:** ఇంటి నెం. 9-1698, ప్రస్తుతం: ఖాళీ స్థలం, **దక్షిణం:** ఇంటి నెం. 9-1696.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా లాంఛనముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: మెదక్
తేది: 30.01.2026
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



**శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్**
SHRIRAM Finance
రిజిస్టర్డ్ ఆఫీస్: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్‌ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్: 6వ అంతస్తు (లెవల్-2), బిల్డింగ్ నెం. Q2, ఆరమ్ Q పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె, బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ ముంబయి-400710.

**స్వాధీనతా నోటీసు**

ఇందుమూలముగా తెలియజేయడమేమనగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టము) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్)లోని రూల్ 3తో చదవబడు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ వారు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ వారితో విలీనమై, తదుపరిగా శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ కంపెనీ లిమిటెడ్ పేరు ఇన్‌కార్పొరేషన్ సర్టిఫికెట్ తేది: 13.11.2022 ద్వారా శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది), భారత కంపెనీల చట్టము 1956 ప్రకారం ఒక కంపెనీగా రిజిస్టర్డ్ చేయబడి, నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కార్యకలాపాలు నిర్వహిస్తున్న సదరు సంస్థ యొక్క నమోదిత కార్యాలయము: శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేజ్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032 మరియు పరిపాలన కార్యాలయం: 6వ అంతస్తు (లెవెల్ 2), బిల్డింగ్ నెం. క్యూ2, ఆరమ్ క్యూ పార్క్, జెన్ 4/1, టిటిసి, థానె-బేలాపూర్ రోడ్, ఘన్‌సోలి, నవీ, ముంబయి-400710 వారి అధీకృత అధికారి అయిన దిగువ సంతకముదారు సదరు డిమాండ్ నోటీసులోని తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ పట్టికలో తెలిపిన రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీ చేసినారు.
కానీ సదరు రుణగ్రహీతలు రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, సదరు రూల్స్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టములోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ సంతకముదారు దిగువ వివరించబడిన ఆస్తిని **29 జనవరి, 2026న స్వాధీనము** చేసుకోవడమైనదని రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియజేయడమైనది.

| రుణగ్రహీత పేరు మరియు చిరునామా | డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం |
|---|---|
| **(1) కూన అలేఖ్య భర్త కూన ఉమా మహేశ్వర రావు,** వయస్సు: 39 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. అన్వి ఫార్చ్యూన్ లైఫ్ ట్రేడ్ & నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్, కెపిహెచ్‌బి కాలనీ, నివాసం: ఫ్లాట్ నెం. 601, 6వ అంతస్తు, బ్లాక్-14, ప్రజయ్ మెగా పోలీస్, ఫేజ్-9, కెపిహెచ్‌బి కాలనీ, వెంకటరమణ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, ఫోన్: 8978089997. **(2) కూన ఉమా మహేశ్వర రావు తండ్రి కూన బాల కృష్ణ,** వయస్సు: 41 సంవత్సరాలు, వృత్తి: వ్యాపారం, ఓ/ఓ. అన్వి ఫార్చ్యూన్ లైఫ్ ట్రేడ్ & నెట్‌వర్క్ ప్రైవేట్ లిమిటెడ్, కెపిహెచ్‌బి కాలనీ, నివాసం: ఫ్లాట్ నెం. 601, 6వ అంతస్తు, బ్లాక్-14, ప్రజయ్ మెగా పోలీస్, ఫేజ్-9, కెపిహెచ్‌బి కాలనీ, వెంకటరమణ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, ఫోన్: 9963369992. **(3) గురువెల్లి రంజిత్ కుమార్ తండ్రి గురువెల్లి రంగా రావు,** వయస్సు: 34 సంవత్సరాలు, వృత్తి: సీనియర్ ఇంజనీర్, మైండ్ ట్రీ ఇండియా లిమిటెడ్, గచ్చిబౌలి, నివాసం: ఫ్లాట్ నెం. 401, ఎల్‌ఐజి 109/7, 4వ అంతస్తు, 4వ ఫేజ్, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్-500072, ఫోన్: 8143647251. | రూ. 50,71,189/- (రూపాయలు యాభై లక్షల డెబ్బై ఒక్క వేల నూట ఎనభై తొమ్మిది మాత్రమే) |

**KRKHATF2103270002 - స్థిరాస్తి యొక్క వివరణ:** ఆస్తి యజమాని పేరు: **కూన అలేఖ్య భర్త కూన ఉమా మహేశ్వర రావు,** తనఖాపెట్టబడిన దస్తావేజు తేది: **30.03.2021,** తనఖాపెట్టిన రిజిస్టర్డ్ డాక్యుమెంట్ నెం. **7066/2021, రంగారెడ్డి** సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయములో రిజిస్టర్ చేయబడింది. **కూన అలేఖ్య భర్త కూన ఉమా మహేశ్వర రావు** పేరున ఉన్న ఆస్తి. తెలంగాణ రాష్ట్రం, రంగారెడ్డి జిల్లా, జిహెచ్ఎంసి, శేరిలింగంపల్లి సర్కిల్ క్రింద, శేరిలింగంపల్లి మం॥, హఫీజ్‌పేట గ్రా॥ వద్ద ఉన్న సర్వే నెం. 78 లోని ఎ. 21-05 గుంటల భూమి విస్తీర్ణములో నిర్మించబడిన ఎ. 11.08 చ॥గ॥లు లేదా 9.26 చ॥మీ॥ల విస్తీర్ణము గల భూమి అవిభాజ్యవాటాతో పాటు 616 చ॥అ॥ల బిల్టప్ ఏరియాతో "ప్రజయ్ మెగాపోలీస్" అని పేరు పెట్టబడిన మరియు శైలిలో ఉన్న భవనములోని టవర్ నెం. 14లోని ఆరవ అంతస్తు/7వ లెవెల్‌లోని డోర్ నెం. 5-PMP/T-14/601 (పిటిఐఎన్ నెం. 1219980828) యావదాస్తి. **భూమి కొరకు సరిహద్దులు: ఉత్తరం:** సర్వే నెం. 78లోని పొరుగువారి భూమి, **దక్షిణం:** ఇందు ప్రాజెక్ట్స్ మరియు మహీంద్రా లైఫ్ స్పేస్, **తూర్పు:** పొరుగువారి భూమి మరియు ఇందు ప్రాజెక్ట్స్, **పడమర:** రోడ్డు. **ఫ్లాట్ కొరకు సరిహద్దులు: ఉత్తరం:** ఖాళీ ప్రదేశం, **దక్షిణం:** ఖాళీ ప్రదేశం, **తూర్పు:** కారిడార్ & ఖాళీ ప్రదేశం, **పడమర:** ఖాళీ ప్రదేశం.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకాన్ని హెచ్చరించడమేమనగా ఎస్ఎఫ్ఎల్ వారి అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తిని చట్టపరముగా స్వాధీనం చేసుకున్నారు మరియు ఈ నోటీసు స్వీకరణ తరువాత ఎస్ఎఫ్ఎల్ వారి వ్రాతపూర్వక ముందస్తు అనుమతి లేకుండా ఈ నోటీసులో రెఫర్ చేయబడిన పైన తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకము ద్వారా బదిలీ చేయుట, లీజు ఇచ్చుట మరియు ఇతరత్రా లావాదేవీలు నిర్వహించుట/అన్యాక్రాంతం చేయుట నుండి రుణగ్రహీతలు లేదా ఎవరైన వ్యక్తులు నిషేధించబడినారు.

ప్రదేశం: హఫీజ్‌పేట
తేది: 29-01-2026
సం/- అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్



बैंक ऑफ़ इंडिया Bank of India BOI

**ఆర్మూర్ బ్రాంచ్**
నెం. 8-66, మహాలక్ష్మి రోడ్డు, ఆర్మూర్-503224, జిల్లా: నిజామాబాద్, తెలంగాణ, ఫోన్: 08463-222288/89
ఇ-మెయిల్: Armoor.Telangana@bankofindia.bank.in

**తాకట్టు పెట్టిన బంగారు జ్యువెలరీ/ఆభరణములు/కాయిన్స్‌ల బహిరంగ వేలము ప్రకటన**

క్రింద తెలిపిన బంగారు రుణగ్రహీతలు, వారి చట్టబద్ధవారసులు, బంగారు జ్యువెలరీ/ఆభరణముల/కాయిన్స్ వ్యాపారవేత్తలకు మరియు సాధారణ ప్రజానీకమునకు తెలియజేయడమేమనగా క్రింద తెలిపిన రుణగ్రహీతలు బ్యాంక్‌కు చెందిన బకాయి మొత్తం చెల్లించమని బ్యాంక్ ద్వారా పలుమార్లు రిమైండర్లు/నోటీసులు పంపినను చెల్లించుటలో విఫలమైనారు.
కావున మా రుణఖాతాలలో (నేటి వరకు వడ్డీ మరియు ఇతర అన్ని చార్జీలు/వ్యయములతో కలుపుకొని) వారి బకాయిలను చెల్లించుటలో విఫలమైనచో **24.02.2026న సా. 04.00 గం॥లలోగా** వారు తాకట్టు పెట్టిన జ్యువెలరీ/ఆభరణములు/కాయిన్స్‌లను బ్రాంచ్ ఆవరణములో బహిరంగ వేలం వేయబడునని ఈ నోటీసు ద్వారా ప్రచురించడమైనది. ఇందుకు సంబంధించి రుణగ్రహీతలకు ఏదైన అసౌకర్యము లేదా ఇబ్బంది ఏర్పడినచో బ్యాంకు వారు బాధ్యత వహించరు మరియు ఎటువంటి ఆరోపణలను లేదా వినతులను అనుమతించబడవు.
ఆసక్తి గల వ్యక్తులు బిడ్డింగ్‌లో పాల్గొనుటకు ధరావత్తు సొమ్ముగా రూ. 500/- (రూపాయలు ఐదు వందలు మాత్రమే)ను నిర్ణీత క్రింద తెలిపిన బ్రాంచ్ వద్ద డిపాజిట్ చేయవలెను. తుది బిడ్డింగ్‌లో గెలుపొందిన వ్యక్తులు 48 గంటలలోగా బ్యాంకుకు పూర్తి మొత్తం చెల్లించవలెను. విఫలమైనచో అంతకుముందు చెల్లించిన ధరావత్తు సొమ్మును రద్దు చేయబడును. ఒక వేళ బిడ్డింగ్ ధరకు తక్కువైనచో లేదా సరిపోనట్లు గమనించినచో ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా వేలమును రద్దు చేయుటకు బ్యాంక్ వారికి పూర్తి హక్కులు కలవు. తదుపరి అవసరమైనచో ఎటువంటి ముందస్తు కారణం తెలుపకుండా పైన తెలిపిన షెడ్యూళ్ళను వేలం తేది, సమయం, వేలం ప్రదేశం మార్చుటకు బ్యాంక్ వారికి పూర్తి హక్కులు కలవు.

| ఖాతా నెం. | రుణగ్రహీత పేరు & చిరునామా | బంగారు ఆభరణాల గరిష్ట బరువు | రావలసిన బకాయి రూ. లలో |
|---|---|---|---|
| 573573710001968 | శ్రీమతి చిదుర గాయత్రి (రుణగ్రహీత) ఫ్లాట్ నెం. 201, విష్ణు రెసిడెన్సీ అపార్ట్‌మెంట్స్ హౌసింగ్ బోర్డ్ కాలనీ, ఆర్మూర్, నిజామాబాద్ తెలంగాణ-503224 | 8.50 గ్రాములు | రూ. 36,749/- + 31.08.2025 నుండి లెక్కించని వడ్డీ |
| 573577610011210 | శ్రీ ప్రమోద్ రాజు చెన్న మధువుని (రుణగ్రహీత) ఇంటి నెం. 4-1-108, అశోక్ నగర్, ఆర్మూర్, నిజామాబాద్, తెలంగాణ-503224. | 42.40 గ్రాములు | రూ. 53,894.46 + 31.12.2024 నుండి లెక్కించని వడ్డీ |
| 573577610012330 | శ్రీమతి మక్కల లక్ష్మి (రుణగ్రహీత) భర్త ఎం. లింగన్న, ఇంటి నెం. 3-118/1, ఖానాపూర్, ఆర్మూర్, నిజామాబాద్, తెలంగాణ-503224 | 31.00 గ్రాములు | రూ. 74,270 + 30.04.2025 నుండి లెక్కించని వడ్డీ |

వేలం తేది, సమయం & ప్రదేశం: 24.02.2025న మ. 12.00 గం॥ల నుండి సా. 04.00 గం॥ల వరకు, బిఓఐ, ఆర్మూర్ బ్రాంచ్
తేది: 30.01.2026, ప్రదేశం: ఆర్మూర్
సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా



**ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్**
ఇ-మెయిల్ ఐడి: info@aanandalakshmi.com; వెబ్‌సైట్: www.aanandalakshmi.com; CIN- L17121TG2013PLC086564
నమోదిత కార్యాలయం: 6వ అంతస్తు, సూర్య టవర్స్, 105, ఎస్.పి. రోడ్, సికింద్రాబాద్-500003, ఫోన్: 91-40-27843333
31.12.2025 నాటి త్రైమాసికపు మరియు తొమ్మిది నెలల ముగింపు కొరకు ఆడిట్‌కాని ఆర్థిక ఫలితాల నమూన (రూ. లక్షలలో)

| వివరములు | త్రైమాసికపు ముగింపు | | | తొమ్మిది నెలల ముగింపు | | సం॥ ముగింపు |
|---|---|---|---|---|---|---|
| | 31-12-2025 | 30-09-2025 | 31-12-2024 | 31-12-2025 | 31-12-2024 | 31-03-2025 |
| | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ కానివి | ఆడిట్ అయినవి |
| ఆపరేషన్స్ నుండి మొత్తం ఆదాయం (నికరం) | 76.27 | 68.83 | 52.40 | 187.76 | 134.77 | 431.77 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టం) (పన్ను, మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు పూర్వము.) | 60.32 | 44.96 | 29.28 | 120.63 | 66.93 | 338.34 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/ (నష్టం) పన్నుకు పూర్వం, (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 60.32 | 44.96 | 29.28 | 120.63 | 66.93 | 338.34 |
| ప్రస్తుత కాలమునకు నికర లాభము/(నష్టం) పన్నుకు తరువాత, (మినహాయించబడిన మరియు/ లేదా అసాధారణ ఐటములకు తరువాత) | 60.32 | 44.96 | 29.28 | 120.63 | 66.93 | 338.34 |
| ప్రస్తుత కాలమునకు మొత్తం సమగ్ర ఆదాయము (ప్రస్తుత కాలమునకు లాభం/ (నష్టం) కలిగియుండి (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం. (పన్ను తరువాత) | (125.85) | 17.26 | (17.76) | (328.06) | (31.82) | 308.60 |
| ఈక్విటీ షేర్ క్యాపిటల్ | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 | 349.93 |
| రిజర్వులు (క్రితం సం॥ బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వు రీవాల్యుయేషన్ మినహాయించి) | | | | | | |
| ఒక్కొక్క షేర్‌కు ఆదాయములు (వార్షికం కానివి) | | | | | | |
| బేసిక్ : (రూ.లలో) | (3.60) | 0.49 | (0.51) | (9.38) | (0.91) | 8.82 |
| డైల్యూటెడ్ : (రూ.లలో) | (3.60) | 0.49 | (0.51) | (9.38) | (0.91) | 8.82 |

**గమనికలు:** పైన తెలిపిన వివరణాత్మక త్రైమాసికపు ముగింపు ఆర్థిక ఫలితాల నమూనాను సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్‌ఎక్స్ఛేంజ్‌లో దాఖలు చేసినారు. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి నమూనా స్టాక్‌ఎక్స్ఛేంజ్‌ల వెబ్‌సైట్ www.bseindia.comలో మరియు www.aanandalakshmi.com లో వద్ద కూడా లభించును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
ఆనంద లక్ష్మీ స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
సం/-
ప్రదేశం: హైదరాబాద్
తేది: 30.01.2026
దేవేందర్ కుమార్ అగర్వాల్
మేనేజింగ్ డైరెక్టర్ & సిఎఫ్ఓ



इंडियन बैंक Indian Bank
इलाहाबाद ALLAHABAD

**స్ట్రెస్డ్ అస్సెట్స్ మేనేజ్‌మెంట్ బ్రాంచ్**
**5-1-679 సురభి ఆర్కేడ్, బ్యాంక్ స్ట్రీట్, కోఠి, హైదరాబాద్ 500001.**

అనుబంధము-4-ఎ (రూల్ 8(6)లోని నిబంధనలు చూడుము)
స్థిరాస్తుల అమ్మకము కొరకు అమ్మకపు ప్రకటన
సెక్యూరిటైజేషన్ & రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8(6)లోని నిబంధనలు చదవబడుతూ స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.
ఈ నోటీసు ద్వారా ప్రత్యేకించి రుణగ్రహీత(లు), హామీదారు(లు) మరియు సాధారణప్రజానీకమునకు తెలియజేయడమేమనగా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు తనఖా/కుదువ పెట్టిన క్రింద తెలిపిన స్థిరాస్తిని సెక్యూర్డ్ క్రెడిటార్‌గా **ఇండియన్ బ్యాంక్, విశాఖపట్నం** బ్రాంచ్ వారి అధీకృత అధికారి ద్వారా భౌతికముగా/నిర్మాణాత్మకము/ లాంఛనంగా (ఏదైతే వర్తించునో అది) స్వాధీనము చేసుకొని **ఇండియన్ బ్యాంక్, ఎస్ఎఎం** బ్రాంచ్ సెక్యూర్డ్ క్రెడిటార్‌కు **మెస్సర్స్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా ప్రైవేట్ లిమిటెడ్ (లిక్విడేషన్ కింద కొనసాగుతున్న సంస్థగా విక్రయించబడిన కంపెనీ)** రుణగ్రహీత మరియు హామీదారు(లు) **1) శ్రీ పరుచూరి రాజారావు (డైరెక్టర్ & హామీదారు),** తండ్రి శివ రామయ్య, కేరాఫ్ ప్రత్యూష రిసోర్సెస్ & ఇన్‌ఫ్రా (పి) లిమిటెడ్, డి-1, తిరువిక ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, **(2). శ్రీ పరుచూరి వెంకయ్య ప్రభాకరరావు (దర్శకుడు & హామీదారు),** తండ్రి పి.వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(3). శ్రీ పి.వి భాస్కరరావు (హామీదారు),** తండ్రి పి. వెంకయ్య నాయుడు, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(4). శ్రీ గంటా శ్రీనివాసరావు (గ్యారంటర్),** తండ్రి చిన్న రోశయ్య, హెచ్‌ఐజి-231, సెక్టార్-4, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(5). శ్రీ కొండయ్య బాల సుబ్రమణ్యం (గ్యారంటర్),** తండ్రి కొండయ్య, ఫ్లాట్ నెం:26, ఎంఐజి, సెక్టార్-5, ఎంవిపి కాలనీ, విశాఖపట్నం-530017, **(6). శ్రీమతి నార్ని అమూల్య (గ్యారంటర్),** తండ్రి (లేట్) ఎన్. సాంబశివ రావు, ఫ్లాట్ నెం:2, త్రివేణి టవర్స్, బాలయ్యశాస్త్రి లేఅవుట్, సీతమ్మధార, విశాఖపట్నం-530013, **(7). మెస్సర్స్ ప్రత్యూష ఎస్టేట్స్ (పి) లిమిటెడ్ (గ్యారంటర్),** డోర్ నం: 25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530 001, **(9). మెస్సర్స్ ప్రత్యూష గ్లోబల్ ట్రేడ్ (పి) లిమిటెడ్ (గ్యారంటర్),** డోర్ నెం: 25-40-12, ప్రత్యూష హౌస్, గంగులవారి వీధి, విశాఖపట్నం-530 001. నుండి బకాయిలు అనగా **తేది: 31.12.2025 నాటికి రూ. 491,44,26,063.00/- (రూపాయలు నాలుగు వందల తొంభై ఒక్క కోట్లు నలభై నాలుగు లక్షల ఇరవై ఆరు వేల అరవై మూడు మాత్రమే)** వసూలు చేసుకొనుటకు క్రింద తెలిపిన ఆస్తిని **"ఎక్కడ ఎలా ఉందో అది అలానే" మరియు "ఏదైతే ఎలా ఉందో అది అలానే" మరియు "అక్కడ ఏముందో అదే"** ప్రాతిపదికన **తేది: 02.03.2026న** అమ్మబడును. ఇ-వేలం విధానం ద్వారా అమ్మకమునకు ఉద్దేశించిన ఆస్తి యొక్క నిర్దేశిత వివరాలు దిగువ తెలుపబడినవి.

**ఆస్తి నం.1 యొక్క వివరణాత్మక వివరణ:** మెస్సర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ ప్రైవేటు లిమిటెడ్, (డాక్యుమెంట్ నం. 650/98 ప్రకారం) పేరున కలిగి ఉండి విశాఖపట్నం జిల్లా, పద్మనాభం మండలం ఐనాడ గ్రామంలోగల సర్వే నం. 12 లోని స్టార్ విలేజ్ పేరుగల వుడా ఆమోదిత లేఔట్‌లో 400 చ.గ.ల విస్తీర్ణం, ప్లాట్ నం.లు 113, 114, 115, 116 & 117 (మొత్తం 5 ప్లాట్స్) యొక్క న్యాయోచిత తనఖా. **ప్లాట్ నంబర్ల 113,114,115,116 సరిహద్దులు: తూర్పు:** ప్లాట్ నంబర్లు 120,119,118,117 **పడమర:** రోడ్డు **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 112 **దక్షిణం:** పార్క్‌తో లేఅవుట్ కాంపౌండ్ వాల్, **ప్లాట్ నంబర్ 117 సరిహద్దులు తూర్పు:** 40-00' వెడల్పు లేఅవుట్ రోడ్ **పడమర:** ప్లాట్ నంబర్ 116, **ఉత్తరం:** ప్లాట్ నంబర్ 118, **దక్షిణం:** పార్క్‌తో లేఅవుట్ కాంపౌండ్ వాల్.

| | |
|---|---|
| ముందస్తు తాకట్టు రుణభారములు | ఏమీలేవు |
| రిజర్వు ధర | రూ. 37,80,000/- |
| బయానా మొత్తం | రూ. 3,78,000/- |
| బిడ్డు పెంపుదల మొత్తం | రూ. 50,000/- |
| ఇ-వేలం తేది & సమయం | 02.03.2026 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు |
| ఆస్తి ఐడి నం. | IDIBSAMLH48 |

**ఆస్తి నం.2 యొక్క వివరణాత్మక వివరణ:** మెస్సర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ ప్రైవేటు లిమిటెడ్, (డాక్యుమెంట్ నం. 340/2007, 341/2007, 508/2007 ప్రకారం) పేరున కలిగి ఉండి నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం ముత్తుకూరు గ్రామంలో గల సర్వే నం. 409, 411, 414 లో గల ఎ. 8.72 1/2 ల భూమి మొత్తం న్యాయోచిత తనఖా.
**ఐటం నం.1:** మెస్సర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ ప్రైవేటు లిమిటెడ్, (డాక్యుమెంట్ నం. 341/2007 ప్రకారం) పేరున కలిగి ఉండి నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం ముత్తుకూరు గ్రామంలో గల సర్వే నం. 409 లో గల ఎ. 4.98 ల భూమి న్యాయోచిత తనఖా. **సరిహద్దులు: తూర్పు:** ఎస్.కె. అబ్దుల్ ఖాదర్ సాహెబ్ భూమిలో భాగం. **పడమర:** డొంక **ఉత్తరం:** సాధారణ డొంక **దక్షిణం:** శ్రీ చెన్నకేశ్వర దేవస్థానం భూమి.
**ఐటం నం.2:** మెస్సర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ ప్రైవేటు లిమిటెడ్, (డాక్యుమెంట్ నం. 508/2007 ప్రకారం) పేరున కలిగి ఉండి నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం ముత్తుకూరు గ్రామంలో గల సర్వే నం. 411 లో గల ఎ. 1.00 ల భూమి న్యాయోచిత తనఖా. **సరిహద్దులు: తూర్పు:** బూదూరు వెంకటమ్మ భూమి **పశ్చిమం:** రాజు పాలెం వెంకటేశ్వర్లు **ఉత్తరం:** శ్రీ చెన్నకేశ్వర నాగేశ్వర దేవస్థానం **దక్షిణం:** పులక కాలువ.
**ఐటం నం.3 :** మెస్సర్స్ ప్రత్యూష అసోసియేట్స్ షిప్పింగ్ ప్రైవేటు లిమిటెడ్, (డాక్యుమెంట్ నం. 340/2007 ప్రకారం) పేరున కలిగి ఉండి నెల్లూరు జిల్లా, ముత్తుకూరు మండలం ముత్తుకూరు గ్రామంలో గల సర్వే నం. 414 లో గల ఎ. 2.74 1/2 ల భూమి న్యాయోచిత తనఖా. **సరిహద్దులు:-తూర్పు:** అన్నవరపు కాశీవిశ్వనాథం భూమి **పశ్చిమం:** భాగం ప్రత్యూష అసోసియేషన్ షిప్పింగ్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క భూమి **ఉత్తరం:** ఎస్.కె. యొక్క భూమి. అబ్దుల్ ఖాదర్ సాహెబ్ సౌత్: వెదిచెర్ల రమణమ్మ మరియు ఇతరుల భూమిలో భాగం.

| | |
|---|---|
| ముందస్తు తాకట్టు రుణభారములు | ఏమీలేవు |
| రిజర్వు ధర | రూ. 1,72,00,000/- |
| బయానా మొత్తం | రూ. 17,20,000/- |
| బిడ్డు పెంపుదల మొత్తం | రూ. 50,000/- |
| ఇ-వేలం తేది & సమయం | 02.03.2026 ఉ॥ 11 గం॥ల నుండి సా॥ 4 గం॥ల వరకు |
| ఆస్తి ఐడి నం. | IDIBSAMHPRIPL1 |

ఆన్‌లైన్ బిడ్లు పాల్గొనుటకు మా ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్ **PSB Alliance Pvt. Ltd** యొక్క వెబ్‌సైట్ **(https://baanknet.com)** ను సందర్శించవలసినదిగా బిడ్డర్లను కోరడమైనది. సాంకేతిక సహాయం కొరకు **No. 8291220220** కు కాల్ చేయండి. రిజిస్ట్రేషన్ స్థితి మరియు బయానా స్థితి కొరకు **support.ebkray@psballiance.com** ఇ-మెయిల్ చేయగలరు. ఆస్తి వివరాలు మరియు ఆస్తి యొక్క ఫోటోగ్రాఫ్ మరియు వేలం నియమనిబంధనల కొరకు **https://baanknet.com** ను సందర్శించండి మరియు ఈ-పోర్టల్ కు సంబంధించి స్పష్టతల కొరకు **PSB Alliance Pvt. Ltd, No. 8291220220** ను సంప్రదించండి.బిడ్డర్లు వెబ్‌సైట్ **https://baanknet.com** లో ఆస్తి కొరకు వెతుకుతున్నప్పుడు పైన తెలిపిన ఆస్తి ఐడిని వినియోగించవలసినదిగా కోరడమైనది.

ప్రదేశం : హైదరాబాద్
తేది : 30.01.2026
అధీకృత అధికారి,
సంప్రదించు వ్యక్తులు : 1. శ్రీ రోహిత్ రంజన్ - అధీకృత అధికారి- 9304541787
2. శ్రీ నిశాంత్ శుక్లా - బిఎం - 9454488755


# ఎంపీ సమక్షంలో పల్లె వంశీకృష్ణ గౌడ్ చేరిక



**దుబ్బాక, జనవరి 30 (నినాదం) :** దుబ్బాక బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడి పదవికి ఇవాళ రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అయితే శు క్రవారం మెదక్ ఎంపీ రఘునందన్ రావు సమక్షంలో బిజెపి పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా ఎంపి రఘునందన్ రావ్ వంశీకృష్ణ కి పార్టీ కండువా వేసి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ గతంలో ఆరేళ్లు తనతో కలిసి పనిచేశారని, గతంలో మాదిరిగానే పల్లె వంశీకి పార్టీలో స్థానం ఉంటుందన్నారు. అనంతరం పల్లె వంశీకృష్ణ మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీలో భూకబ్జాదారులు, డబ్బు సంచులకే విలువ ఉందని సామాన్య కార్యకర్తలకు అన్యాయం జరుగుతుందన్నారు. జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తానన్నారు. అనంతరం 10 వార్డ్ కి చెందిన బుస్సా ప్రవీణ్, 11 వ వార్డ్ కి చెందిన కాపరబోయిన శ్రీనివాస్ తోపాటు పలువురు బిజెపిలో చేరారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్, మున్సిపల్ అధ్యక్షుడు దొరగోళ్ళ శ్రీకాంత్ యాదవ్, అంబటి బాలేష్ గౌడ్, చింత సంతోష్, మట్ట మల్లారెడ్డి, కిష్టమ్మ గారి సుభాష్ రెడ్డి, మాధవనేని భాను ప్రసాద్, తదితరులున్నారు.

# సమ్మక్క సారలమ్మ జాతరకు రూ.10,000 వేల ఆర్థిక సహాయం

**సిద్ధిపేట, జనవరి30 (నినాదం):** చిన్నకోడూరు మండలం కిస్టాపూర్ గ్రామంలో నిర్వహిస్తున్న శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర సందర్భంగా వంగ రాజేశ్వర్ రెడ్డి రూ. 10,000 పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆర్థిక సహాయాన్ని వంగ రాజేశ్వర్ రెడ్డి తరపున అల్లీపూర్ సర్పంచ్ కుంబాల మణెమ్మ (చంద్రశేఖర్) శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర నిర్వాహకులకు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు జాతర కమిటీ సభ్యులు మాట్లాడుతూ, జాతర విజయవంతంగా నిర్వహించేందుకు అందించిన సహాయానికి వంగ రాజేశ్వర్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ గొల్లపల్లి లచయ్య,మాజీ మార్కెట్ కమిటీఏ డైరెక్టర్ ఎర్రవెల్లి ముత్తయ్య, రాజు,మూర్తి పరిశరములు, అనిల్,వార్డు సభ్యులు ఆంజనేయులు,నవీన్, బాబు,శ్రీకాంత్,కమలాకర్,ఐలయ్య,తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# సిలికాన్ ల్యాబ్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య సిబ్బందికి నేత్రాలయ వైద్య శిబిరం




**రాజేంద్రనగర్ జనవరి 30 (నినాదం) :** నార్సింగి సర్కిల్ పరిధిలోనీ మణి కొండ లో సిలికాన్ ల్యాబ్స్ ఆధ్వర్యంలో పారిశుద్ధ సిబ్బందికి శుక్రవారం నేత్రాలయ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టీ కృష్ణమోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిలికాన్ ల్యాబ్ వారు ముందుకు వచ్చి పారిశుద్ధ కార్మికులకు నేత్రాలయ వైద్య శిబిరం ఏర్పాటు చేయడం చాలా సంతోషకరమైన విషయమని ఆయన అన్నారు. ఈ శిబిరంలో సిబ్బంది అందరూ ఉపయోగించుకొని తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డా×× కె.ఎస్.రవి వైద్య అధికారి నార్సింగి సర్కిల్, ముకేశ్ చోప్రా సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ ,ఎన్ వెంకటేష్ సీనియర్ డైరెక్టర్ సిలికాన్ లాబ్స్ , వాలెంటీర్స్ గా సిలికాన్ లాబ్స్ ఉద్యోగులు అనుభూతి వెల్ఫేర్ ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మీడియా సెంటర్‌ను ప్రారంభించిన కలెక్టర్

### ఎన్నికల వార్తలపై నిఘా ఉంచాలి

### నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 ( నినాదం) :** రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా, సామాజిక మాధ్యమాల్లో ప్రచారమవుతున్న రాజకీయ వార్తలపై పటిష్టమైన నిఘా ఉంచాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (వీజవీజ) కేంద్రాన్ని అదనపు కలెక్టర్ దేవ సహాయం తో కలిసి జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ, రోజువారీగా దినపత్రికలు, స్థానిక టీవీ ఛానళ్లలో ప్రసారమయ్యే వార్తలను నిశితంగా గమనించాలని సూచించారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా ప్రచారం అవుతున్న అంశాలను వెంటనే గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనుమానిత పెయిడ్ న్యూస్‌పై ప్రత్యేక దృష్టి సారించి, వాటి వివరాలను ఎప్పటికప్పుడు రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. సోషల్ మీడియాలో ప్రచారమయ్యే తప్పుడు వార్తలు, తప్పుదారి పట్టించే ప్రకటనలపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. మీడియా సెంటర్‌కు సంబంధించిన అన్ని రకాల రికార్డులు, డాక్యుమెంటేషన్‌ను పక్కాగా నిర్వహించాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి కిరణ్ కుమార్, పౌర సంబంధాల శాఖ కార్యాలయ సిబ్బంది వెంకటయ్య, శ్రీను, శివ, రాము పాషా తదితరులు ఉన్నారు.

## టీడీపీ కార్యాలయంలో ఘనంగా గాంధీ మహాత్ముడి వర్ధంతి వేడుకలు



**ఖమ్మం, జనవరి 30(నినాదం):** తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో మహాత్మా గాంధీజీ 78 వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు, అనంతరం హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ చంద్ర మాట్లాడుతూ..ఆంగ్లేయుల పాలననుండి భారతదేశానికి స్వాతంత్ర్యం సాధించిన నాయకులలో అగ్రగణ్యుడు. ప్రజలు అతన్ని మహాత్ముడని, జాతిపిత అని గౌరవిస్తారు. సత్యము, అహింసలు గాంధీ నమ్మే సిద్ధాంతమని. సహాయ నిరాకరణ, సత్యాగ్రహము అతని ఆయుధాలని. కొల్లాయి కట్టి, చేత కర్రబట్టి, నూలు వడకి, మురికివాడలు శుభ్రం చేసి అన్ని మతాలూ, అన్ని కులాలూ ఒకటే అని చాటిన మహానుభావుడని వారిని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మందడపు సుధాకర్, వాసిరెడ్డి భాస్కరరావు, పెనుగొండ ఉపేందర్, పాలడుగు కృష్ణ ప్రసాద్, కందిబండ నరసింహారావు, సంపత్, ఎస్.వి.రమణ, చింతనిప్పు నాగేశ్వరరావు, నల్లమల రంజిత్, కృష్ణమాచారి, ఘర్ రవీందర్, బోడేపూడి రవి, నున్నా తాజుద్దీన్, ఎల్లంకి నరసింహారావు, నారాయణ, శివ, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# మాదకద్రవ్య రహిత జిల్లాగా మార్చాలి

### మాదకద్రవ్యాల రవాణాను అరికట్టాలి

### నాగర్ కర్నూల్ కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 (నినాదం) :** మాదకద్రవ్యాల అక్రమ రవాణా వెనుక ఉన్న మూలాలపై గట్టి దెబ్బ కొట్టేలా జిల్లా అధికారులు అంతర్గత సమాచారాన్ని సేకరించి, జిల్లాను మాదకద్రవ్య రహితంగా మార్చేందుకు కృషి చేయాలని సంబంధిత శాఖల అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయి మాదక ద్రవ్యాల నియంత్రణ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. జిల్లాలో గత సంవత్సరం మాదక ద్రవ్యాల రవాణాలో నమోదైన 9 కేసులపై కలెక్టర్ ఆరా తీశారు, ఆయా కేసుల పురోగతిపై అదనపు ఎస్పీతో అడిగి తెలుసుకున్నారు .మాదక ద్రవ్యాల రవాణా, విక్రయం, సరఫరా చేసే వారికి విధిగా శిక్షలు పడేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, అదనపు ఎస్పీని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ, ప్రస్తుతం సమాజాన్ని అల్కహాల్, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు తీవ్రంగా పీడిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. యువతతో పాటు అధికారులు కూడా మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థులు, యువత ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగుతున్న సమయంలో స్వల్పంగా అయినా పెడదారి పట్టితే వారి జీవితాలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు తప్పనిసరిగా గుర్తించి పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉన్నప్పుడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. జిల్లాలో మత్తు పదార్థాల అక్రమ రవాణాపై పటిష్ఠ నిఘా ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై గ్రామ స్థాయిలో, విద్యా సంస్థల్లో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా జిల్లాలోని పాఠశాలలు, కళాశాలల్లో మత్తు పదార్థాల విక్రయాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఈ వ్యవహారాల్లో ఎక్కడైనా పాఠశాల సిబ్బంది లేదా ఉద్యోగుల ప్రమేయం ఉన్నట్లయితే, వారిని ఉద్యోగం నుంచి పూర్తిస్థాయిలో తొలగించేలా కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. జిల్లాలో మత్తు పదార్థాలకు బానిసైన వారికి ఆసుపత్రుల్లో చికిత్స అందించడంతో పాటు, కనీసం ఆరు నెలల పాటు కౌన్సిలింగ్ నిర్వహించి పూర్తిస్థాయిలో మాదకద్రవ్యాల వినియోగం నుంచి దూరం చేసేలా అవగాహన కల్పించాలని వైద్య, ఆరోగ్యశాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు పి.అమరేందర్, దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, డిఎంహెచ్ఓ డాక్టర్ రవి నాయక్, డీఈఓ రమేష్ కుమార్, అచ్చంపేట డిఎస్పీ శ్రీనివాసులు వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి



**నాగర్ కర్నూల్ ప్రతినిధి డిసెంబర్ 30 ( నినాదం ):** నాగర్ కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయం లో గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతి పిత మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాల వేసి, మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. గాంధీజీని ఎవరు ఎప్పుడు ఏ కోణంలో చూసిన ఒక ఉత్తమ వ్యక్తిత్వ లక్షణాలు పుణికి పుచ్చుకున్న సంపూర్ణ రూపం ఆవిష్కరణతో నూతన ఉత్తేజాన్నిస్తుందని, నేటి తరంతో పాటు భవిష్యత్ తరాలకు ఆయన మార్గదర్శకుడని అన్నారు. పేదరికం, అంటరాని తనం, నిరక్షరాస్యత నిర్మూలన, దురలవాట్లకు దూరంగా ఉండే సభ్య సమాజం నిర్మాణం కావాలని వీటన్నిటి సమాహారమైన గ్రామీణ భారతావని ఆయన కలలుగన్న గ్రామ స్వరాజ్యశీ అని అన్నారు. నైజం.సమాజంలో అన్యాయాన్ని ఎదుర్కోవలసిన బాధ్యత ప్రతి ఒక్కరిది, ముఖ్యంగా యువత పోరాట ప్రతిమ సామాజిక స్పృహ కలిగి ఉండాలన్నది ఆయన దృఢవిశ్వాసం. అని అకుంఠిత దీక్ష దక్షతతో సత్యం, అహింస లను పాటిస్తూ,సత్యాగ్రహం ను ఆయుధంగా మలుచుకొని తన నాయకత్వంలో ఆంగ్లేయులను ఈ దేశం నుంచ పారద్రోలి దేశానికి స్వాతంత్ర్యం స్వతంత్రాన్ని ఇచ్చారన్నారు. ఉన్నది ఉన్నట్లు జీవితాన్ని బలాలతో పాటు బలహీనతలను కూడా ఆత్మకథలో వివరించిన ఘనత గాంధీజీకి దక్కిందని అన్నారు. నేటి అస్థిర ప్రపంచానికి గాంధీ శాంతి,అహింస సిద్ధాంతాలు ఎంతో అవసరం అని, అహింసాయుత మార్గంలో ఆచరణాత్మకంగా దేశ స్వాతంత్ర్యం కోసం,ప్రజా విముక్తి కోసం పాటు పడిన వారి మార్గం ప్రపంచంలోని అనేక ప్రజాస్వామ్య పోరాటాలకు మార్గదర్శిగా పనిచేసిందని తెలిపారు. పాలకులు, ప్రజలూ గాంధీ మార్గం లో నడిస్తే దేశమే కాదు ప్రపంచం సుభిక్షంగా వర్ధిల్లుతుంది, అనంతరం గాంధీజీకి ఘనంగా నివాళులు అర్పించారు.ప్రధాన కార్యదర్శి శ్రీధర్, కోశాధికారి వెంకటశెట్టి, యుగంధర్ రెడ్డి, ప్రభాకర్,లింగా రెడ్డి, రాములు, నరోత్తం రెడ్డి, శ్రీనివాసులు పాల్గొన్నారు.

## పౌరహక్కులను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**ఆర్మూర్, జనవరి 30-( నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మోర్తాడ్ మండలంలోని సెట్పల్లి గ్రామంలో గల గ్రామపంచాయతీ కార్యాల యంలో స్థానిక సర్పంచ్ పెగడ విజయకుమార్ అధ్యక్షతన మోర్తాడ్ మండల అధికారులు పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమాన్ని స్థానిక ఉపసర్పంచ్ సాయి రాం, వార్డు సభ్యులు, కార్యదర్శి, ఆధ్వర్యంలో ఎస్సీ ఎస్టీ బీసీల ప్రజల సమక్షంలో పౌర హక్కుల దినోత్సవం పై ప్రజలకు రాజ్యాంగం, ప్రభుత్వం కల్పించిన హక్కులపై ప్రజలకు మండల అధికారులు వివరించారు. గ్రామాలలో ఎస్సీ,ఎస్టీలకు ఏమైనా సమస్యలు ఉంటే ఈ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో అధికారులకు ఫిర్యాదు చేసుకుంటే వాటిని సత్వరమే పరిష్కరించి న్యాయం చేస్తామని మండల వివిధ శాఖ అధికారులు పేర్కొన్నారు. ఈ పౌర హక్కుల దినోత్సవ కార్యక్రమంలో వసతి గృహ సంక్షేమ శాఖ అధికారులు సాయికుమార్ గౌడ్, సుమలత, రెవెన్యూ అధికారులు, జి. పి. ఏ.అన్వేష్, గ్రామ కార్యదర్శి ప్రశాంత్, కారోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది, షెడ్యూల్ కులాల సంఘ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

# రైతులకు సబ్సిడీపై యంత్ర లక్ష్మీ పథకం

### - సహాయ వ్యవసాయ సంచాలకులు కొంగర



**ఖమ్మం, జనవరి 30(నినాదం ):** ఖమ్మం డివిజన్ రఘునాథపాలెం ఖమ్మం అర్బన్ మరియు కామేపల్లి మండలాలకు సంబంధించి 2025 26 సంవత్సరానికి గాను యంత్ర లక్ష్మి పథకం ద్వారా రైతులకు సబ్సిడీపై అందిస్తున్నట్లు సహాయ వ్యవసాయ సంచారకులు కొంగర వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ కింద తెలుపబడినటువంటి యంత్ర పరికరాలు, పనిముట్లు సన్న చిన్న కారు మహిళా ఎస్సీ ఎస్టీ రైతులకు 50 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయి, మిగిలిన రైతులకు 40 శాతం సబ్సిడీపై అందుబాటులో ఉన్నాయి. వీటిలో పవర్ స్ప్రేయర్లు, బ్యాటరీ స్ప్రేయర్లు, ట్రాక్టర్ పనిముట్లు, రోటోవేటర్లు, పవర్ టిల్లర్లు, పవర్ వీడర్లు,,వరిగడ్డి కట్టలు కట్టే యంత్రాలు, మొక్కజొన్న వలిచే యంత్రం 50% సబ్సిడీ ద్వారా యంత్ర పరికరాలు పొందదలిచిన రైతులు వారి యొక్క ఆధార్ కార్డు మరియు పాస్పోర్ట్ సైజ్ ఫోటో పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్ తో వారి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి, లేదా మండల వ్యవసాయ అధికారిని కలవాల్సిందిగా సూచించడం జరుగుతుంది.

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత పాటించాలి

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన జిల్లా జనరల్ అబ్జర్వర్ సత్యనారాయణ రెడ్డి

### అధికారులకు కీలక సూచనలు చేసిన అబ్జర్వర్



**ఆర్మూర్, జనవరి 30 ( నినాదం) :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల నగారా మోగడంతో భీంగల్ మున్సిపాలిటీలో రాజకీయ సందడి నెలకొంది. నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గ పరిధిలోని భీంగల్ మున్సిపల్ రెండో సాధారణ ఎన్నికల ప్రక్రియలో భాగంగా శుక్రవారం రోజున భీంగల్ ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా జనరల్ అబ్జర్వర్ అధికారి సి.హెచ్. సత్యనారాయణ రెడ్డి ఆకస్మికంగా విచ్చేసి సందర్శించి పరిశీలించారు. ఎన్నికల విధుల్లో ఉన్న రిటర్నింగ్ అధికారులతో మాట్లాడి, ఇప్పటివరకు దాఖలైన నామినేషన్లు వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. నామినేషన్ల స్వీకరణలో పాటించాల్సిన నిబంధనలు, అభ్యర్థులు సమర్పించాల్సిన ధృవపత్రాల గురించి అధికారులకు పలు సూచనలు చేశారు. అభ్యర్థులు సమర్పించే ప్రతి నామినేషన్ పత్రాన్ని అత్యంత జాగ్రత్తగా, నిశితంగా పరిశీలించాలి. ఎక్కడా చిన్నపాటి పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం స్క్రూటినీ ప్రక్రియ నిర్వహించాలిఅని ఆయన సంబంధిత అధికారులకు స్పష్టం చేశారు. మున్సిపల్ సాధారణ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో, నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఆయన ఆదేశించారు. నామినేషన్ కేంద్రాల వద్ద ఏర్పాటు చేసిన సౌకర్యాలను, భద్రతా ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో భీంగల్ మున్సిపల్ కమిషనర్ గోపు గంగాధర్, తహసీల్దార్ షబ్బీర్, ఎంపీడీవో. సంతోష్ కుమార్,ఎన్నికల విభాగం అధికారులు, సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# మర్రి వేప చెట్లకు పూజలు

### పుట్టినరోజు వేడుకలు జరిపిన ఫారెస్ట్ అధికారులు



**ఆర్మూర్, జనవరి 30(నినాదం):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి మండల కేంద్రంలో గల బ్రహ్మంగారి పీఠం గుట్ట వద్ద వాసవి టెంపుల్ ముందు కమ్మర్పల్లి మండల ఫారెస్ట్ అధికారులు ఆధ్వర్యంలో శుక్రవారం రోజున కమ్మర్పల్లి ఫారెస్ట్ డి. ఎఫ్. ఆర్.ఓ. శ్రీనివాస్, బీట్ అధికారి వరుణ్, మిత్ర బృందం గుగ్గులం దేవరాజ్, ఇస్మాయిల్, స్థానిక కమ్మర్పల్లి సర్పంచ్ అశోక్ పలువురు మర్రి, వేప చెట్లకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి, కేకును కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి తినిపించుకొని, వృక్షాలకు జన్మ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా కమ్మర్ పల్లి ఫారెస్ట్ అధికారులు, స్థానిక సర్పంచ్, మిత్రబృందం సభ్యులు మాట్లాడుతూ, గతంలో జాతీయ రహదారి వెడల్పు పనులలో భాగంగా జాతీయ రహదారి కి ఇరువైపులా గల భారీ భారీ వృక్షాలను తొలగించారు. దీంతో మళ్లీ జాతీయ రహదారికి ఇరువైపులా మర్రి వేళ్ళను, వేప చెట్లను, ఇతరత్రా పలు చెట్లను జేసిబి లతో నాటింపజేసి, బ్రతికించాలని సతవిధాల ప్రయత్నం చేశామని వారు తెలిపారు. కాగా కొన్ని అనివార్య కారణాల వల్ల చెట్లు బ్రతికించలేకపోవడం జరిగిందని, చనిపోయాయని, అయినప్పటికీ మళ్లీ మర్రి, వేప పలు చెట్లను వేళ్ళతో నాటింపజేసి బతికించడం జరిగిందని, అవి ఇప్పుడు రోడ్డుకిరువైపులా పెరిగి రహదారికుండా వెళ్లే ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయని వారు పేర్కొన్నారు. రోడ్డు కిరువైపులా రక్షించుకున్న చెట్లకు ఎండాకాలంలో ప్రజలకు నీడను, వర్షాకాలంలో ప్రజలు, వాహన దారులు తడవకుండా ఉండేందుకు ఇట్టి వృక్షాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని, దీంతో అట్టి వృక్షాలకు పంచాక్షరి నామకరణం చేసి, చెట్లకు పుట్టినరోజు వేడుకలు జరిపి పండగ వాతావరణంలా నిర్వహించుకోవడం జరిగిందని కమ్మర్ పెల్లి మండల ఫారెస్ట్ అధికారులు, సర్పంచ్, మిత్ర బృందం సభ్యులు తెలిపారు. మరోసారి జాతీయ రహదారి గుండా చెట్లను మానవత దృక్పథంతో నాటి పెంచి సంరక్షించి ప్రజలకు ఎంతో ఉపయోగపడే చెట్లను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని వారు పేర్కొన్నారు. మళ్లీ రోడ్డు వెడల్పు జరగనున్న నేపాథ్యంలో చెట్లు కోల్పోకుండా రోడ్డు వెడల్పు పనులు చేపట్టాలని, లేకుంటే ముందస్తుగా రహదారికి ఇరువైపులా హద్దులను గుర్తించి దూరంలో మర్రి, వేప, రాగి, మేడి చెట్లు, బాదం చెట్లు, భారీ వృక్షం లాంటివి నాటింపజేసి రహదారి గుండా వెళ్లే ప్రజలకు రక్షణ కల్పించేలా ముందస్తుగానే మొక్కలు నాటుతే ప్రజల కు, రాధారిగుండా వెళ్లే వారికి, గాలి కాలుష్యం కాకుండా ఉంటుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ అధికారులు, కమ్మర్ పెల్లి ప్రజాప్రతినిధులు, మహిళా ప్రజాప్రతినిధులు, తదితరులు, పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ అమరవీరుల దినోత్సవం



**మధిర, జనవరి 30 (నినాదం):** శుక్రవారం ఉదయం మధిర కోర్టు ఆవరణలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా జాతీయ అమరవీరుల దినోత్సవం పురస్కరించుకొని మధిర కోర్టు ఆవరణలో ఘనంగా నివాళుల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవ న్యాయమూర్తి దీప్తి వేముల అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరుల సేవలను స్మరించుకుంటూ రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి త్యాగాలు తరతరాలకు ఆదర్శంగా నిలవాలని న్యాయమూర్తి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మధిర బార్ అసోసియేషన్ సభ్యులు పాల్గొని గాంధీజీ సిద్ధాంతాలు, అహింసా మార్గం, దేశభక్తి విలువలను స్మరించుకుంటూ నివాళులర్పించారు. అదేవిధంగా శుక్రవారం జరుగుతున్న తెలంగాణ హైకోర్టు బార్ కౌన్సిలర్ ఎన్నికల ప్రక్రియను న్యాయమూర్తి వేముల దీప్తి పర్యవేక్షించారు. ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా సజావుగా కొనసాగుతున్నట్టు తెలిపారు ఈ కార్యక్రమంలో న్యాయవాదులు పాల్గొన్నారు.


### సీఎం కప్పు క్రీడల్లో

## ఎంపికైన భారత్ స్కూల్ విద్యార్థులు



**మధిర, జనవరి 30 (నినాదం):** గురువారం స్థానిక టీవీఎం స్కూలు నందు జరిగిన క్రీడలలో భారత్ స్కూల్ విద్యార్థులు మధిర మున్సిపాలిటీకి కబడ్డీ & కో కో క్రీడలకు టి . రమ్య, బి. నాగచంద్రిక, యు. సింధు, యు. కీర్తన, వి. లాస్య రెడ్డి, మరియు ఎం. బాలు, వై. శ్రీనివాస్ రెడ్డి, ఎస్. కె. అర్భజ్ లు ఎంపిక కాగా, మధుర నియోజకవర్గానికి క్యారమ్స్ లో ఎం. ఉదయ లోహిత్, ఎస్ సుమంత్ రెడ్డి, ఎస్. కె. అలీ హుస్సేన్ లు, చెస్ లో జే. మోక్షిత్ కృష్ణ, టి. అజయ్ కృష్ణ, అనీఫ్, సిహెచ్. విశ్వతేజ లు. యోగాలో ఎస్. అభిలాష్, విగ్నేష్ సాయి, సిహెచ్. విశ్వతేజలు ఎంపికైనారు. వీరిని పాఠశాల కరస్పాండెంట్ విద్యాలత, వెంకట్ రెడ్డి, ప్రిన్సిపాల్ జింకల కోటేశ్వరరావు, తాండ్ర ఉమాదేవి, ఇన్చార్జెస్ కటికల రవీంద్ర రెడ్డి, స్రవంతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు అభినందించారు.

## ఘనంగా గాంధీ వర్ధంతి



**మధిర, జనవరి 30(నినాదం):** శుక్రవారం ఉదయం మధిర శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు కళ్యాణ మండప అధ్యక్షులు కురువెళ్ళ కృష్ణ ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య ప్రముఖులు గొండేల ముత్తయ్య, కపిలవాయి జగన్మోహన్రావు, కుంచం కృష్ణారావు, మైలవరపు వీరభద్రం, కొల్లా శ్రీనివాసరావు, ఖమ్మం జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు మహంకాళి వెంకట శ్రీనివాస రావు, పల్లపోతు ప్రసాదు, నేరెళ్ల శ్రీనివాసరావు, కాజా శ్రీనివాసరావు, మిట్టపల్లి పుల్లారావు, మరియు కమిటీ సభ్యులందరూ కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది.

# పేదలకు ఉచిత వైద్యంపై ప్రత్యేక దృష్టి





### సేవేమార్గంగా కాంగ్రెస్ నేత గురజాల గోపి

### ప్రగతి వైద్యశాలలో ఉచిత వైద్యం


**మణుగూరు జనవరి 30 (నినాదం):** మానవ సేవే మాధవ సేవనే సూక్తిని నిజం చేసే విధంగా పేదలకు వైద్య సేవలు అందించాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గురజాల గోపి అంది వ్వపోతున్న ఉచిత వైద్య సేవలుపై పేదలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. శుక్రవారం అంబే ద్కర్ సెంటర్లో ఉన్నరేణుక చౌదరి క్యాంపు కార్యాలయం నందు పత్రికా సమావేశం జరిగింది. సమావేశంలో గోపి మాట్లాడుతూ కేంద్ర మాజీ మంత్రి ప్రస్తుత రాజ్యసభ సభ్యురాలు గారపాటి రేణుక చౌదరి గారి ఆశీస్సులతో, మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు సహకారం స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు గారి ఆశీస్సులతో ఉచిత సేవలు అందించేందుకు ముందుకు వచ్చినట్లు ఆయన పేర్కొన్నారు. మణుగూరు మండలంలో పేదలకు ఉచిత వైద్యం అందించేందుకు మణుగూరులో ప్రముఖప్రగతి హాస్పిటల్ లో నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి అన్ని వసతులు కల్పిస్తున్నట్లు గురజాల గోపి తెలిపారు. అలాగే ఈ వైద్య సేవలు నిరుపేదలకు ప్రతి సోమవారం అందుబాటులో ఉండే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. ఈ సదవకాశాన్ని నిరుపేదలు వినియోగించుకుని సంతృప్తి పొందాల్సిందిగా ఆయన పిలుపునిచ్చారు. అలాగే ఈ ఉచిత వైద్య సేవలకు సేవా దృక్పథంతో పెనుగంచిప్రోలు తిరుపతమ్మ తల్లి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నూతలపాటి చెన్నకేశవులు రాణిదంపతులు తమ వంతు సహకారాన్ని అందించినట్లు గోపి తెలిపారు ఉచిత వైద్య సేవలో భాగంగా మెరుగైన వైద్యం అందించాలని లక్ష్యంతో ఉచితంగా మందులు కూడా వారు అందించిన ఉన్నట్లు ఆయన తెలిపారు. ప్రతి సోమవారం రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు దగ్గరుండి వైద్య సేవలను నిర్వహిస్తూ సేవా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆయన పేర్కొన్నారు. అలాగే మహబూబాబాద్ ఎంపీ పోరికి బలరాం నాయక్ పినపాక నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేదవారి కళ్ళల్లోఆనందం చూసే విధంగా తాను కూడా ఇలాంటి వైద్య సేవలను నిర్వహిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తమ లక్ష్యమని అన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాగుండాలని అందులో నేను కూడా ఉండాలి నా కుటుంబ సభ్యులు కూడా క్షేమంగా ఉండాలని కోరుకునే విధంగా ఈ సేవా కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ఉచిత వైద్య సేవలకు దాతలు ఎవరైనా ఉంటే ముందుకొచ్చి తమ వంతు సహకారం అందించాలని గురిజాల గోపి పూర్ణ హృదయంతో విజ్ఞప్తి చేశారుప్రగతి ఆసుపత్రి చైర్మన్ శ్రావణ్ కుమార్, రేణుక అక్షరం మహిళా మండలి అధ్యక్షురాలు పూనెం సరోజ, సీనియర్ నాయకులు షబానా, కోరి శ్యామల, కన్నాపురం వసంత, రెడ్డబోయిన రేణుక, దేరంగుల సుజాత, కన్నాపురం శైలజ పాల్గొన్నారు.

### సునీల్ రెడ్డి సమక్షంలో

## కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ నాయకులు

**ఆర్మూర్, అక్టోబర్ 30 ( నినాదం) :** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం మండల కేంద్రమైన మోర్తాడ్ గ్రామ ప్రజానిలయ భవనంలో శుక్రవారం రోజున భీంగల్ పట్టణంలో గల నంది గల్లికి చెందిన టిఆర్ఎస్ పార్టీ యువకులు భారీగా బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి కాంగ్రెస్ పార్టీ నాయకులు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి సమక్షంలో శుక్రవారం రోజున కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానం పలికారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనను చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ భీంగల్ మున్సిపల్ ఎన్నికల్లో ప్రతి కౌన్సిలర్ విజయం సాధించేలా కృషి చేయాలన్నారు. మున్సిపల్ పై కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని సూచించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి మరోసారి ధన్యవాదాలు ముత్యాల సునీల్ కుమార్ రెడ్డి తెలియజేశారు.హరీష్, రాజు, వినీత్, గణేష్, సాయి, వినయ్, అజయ్, పలువురు నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధిగ్రస్తుల దినోత్సవం సందర్భంగా అవగాహన సదస్సు



**అశ్వపురం,జనవరి 30 (నినాదం):** దేశవ్యాప్తంగా జనవరి 30 న కుష్టు వ్యాధిగ్రస్తుల దినోత్సవంను పురస్కరించుకుని, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, అశ్వాపురం మండలం, మొండికుంట గ్రామంలో ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో కుష్టు నిర్మూలనపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం మండల వైద్యాధికారి డా. సంకీర్తన ఆదేశాల మేరకు నిర్వహించబడిందని. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కుష్టు వ్యాధిపై ప్రజలలో అవగాహన పెంపొందించడం, వ్యాధిగ్రస్తుల పట్ల ఉన్న అపోహలు, వివక్షను తొలగించడమే ఈ దినోత్సవం యొక్క ప్రధాన లక్ష్యమని వివరించారు. అలాగే కుష్టు వ్యాధిగ్రస్తుల పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలి, వారిని సమాజంలో గౌరవంగా చేర్చుకోవాలని ఆరోగ్య శాఖ పిలుపునిచ్చింది. సర్పంచ్ మర్రి సంధ్య, కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఏఎన్ఎం పాల్గొన్నారు.

# చదువు అనేది గేమ్ ఛేంజర్

## సీఎం చంద్రబాబు

**అమరావతి, (నినాదం):** చదువు అనేది గేమ్ ఛేంజర్ అని, సరైన సమయంలోనే నిర్ణయం తీసుకోవాలని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు. గుంటూరు జీజీహెచ్‌లో మాతా శిశు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ సమాజంలో ఆర్థిక అసమానతలు తగ్గాలన్నారు. భారత రత్నకు మారుపేరుగా అబ్దుల్ కలాం నిలిచారని తెలిపారు. సాధారణ కుటుంబంలో పెట్టినా ఆత్మవిశ్వాసంతో ప్రయత్నం చేస్తే ఎవరైనా సరే ఉన్నత స్థితికి చేరుకుంటారని తెలిపారు. ఆర్థి అసమానతలు తగ్గించే వ్యవస్థనకు శ్రీకారం చుట్టాలన్నారు. ప్రతి ఒక్కరూ కూడా పీ4 కార్యక్రమంలో భాగస్వాముల కావాలని చెప్పారు. సంపాదనలో కొంత భాగంగా సమాజానికి ఇవ్వాలని సూచించారు. భారత్ త్వరలో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతోందని, ప్రస్తుతం భారత్ నాలుగో స్థానంలో ఉందని తెలిపారు. 2028 నాటి భారత్ ప్రపంచంలోనే మూడో ఆర్థిక వ్యవస్థగా మారుతుందని హామీ ఇచ్చారు. 38 నాటి రెండో ఆర్థిక వ్యవస్థగా, 2047 నాటికి ప్రపంచంలోనే భారత్ ప్రథమ స్థానంగా ఉంటుందని సీఎం తెలిపారు.



# శాఖల వారీగా ఉద్యోగాల ఖాళీల సేకరణ

## ఉగాది నాటికి జాబ్ క్యాలండర్ ప్రకటించే ఛాన్స్

**అమరావతి,జనవరి 30 (నినాదం):** ఆంధ్రప్రదేశ్‌లో నిరుద్యోగ యువతకు ప్రభుత్వం శుభవార్త చెప్పనుంది. జాబ్ క్యాలెండర్‌పై కూటమి ప్రభుత్వం కసరత్తు ముమ్మరం చేసింది. వివిధ శాఖల వారీగా ఖాళీల వివరాలు సేకరిస్తోంది సర్కార్. పకడ్బందీగా జాబ్ క్యాలెండర్ నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రభుత్వంలో ఉన్న వివిధ శాఖల వారీగా భర్తీ చేయ్యాల్సిన ఉద్యోగాల వివరాలను అధికారులు సేకరించే పనిలో ఉన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటికే గణనీయంగా ఉద్యోగ భర్తీలు చేపట్టిన విషయం తెలిసిందే. మెగా డీఎస్సీ ద్వారా ఇప్పటికే 16,347 టీచర్ పోస్టులను భర్తీ చేసింది. కేవలం 150 రోజుల్లోనే ఈ ప్రక్రియను పూర్తి చేసి టీచర్ల నియామకాలు విజయవంతంగా పూర్తి చేసింది. అలాగే 6 వేల కానిస్టేబుల్ పోస్టులను కూడా భర్తీ చేసింది కూటమి ప్రభుత్వం. ఇప్పుడు అన్ని శాఖల్లో ఖాళీల జాబితాను సేకరించి ఉద్యోగాల భర్తీ చేపట్టాలని సర్కార్ కసరత్తు ప్రారంభించింది. ఆర్థిక శాఖపై పడే భారం, ఉన్న ఖాళీలు అన్నీ బేరీజు వేసుకుని ప్రతి ఏడాది జాబ్ క్యాలెండర్ విడుదల చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నట్లు సమాచారం. ఉగాది సందర్భంగా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి, వీలైనంత త్వరగా ఉద్యోగాల భర్తీ చేపట్టాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం నిరుద్యోగ యువతకు భారీ ఊరట కలిగించే అంశం. త్వరలోనే అధికారిక ప్రకటనలు రావాలని నిరుద్యోగులు ఆశిస్తున్నారు.

# తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పికొట్టండి

## మంత్రి లోకేశ్



**అమరావతి, (నినాదం):** గత వైసీపీ ప్రభుత్వం చేయకూడని పాపాలు చేసి ఇప్పుడు తప్పుడు ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోంది. తప్పుడు ప్రచారాలను వాస్తవాలతో తిప్పి కొట్టాలని టీడీపీ శ్రేణులకు మంత్రి నారా లోకేశ్ పిలుపునిచ్చారు. పార్టీ నాయకుల కోసం మంగళగిరిలోని ప్రధాన కార్యాలయంలో నిర్వహిస్తున్న 11వ శిక్షణ తరగతుల్లో మంత్రి మాట్లాడారు. కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి, టీటీడీ ప్రతిష్ఠకు భంగం కలిగించేలా గత వైసీపీ ప్రభుత్వం వ్యవహరించిందని ఆరోపించారు. అంతేకాకుండా తప్పుడు ప్రచారాలను చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వాటిని తిప్పి కొట్టాల్సిన బాధ్యత పార్టీ నాయకులు, కార్యకర్తలపై ఉందని స్పష్టం చేశారు.

**ఆ బాధ్యత కార్యకర్తలపై ఉంది**

2014--19 మధ్య కాలంలో తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేసినా వాటిని ప్రజల్లోకి సమర్థంగా తీసుకెళ్లడంలో వెనుకబడ్డామని లోకేశ్ గుర్తు చేశారు. అదే అప్పటి ఓటమికి ప్రధాన కారణమని పేర్కొన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం చేస్తున్న ప్రతి మంచి కార్యక్రమాన్ని ప్రజలకు నేరుగా వివరించాల్సిన బాధ్యత నాయకులు, కార్యకర్తలపై ఉందని తెలిపారు. డోర్ టు డోర్ క్యాంపెయిన్‌లతో క్షేత్రస్థాయిలో పనిచేయాలని సూచించారు. 2019లో అభివృద్ధిపై మాత్రమే దృష్టి పెట్టామని, కానీ ప్రతిపక్షం దుష్ప్రచార రాజకీయాలతో అధికారంలోకి వచ్చిందని లోకేష్ అన్నారు. ఇకపై అభివృద్ధితో పాటు, తప్పుడు ప్రచారాలతో రాజకీయాలు చేసే శక్తులను ధీటుగా ఎదుర్కోవాలని సూచించారు.

**నాయకుల మధ్య సఖ్యత ముఖ్యం**

కూటమి నాయకుల మధ్య సఖ్యత అత్యంత ముఖ్యమని మంత్రి లోకేశ్ తెలిపారు. కూటమిని చీల్చేందుకు కొన్ని శక్తులు ప్రయత్నిస్తున్నా, కూటమిని విడదీయడం ఎవరి తరం కాదని ఆయన స్పష్టం చేశారు. గ్రామ స్థాయిలో కూటమి నేతలందరినీ కలుపుకుని కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ కోసం ప్రతి కార్యకర్త చేస్తున్న సేవలు, కష్టాలను మై టీడీపీ యాప్ ద్వారా పార్టీకి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ తమ మొబైల్‌లో మై టీడీపీ యాప్‌ను తప్పనిసరిగా ఇన్‌స్టాల్ చేసుకోవాలని కోరారు. ఈ శిక్షణ తరగతులు పార్టీని మరింత బలోపేతం చేయడంలో కీలకంగా మారతాయని లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

# లేబర్ కమిషనర్ ఆదేశాలు పాటించాలి

## సిఐటియు

**విశాఖపట్నం, (నినాదం):** విశాఖ స్టీల్ కార్మికులకు ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించడాన్ని రీజనల్ లేబర్ కమిషనర్ తప్పు పట్టింది. స్టీల్ యాజమాన్యానికి పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని ఆదేశించింది. ఆ ఆదేశాలను స్టీల్ యాజమాన్యం తక్షణమే అమలు చేయాలని విశాఖ స్టీల్ సిఐటియు ప్రధాన కార్యదర్శి జె అయోధ్యరామ్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సిఐటియు ఆధ్వర్యంలో ఉక్కు ప్రధాన పరిపాలన భవనం ఎదుట స్టీల్ కార్మికులకు పూర్తి జీతాలు సకాలంలో చెల్లించాలని, ఉత్పత్తి ఆధారంగా జీతాలు చెల్లించే సర్క్యులర్ను తక్షణమే ఉపసంహరించుకోవాలని, హెచ్‌ఆర్‌ఏ పునరుద్ధరించాలని, కరెంటు చార్జీలు తగ్గించాలని తదితర డిమాండ్లతో ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాను ఉద్దేశించి జె అయోధ్యరామ్ మాట్లాడుతూ ఉత్పత్తితో ఎటువంటి సంబంధం లేని కార్మికులపై కక్ష సాధింపు చర్యగా, జీతాల్లో కోతలు విధిస్తున్న యాజమాన్య వైఖరిని ఆయన తీవ్రంగా విమర్శించారు. డిసెంబర్ నెలలో ఆరు లక్షల పద్నాలుగు వందల టన్నుల హాట్ మెటల్ ఉత్పత్తి చేశారని, కానీ 110 కోట్లు నష్టాలు రావడానికి యాజమాన్య అనాలోచిత నిర్ణయాలే కారణమని ఆయన వివరించారు. డిసెంబర్ నెలలో కార్మికులకు చెల్లించాల్సిన దానిలో 12 కోట్లను, జనవరి నెలలో రెండున్నర కోట్లను యాజమాన్యం తగ్గించిందన్నారు. కానీ డాలర్ మారకంలో కంపెనీకి 50 కోట్ల అదనపు భారం పడిందని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఉత్పత్తికి కార్మికుల జీతాలకు ఎటువంటి సంబంధం లేదని చెప్పిన లేబర్ కమిషనర్ ఆదేశాలను ఈ నెలలో చెల్లించే జీతాలలో అమలు చేయాలని, లేని పక్షంలో తదుపరి జరిగే పరిణామాలకు ప్రభుత్వం, యాజమాన్యాలు పూర్తి బాధిత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. స్టీల్ సిఐటియు అధ్యక్షులు యు రామస్వామి మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం కావాలనే కార్మికులను ఇబ్బంది పెట్టడం కోసం ఆర్థికంగానూ, మానసికంగానూ వేధించే కార్యక్రమాలను చేపట్టడం దుర్మార్గమని తీవ్రంగా విమర్శించారు. ఉత్పత్తి మెరుగుపరచడం కోసం కార్మికులను ప్రోత్సహించకుండా ఉత్పత్తి నష్టాలను కార్మికులపై నెట్టి ప్రైవేటు వాడికి కట్టపెట్టాలన్న దురుద్దేశంతోనే ప్రభుత్వం, యాజమాన్యాలు ఇలా వ్యవహరిస్తున్నాయని వివరించారు. కార్మికులకు హక్కుగా ఉన్న హెచ్‌ఆర్‌ఏ నిలుపుదల చేయడంతో పాటు ఉక్కు నగరంలో నివసిస్తున్న వారికి కరెంటు చార్జీలు పెంచడం వంటి చర్యలు కార్మికుల హక్కులపై యాజమాన్యం నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన అన్నారు. కనుక ఈ సమస్యలను పరిష్కరించకుంటే కార్మికులను పెద్ద ఎత్తున చైతన్యపరిచి, పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వ యాజమాన్యాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు పి శ్రీనివాసరాజు, బి అప్పారావు, మరిడయ్య, బి మహేష్, శ్రీనివాసరెడ్డి, రాజు, ఎ శ్రీనివాస్, చంద్రశేఖర్, సూర్యనారాయణ, అప్పలరాజు, డి దుర్గాప్రసాద్ తదితరులతోపాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.




# శ్రీవారితో ఆటలాడడం మానుకోండి

## లేకుంటే భూస్థాపితం కాక తప్పదు

## వైసిపికి మంత్రి వాసంశెట్టి సుభాష్ హెచ్చరిక

**అమరావతి,జనవరి 30 (నినాదం):** తిరుమల వేంకన్న స్వామితో పెట్టుకుంటే భూస్థాపితమేనని చరిత్ర చెబుతోందని ఆంధ్రప్రదేశ్ కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ తెలిపారు. తిరుమల లడ్డూలో కల్తీ నెయ్యి వాడడమే గాకుండా దానిని బుకాయించే ప్రయత్నాలు మానుకోవాలని ఆయన వైసిపి నేతలను హెచ్చరించారు. ఇప్పపికే భక్తులు ఆగ్రహంతో ఉన్నారని అన్నారు. ఇప్పటికే అసెంబ్లీ స్థానాలు 151 నుంచి 11కు పడిపోయిన వైసీపీకి ఇదొక ఉదాహరణ అని ఆ పార్టీ నేతలకు ఆయన గుర్తుచేశారు. ఇకనైనా దేవుడితో ఆటలాపితే వాళ్లకే మంచిదంటూ హితవు పలికారు. శుక్రవారం రాజధాని అమరావతిలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ..చేసిన మహా పాపాన్ని కప్పి పుచ్చుకునేందుకు వైసీపీ నేతలు చేస్తున్న విష ప్రచారాన్ని ప్రజలంతా చూస్తున్నారని పేర్కొన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం పదే పదే తిరుమల శ్రీవారినే టా-గ్గంట్ చేయటానికి కారణాలేమిటంటూ వైసీపీ నేతలను సూటిగా ప్రశ్నించారు. గతంలో వైఎసఆర్ సైతం ఏడుకొండలను ఐదు కొండలంటూ భక్తుల మనోభావాలు దెబ్బతీశారని గుర్తు చేశారు. తిరుమల కల్తీ లడ్డూపై సాక్షి ఛానల్ ఇచ్చిన క్లీన్ చిట్‌ను ప్రత్యేక దర్యాప్తు సంస్థ(సిట్) ఇచ్చినట్టుగా వైసీపీ ప్రచారం చేసుకోవటం సిగ్గుచేటని ఆయన అభివర్ణించారు. తిరుమల శ్రీవారిపై వైఎస్ జగన్ అండ్ కో ఎందుకింత కక్షగట్టిందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో కల్తీ నెయ్యి వినియోగంపై దర్యాప్తు చేసిన సిట్ పూర్తి స్థాయి నివేదిక వస్తే.. వైసీపీ నేతలకు గుండెపోటులు వస్తాయని సుభాశ్ జోస్యం చెప్పారు. వైఎస్ జగన్‌కు డిక్లరేషన్ ఇవ్వకుండా ఆలయానికి వెళ్లటం, ప్రసాదాన్ని తక్కువ చేసి మాట్లాడటంతో పాటు గుడికి వెళ్లకుండానే సెట్టింగులు వేసుకోవటం అలవాటుగా పెట్టుకున్నారంటూ వాసంశెట్టి మండిపడ్డారు. టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి మనుషులు.. తిరుమలలో ఖాళీ మద్యం బాటిళ్లు పెట్టి అడ్డంగా దొరికారని విమర్శించారు. కల్తీ జరిగిందని సిట్ నివేదికలో నిర్ధారణ అయినా సంబరాలు చేసుకోవటానికి సిగ్గుందా? అంటూ వైసీపీ నేతల తీరును ఎండగట్టారాయన. దేశభక్తి లేదని ఎలాగూ తెలిసిందేనని.. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే ఎందుకంత కోపమో చెప్పాలంటూ మాజీ సీఎంను మంత్రి ప్రశ్నించారు.

# గుడివాడ ప్రభుత్వాసుపత్రిలో వైద్యాధికారులపై చర్యలు

**కృష్ణా, (నినాదం):** కృష్ణా జిల్లాలోని గుడివాడ ప్రభుత్వాస్పత్రిలో జరిగిన అవినీతి, నిధుల దుర్వినియోగంపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కఠిన చర్యలను చేపట్టింది. ఆసుపత్రి నిర్వహణలో నిధుల మళ్లింపు, మందుల కొనుగోలులో అక్రమాలు, ఇతర పరిపాలనాపరమైన లోపాలపై అధికారులు ఇటీవల విచారణ జరిపారు. విచారణ అనంతరం అవినీతికి బాధ్యులైన వారిపై క్రమశిక్షణ చర్యలను చేపట్టారు. ఈ క్రమంలోనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌తో పాటు మరో 10 మంది వైద్య సిబ్బందికి ప్రభుత్వం షోకాజ్ నోటీసులు జారీ చేశారు. గత కొంతకాలంగా ఆసుపత్రిలో జరుగుతున్న పరిణామాలపై అందిన ఫిర్యాదుల మేరకు ఏసీబీ నివేదిక, అంతర్గత ఆడిట్ ఆధారంగా అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం నోటీసులు అందుకున్న సూపరింటెండెంట్, ఇతర వైద్య అధికారులు 10 రోజుల్లోగా విచారణాధికారి ముందు హాజరు కావాల్సి ఉంటుంది. తమపై వచ్చిన ఆరోపణలకు సంబంధించి పూర్తిస్థాయి లిఖితపూర్వక వివరణ ఇవ్వాల్సి ఉంటుందని ప్రభుత్వం ఆదేశించింది. ఆడిట్ నివేదికలను పట్టించుకోకపోవడం, రోగులకు సరైన సేవలు అందించడంలో విఫలం కావడం, ఆస్పత్రి వాహనాల దుర్వినియోగం వంటి అంశాలు ఈ విచారణలో ప్రధానంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. నిర్ణీత గడువులోగా సరైన సమాధానం ఇవ్వని పక్షంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై శాఖాపరమైన కఠిన చర్యలతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోందని అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.




# అప్పన్నను దర్శించుకున్న ఐపీఎస్ అధికారి హరేంద్ర కుమార్

**సింహాచలం, (నినాదం):** ప్రముఖ పుణ్యక్షేత్రం సింహాచలంలో వేంచేసి యున్న శ్రీశ్రీశ్రీ వరాహ లక్ష్మీ నరసింహ స్వామి వారిని మణిపూర్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ ఐపీఎస్ అధికారి హరేంద్ర కుమార్ నేడు దర్శించుకున్నారు. ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా స్వామివారి సన్నిధికి విచ్చేసిన ఆయనకు ఆలయ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఆలయానికి చేరుకున్న హరేంద్ర కుమార్ ను సింహాచల దేవస్థానం పర్యవేక్షణ అధికారి బి.సత్య శ్రీనివాస్ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం ఆయన ఆలయ సంప్రదాయం ప్రకారం స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తుల కోర్కెలు తీర్చే 'శక్తి స్వరూపం'గా వెలుగొందే కప్ప స్తంభాన్ని హరేంద్ర కుమార్ భక్తిశ్రద్ధలతో ఆలింగనం చేసుకున్నారు. గర్భాలయంలో కొలువై ఉన్న వరాహ లక్ష్మీ నరసింహ స్వామివారి దివ్య మంగళ స్వరూపాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనం అనంతరం ఆలయ మండపంలో అర్చక స్వాములు, వేద పండితులు హరేంద్ర కుమార్ కి వేద మంత్రోచ్చారణలతో ఆశీర్వచనం అందజేశారు. సింహగిరి అప్పన్న కృపాకటాక్షాలు వారికి ఎల్లవేళలా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పర్యవేక్షణ అధికారి సత్య శ్రీనివాస్ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి ప్రసాదాలను వారికి అందజేసి గౌరవించారు. "సింహాచల పుణ్యక్షేత్రం అత్యంత శక్తి వంతమైనదని, స్వామి వారి దర్శనం తనకు ఎనలేని మానసిక ప్రశాంతతను ఇచ్చిందని" ఈ సందర్భంగా హరేంద్ర కుమార్ తన భక్తి భావాన్ని వ్యక్తపరిచారు.



# గొప్పగా చదివి సమాజానికి మంచిని పంచండి

## ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు

**రాయదుర్గం, (నినాదం):** ఆడపిల్లలు చదువుకుంటే ఆ కుటుంబంతో పాటు ప్రాంతం కూడా బాగుపడుతుందని ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. రాయదుర్గం పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థినులకు శుక్రవారం ఆయన సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి ఎమ్మెల్యే మాట్లాడుతూ.. చదువు ద్వారానే సంపదతో పాటు సమాజంలో, కుటుంబంలో గౌరవం, శక్తి లభిస్తాయన్నారు. చదువుకునే దశలో చదువే ప్రపంచంగా బతకగలిగితే మీ లక్ష్యాలను అవలీలగా సాధించే శక్తి మీకు వస్తుందని తెలియజేశారు. ముఖ్యంగా బాలికల విద్య సమాజానికి చాలా అవసరం అన్నారు. 2014-19 మధ్యన తాను చదువుల ఒడి పేరుతో అర్థాంతరంగా పాఠశాలను వదిలేసిన బాలికలను తిరిగి పాఠశాలలో చేర్పించి ప్రోత్సహించడం జరిగిందని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదిన సందర్భంగా 75 మంది తల్లి తండ్రి లేని అనాథ బాలికలను చదివిస్తానని ప్రకటించానన్నారు. స్థానిక పాఠశాలలో ఎవరైనా అలాంటి పిల్లలు ఉంటే గుర్తించి తన దృష్టికి తీసుకువస్తే.. వారి చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా పూర్తి బాధ్యత తాను తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. గత తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో మంజూరై, నిరుపయోగంగా ఉన్న 40 సైకిళ్లను నేడు పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. బాలికలు పాఠశాలకు రావడానికి అనువుగా సైకిళ్లను టిడిపి ప్రభుత్వం పంపిణీ చేసిందన్నారు. తర్వాత వచ్చిన జగన్ ప్రభుత్వం వాటిని మరుగున పడేసిందని ఆందోళన వ్యక్తపరిచారు. దాంతో ఐదేళ్లపాటు మూలన పడ్డ సైకిళ్ళకు మరమ్మతులు చేయించి కూటమి ప్రభుత్వం ఆధ్వర్యంలో బాలికలకు పంపిణీ చేస్తున్నామని వివరించారు. బాలికల్లో డ్రాప్ అవుట్స్ తగ్గించడానికి ఇవి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంట్లో పని ఒత్తిడి కారణంగా తల్లిదండ్రులు కూడా పాఠశాలకు ఎందుకు పోతావులే..! అంత దూరం అని వారిని నిరుస్తాహ పరిచే వాతావరణము ఉంటుందన్నారు. అట్లాంటి పిల్లలకు సైకిల్ ఉంటే వాళ్ళు నేరుగా స్కూలుకు ఆ సైకిల్ పైన వచ్చి వెళ్లే దానికి అవకాశం ఉంటుందన్నారు. ఇది బాలికల విద్యకు ఎంతగానో ఉపయోగపడే మంచి కార్యక్రమం అన్నారు. విద్యతో పాటు ఉద్యోగాల్లోనూ మంచి ఫలితాలు రాబట్టాలన్న బాలికల చదువుకు చాలా ప్రాధాన్యత ఉందన్నారు. కక్షలు, కార్పన్యాలకు దూరంగా ప్రశాంతమైన జీవన విధానాన్ని విద్యార్థి దశ నుండే అలవర్చుకోవాలని సూచించారు. అందరూ బాగుండాలని కోరుకోవడం మంచి సమాజ నిర్మాణానికి దోహదపడుతుందనీ కాలవ హితోపదేశం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు బండి కృష్ణ మూర్తి, కరెన్న, కార్పొరేషన్ డైరెక్టర్ పోరాళ్ల పురుషోత్తం,అగ్రహారం కిరణ్, కెడిమి తిప్పేస్వామి,పైతోట రామంజి,హెచ్. ఆనంద్, వై.వెంకటేశులు, ఆటో వెంకటేశులు,బండి భారతి, బంగి శంకర్,కొండాపురం శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ఏరకంగా తప్పు జరిగిందో చంద్రబాబు చెప్పాలి

## సజ్జల సంచలన డిమాండ్

**అమరావతి, (నినాదం):** తిరుమల లడ్డూ నెయ్యి ఘటనలో ఏ రకంగా తప్పు జరిగిందో సీఎం చంద్రబాబు నాయుడు చెప్పాలని వైసీపీ సీనియర్ నేత సజ్జల రామకృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. శ్రీవారి లడ్డూలో జంతువుల అవశేషాలు కలవలేదని కోర్టుకు సిట్ నివేదిక సమర్పించిన నేపథ్యంలో కూటమి ప్రభుత్వంపై ఆయన మండిపడ్డారు. తమపై చంద్రబాబు దుష్ప్రచారం చేశారని, అందుకే ఆధారాలు చూపించకలేకపోయారని విమర్శించారు. 2014-19 చంద్రబాబు హయాంలో ఉన్న హర్ష్ డెయిరీ ఆ తర్వాత భోలే బాబా డెయిరీగా మారిందని సజ్జల తెలిపారు.

**వైవీ కోర్టుకు వెళ్లారు..**

శ్రీవారి లడ్డూలో జంతువుల కొవ్వు కలిసిందని చంద్రబాబు చేసిన ఆరోపణలపై అప్పటి టీటీడీ మాజీ ఛైర్మన్ వైవీ సుబ్బారెడ్డి కోర్టును ఆశ్రయించారని సజ్జల చెప్పారు. రెండు జాతీయ ల్యాబ్ రిపోర్టులో చంద్రబాబు చేసిన ఆరోపణలు అబద్ధమని తేల్చాయిన సజ్జల ఎద్దేవా చేశారు. వైసీపీ అధినేత జగన్ తో పాటు పార్టీ నాయకులను నిందించడంపైనే తాము ప్రశ్నించామన్నారు. భక్తుల మనోభావాలు దెబ్బతీసి చంద్రబాబు పాపం చేశారని ఆరోపించారు. టీడీపీ అసత్య ప్రచారాలను తిప్పి కొట్టేందుకే తమ పార్టీ నేతలు మాట్లాడుతున్నారని తెలిపారు. తప్పు చేసి ఒప్పుకునే విచక్షణ చంద్రబాబు లేదని విమర్శించారు. సిట్ నివేదిక కోర్టుకు ఇచ్చిన తర్వాత కూడా టీడీపీ నేతలు కల్తీ జరిగిందనే విష ప్రచారాన్ని మళ్లీ కొనసాగిస్తున్నారని సజ్జల మండిపడ్డారు.



# క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా.. మంత్రి మండిపల్లి అడుగులు

**అమరావతి, (నినాదం):** ఏపీ రాష్ట్రంలో క్రీడా రంగాన్ని బలోపేతం చేసే దిశగా క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కీలక అడుగులు వేశారు. దిల్లో పర్యటనలో భాగంగా ఆయన ఖేలో ఇండియా డిప్యూటీ డైరెక్టర్ జనరల్ మయాంక్ శ్రీవాస్తవతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో క్రీడల అభివృద్ధికి అవసరమైన ఖేలో ఇండియా, స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా మద్దతును మంత్రి కోరారు. ముఖ్యంగా మహిళా క్రీడాకారిణులను ప్రోత్సహించేందుకు 'అస్మిత' పథకం అమలుపై లోతుగా చర్చించారు. ప్రతి జిల్లాలో మహిళల కోసం ప్రత్యేకంగా అథ్లెటిక్స్ పోటీలను నిర్వహించాలని ప్రతిపాదించారు. తద్వారా క్రీడల పట్ల తనకున్న అంకితభావాన్ని చాటుకున్నారు. యువతలో ఫిట్‌నెస్ పట్ల అవగాహన పెంచేందుకు ప్రతి ఆదివారం 'సండే ఆన్ సైకిల్' పేరుతో ఫిట్‌నెస్ కార్నివాల్స్ నిర్వహించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మంత్రి ఈ సందర్భంగా వెల్లడించారు. రాష్ట్రవ్యాప్తంగా క్రీడా మౌలిక సదుపాయాల కల్పనతో పాటు కోచ్‌ల సంఖ్యను పెంచడం, క్రీడా బడ్జెట్‌ను గణనీయంగా పెంచడంపై కేంద్ర అధికారులతో మంత్రి చర్చలు జరిపారు. జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు ఎస్ఏఐ నిధులతో క్రమం తప్పకుండా పోటీలు నిర్వహించాలని కోరారు. మంత్రి ప్రతిపాదనలపై సానుకూలంగా స్పందించిన మయాంక్ శ్రీవాస్తవ, ఆంధ్రప్రదేశ్‌లో క్రీడల అభివృద్ధికి కేంద్రం తరఫున పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. త్వరలోనే ఎస్ఏఐ ఉన్నతాధికారుల బృందం ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించి క్షేత్రస్థాయిలో పరిస్థితులను సమీక్షిస్తుందని స్పష్టం చేశారు. ఈ పర్యటన ద్వారా రాష్ట్రం క్రీడా విప్లవానికి నాంది పలుకుతుందని పేర్కొన్నారు. యువత ఆరోగ్యం, ఫిట్‌నెస్‌పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తుందని మంత్రి రాంప్రసాద్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు.



# గీతం భూముల క్రమబద్ధీకరణకు జీవీఎంసీ ఆమోదం

**విశాఖపట్నం, (నినాదం):** గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ కౌన్సిల్ సమావేశం గీతం భూముల క్రమబద్ధీకరణ అంశంపై తీవ్ర ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎటువంటి చర్చ లేకుండానే మేయర్ పీలా శ్రీనివాసరావు అజెండాలోని 15 అంశాలను ఆమోదించడం వివాదానికి దారితీసింది. ముఖ్యంగా గీతం యూనివర్సిటీకి చెందిన సుమారు 54.79 ఎకరాల భూమిని క్రమబద్ధీకరించే ప్రతిపాదనను వైసీపీ, కమ్యూనిస్టు పార్టీల సభ్యులు తీవ్రంగా వ్యతిరేకించారు. సమావేశం ప్రారంభానికి ముందే విపక్ష సభ్యులు నల్ల కండువాలు ధరించి నిరసన చేపట్టగా, సంతాప తీర్మానం తర్వాత దీనిపై చర్చిద్దామని మేయర్ సూచించారు. అయితే ప్రభుత్వం విలువైన భూములను ప్రైవేట్ సంస్థలకు కట్టబెడుతోందని ఆరోపిస్తూ వైసీపీ కార్పొరేటర్లు పోడియంను చుట్టుముట్టి ధర్నాకు దిగారు. ఈ క్రమంలో అధికార కూటమి, వైసీపీ సభ్యుల మధ్య తీవ్ర తోపులాట చోటుచేసుకోవడంతో కౌన్సిల్ హాల్ ఒక్కసారిగా రణరంగంగా మారింది. మేయర్ తీరుకు వ్యతిరేకంగా విపక్ష నేతలు నినాదాలు చేయగా, సభలో గందరగోళం నెలకొంది. నిరసనల మధ్యే అజెండాలోని కీలక అంశాలను ఆమోదించినట్లు ప్రకటించిన మేయర్ పీలా శ్రీనివాసరావు, అనంతరం అక్కడి నుంచి వెనుతిరిగారు. సుమారు రూ. 5,000 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని తక్కువ ధరకే క్రమబద్ధీకరించడం ప్రజా ఆస్తులను దోచుకోవడమేనని మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ తదితర నేతలు విమర్శించారు. భారీ పోలీస్ బందోబస్తు మధ్య జరిగిన ఈ సమావేశం మున్సిపల్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.





# అంకెల గారడీ.. పేదల చావుల హోరు

## సంపన్న భారతాన్ని వెక్కిరిస్తున్న ఆకలి కేకలు!

(ప్రగతి ప్రగల్భాలు.. ఆకలి అట్టడుగులు: కుబేరుల భారతంపై నిరుపేదల రక్తాశ్రువులు!)

***నవ భారతం ఆర్థిక పటంలో అగ్రగామిగా వెలుగులీనుతోందని పాలకులు వల్లెవేస్తున్న గణంకాల వెనుక, అగాధమైన పేదరికపు చీకట్లు ముసురుకున్నాయనేది నిష్ఠుర సత్యం. సుమారు 147 కోట్ల జనాభా కలిగిన ఈ దేశంలో 28 శాతం మంది ప్రజలు నేటికీ కనీస అవసరాల కోసం దైన్యంగా అలమటిస్తుండటం మన ప్రజాస్వామ్య వైఫల్యానికి నిలువుటద్దం. పూర్వం కృష్ణమీనన్ వ్యాఖ్యానించినట్లు, దేశం సంపన్నమైనదే అయినప్పటికీ, వనరుల అసమాన పంపిణీ కారణంగా భారతీయులు నిరుపేదలుగా మిగిలిపోతున్నారు.***

ఎడిటోరియల్

పేదరికం అనేది కేవలం ఒక ఆర్థిక లోపం కాదు; అది మనిషి ప్రాథమిక హక్కులను, ఆత్మాభిమానాన్ని కాలరాస్తూ, లోలోపల నుంచి మనిషిని ఛిద్రం చేసే ఒక భయంకరమైన సామాజిక క్యాన్సర్. ఆత్మగౌరవంతో బతికే దారి లేక, ఆకలి మంటలను ఆర్పలేక గతేడాది లక్షా డెబ్బై వేల మందికి పైగా అభాగ్యులు బలవన్మరణాలకు పాల్పడటం మన దేశ ప్రగతిపై పడుతున్న నెత్తుటి మరక. అందులో నలభై శాతం మరణాలకు కారణం పేదరికమేనని తేలడం మన వ్యవస్థల నిర్లక్ష్యానికి పరాకాష్ఠ.
నేటి భారతదేశంలో నెలకొన్న ఆర్థిక వ్యత్యాసాలు వలసపాలన నాటి దోపిడీని తలపిస్తున్నాయి. దేశ సంపదలో సగానికి పైగా వాటాను కేవలం పది శాతం మంది కుబేరులే కబళించివేస్తుండటం, సామాన్యుడిని మరింత దారిద్ర్యంలోకి నెట్టివేస్తోంది. 2026 అంతర్జాతీయ అసమానతల నివేదిక సాక్షిగా, పేదరికం గణనీయంగా తగ్గిందని చెప్పుకునే పాలకుల వాదనలు కేవలం బూటకమని అర్థమవుతోంది. కార్పొరేట్ శక్తులకు లక్షల కోట్ల రూపాయల రాయితీలను కట్టబెడుతున్న ప్రభుత్వాలు, పేదలకు జీవనాధారమైన సంక్షేమ పథకాలపై కోత విధిస్తూ వారిని మరింత అణచివేస్తున్నాయి. పార్వతీపురం మన్యం జిల్లాలో ఓ దళిత కుటుంబం సామూహికంగా ప్రాణాలు వదలడం, మరణించిన వృద్ధురాలిని చెత్త రిక్షాలో తరలించాల్సిన దుస్థితి తలెత్తడం—మనం ఏ రకమైన నాగరికతలో ఉన్నామోనని ప్రశ్నిస్తున్నాయి. ఇది కేవలం పేదరికం కాదు, మానవత్వం మంటగలిసిన వ్యవస్థాగత హత్యలే.
రూపాయి విలువ చరిత్రలో ఎన్నడూ లేనంతగా కుప్పకూలిపోతుంటే, పాలనా యంత్రాంగం మాత్రం 'మేడిపండు' చందంగా భ్రమలను కల్పిస్తోంది. వ్యవసాయ రంగం తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోవడం, విద్య మరియు వైద్యం వంటి కనీస అవసరాలు కార్పొరేట్ శక్తులకు బానిసలై సామాన్యుడికి అందుబాటులో లేకుండా పోవడం వల్ల మధ్యతరగతి సైతం నిరుపేదలుగా మారుతోంది. ప్రపంచ ఆకలి సూచీలో మన దేశం పాతాళానికి పడిపోతుండటం అభివృద్ధి నినాదాల వెనుక ఉన్న డొల్లతనాన్ని ఎండగడుతోంది. ఫోర్బ్స్ జాబితాలో బిలియనీర్ల సంఖ్య పెరగడం దేశాభివృద్ధికి సంకేతం కాదు, అది సంపద కేంద్రీకరణకు నిదర్శనం. అమర్త్యసేన్ పేర్కొన్నట్లుగా, సంపద సృష్టించడం గొప్ప కాదు, దానిని న్యాయబద్ధంగా పంపిణీ చేయడంలోనే సామాజిక న్యాయం దాగి ఉంది.
ఈ వ్యవస్థాగత వైఫల్యం కేవలం గణాంకాలకే పరిమితం కాలేదు. అభివృద్ధి అనే రథం కేవలం సంపన్నుల మేడల ముందు మాత్రమే ఆగుతోంది. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయం కునారిల్లి, రైతులు కౌలు రైతులుగా, కౌలు రైతులు కూలీలుగా మారుతున్న క్రమంలో వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి హామీ పథకానికి నిధుల కోత విధించడం ద్వారా గ్రామీణ జీవనోపాధిని దెబ్బతీస్తూనే, మరోవైపు విదేశీ పెట్టుబడుల గురించి గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదం. సామాన్యుడి పన్నులతో సేకరించిన నిధులను బడా వ్యాపారవేత్తల అప్పుల మాఫీకి వాడటం ఏ రకమైన ఆర్థిక నీతి? ఇది పేదవాడి కంచంలోని మెతుకును దొంగలించి, కుబేరుల తివాచీలకు రంగులు వేయడమే.
ఇటువంటి క్లిష్ట సమయంలోనూ కేరళ వంటి రాష్ట్రాలు పేదరిక నిర్మూలనలో ముందడుగు వేయడం చూస్తుంటే, మార్పు సాధ్యమేననిపిస్తుంది. కానీ, అందుకు పాలకుల్లో కావలసింది చిత్తశుద్ధితో కూడిన సంకల్పం. రాయప్రోలు సుబ్బారావు గారు కలలు గన్నట్లు, ఆకలితో అలమటించే కడుపులకు గరిటెడు గంజి, మానాన్ని కాపాడే గుడ్డ లభించే రోజులను వెతకాల్సిన బాధ్యత పాలకులపై ఉంది. అభివృద్ధి ఫలాలు కొద్దిమంది ఇళ్లలోనే కాకుండా, అట్టడుగు వర్గాల ముంగిటకు చేరాలి. కేవలం అంకెలు, రంగుల ప్రకటనలు పేదవాడి ఆకలిని తీర్చలేవు. దేశ సంపద సార్వజనీనం కావాలి, అప్పుడే భారత్ పేదరికం అనే భూతం నుంచి విముక్తి పొందుతుంది. ఇందుకు కావలసింది నినాదాలు కాదు, నిర్మాణాత్మకమైన మార్పు మరియు నిస్వార్థమైన పాలన. అప్పుడు మాత్రమే 'సంపన్న భారతం' అనే మాటకు నిజమైన సార్థకత చేకూరుతుంది.

వెంక గారి
భూమయ్య
సీనియర్ జర్నలిస్ట్
విశ్లేషణ
9848559863



# హార్వర్డ్ వర్సిటీలో సీఎం రేవంత్ శిక్షణ

## వారం రోజుల సర్టిఫికెట్ కోర్సు పూర్తి

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలో ప్రతిష్ఠాత్మక హార్వర్డ్ యూనివర్సిటీలోని కెన్నెడీ స్కూల్ ఆఫ్ గవర్నమెంట్‌లో ఎగ్జిక్యూటివ్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. లీడర్ షిప్ అనే కోర్సును పూర్తిచేసి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని పొందారు. జనవరి 25న ఈ కోర్సు ప్రారంభమవగా జనవరి 30 వరకు అంటే వారం రోజుల పాటు నిర్వహించారు. ఈ కోర్సులో సీఎం రేవంత్‌తో పాటు 62 మంది కోహోర్ట్ విద్యార్థులు కూడా పాల్గొన్నారు. దాదాపు 20కి పైగా దేశాల నుంచి ప్రతినిధులు




ఇందులో భాగస్వాములయ్యారు. అమెరికాలోని కేంబ్రిడ్జ్‌లో మైనస్ 24 డిగ్రీల తీవ్ర చలిలోనూ రేవంత్ రెడ్డి ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు తరగతులకు హాజరయ్యారు. కేస్ స్టడీలు, గ్రూప్ డిస్కషన్లు, కన్సల్టేటివ్ వర్క్‌లతో కూడిన ఇంటెన్సివ్ ప్రోగ్రామ్‌లో భాగంగా అధికారం, నాయకత్వం, సంఘర్షణలు, అనిశ్చితి వంటి అంశాలపై శిక్షణ పొందారు. ప్రోగ్రామ్ ముగిసిన సందర్భంగా హార్వర్డ్ అధ్యాపకులు రేవంత్ రెడ్డితో పాటు మిగిలిన 62 మంది విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. అయితే భారతదేశ చరిత్రలో అధికారంలో ఉండగానే హార్వర్డ్ నుంచి ఈ రకమైన సర్టిఫికెట్ పొందిన తొలి ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి రికార్డ్ సృష్టించారు.

# 'ప్రజా గాయకుడు' గద్దర్

## జనవరి 31 గద్దర్ 78వ జయంతి సందర్భంగా...

**గద్దర్ అనే మారుపేరుతో ప్రాచుర్యం పొందిన 'గుమ్మడి విఠల్ రావు' అనే ఒక సామాన్యమైన మానవుడు మెదక్ జిల్లా తూప్రాన్ గ్రామంలోని అంటరాని దళిత కుటుంబంలో గుమ్మడి లచ్చుమమ్మ, గుమ్మడి శేషయ్య అనే దంపతులకు 1948, జనవరి 31 నాడు జన్మించారు. విఠల్ ఆరోయేట వచ్చే వరకు మట్టి వాసనలు గుబాళించే పల్లె పదాలు మరియు జానపద పాటలు బాగా పాడే తల్లి లచ్చుమమ్మని చూసి జానపద బాణీలను బాగా అనుకరించారు. అంబేద్కర్ ప్రబోధించిన ఆత్మ గౌరవ, సామాజిక మరియు న్యాయ పోరాటాలతో తండ్రి శేషయ్య తీవ్రంగా ప్రభావితులైన తీరు విఠల్ ని ఎంతగానో ఆకర్షింపజేసింది.**



విఠల్ పాఠశాల జీవితం 'బతుకే ఒక పోరాటం' అనే విధంగా సాగింది. తూప్రాన్ తాలుకాలో హెచ్.ఎస్.సి పాసైన తొలి దళిత విద్యార్థిగా విఠల్ పేరు పొందారు. తర్వాత సైఫాబాద్ లోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో పి.యు.సి ( ఎం.పి.సి) లో 77 శాతం మార్కులతో డిస్టింక్షన్ ని సాధించారు. 1968 లో ఉస్మానియా ఇంజినీరింగ్ కాలేజ్ లో సీటు సాధించి సరికొత్త చరిత్రని సృష్టించారు . అయితే ఆర్థికపరమైన సమస్యల కారణంగా ఆయన ఆ ఇంజనీరింగ్ కోర్స్ ని మధ్యలోనే వదిలేసి ప్రభుత్వ క్షేత్ర ప్రచార శాఖలో కుటుంబ నియంత్రణ బుర్రకథలు చెప్పారు. అలా ప్రభుత్వం 75 రూపాయలు ఇస్తే బుర్రకథ దళ సభ్యులందరూ సమానంగా పంచుకునేవారు.

వందలాది సార్లు చెప్పిన అంబేద్కర్ బుర్రకథ మరియు అల్లూరి సీతా రామరాజు బుర్రకథలు ఆయన భావాలకు దారి చూపాయి. ఈ క్రమంలోనే విఠల్ కి 'ఆర్ట్స్ లవర్స్' అనే ప్రగతిశీల సాంస్కృతిక సంస్థ వ్యవస్థాపకులు బి.నరసింగరావు కళా సాన్నిహిత్యం లభించడంతో ఆయన 1970 లో ఆ ఆర్ట్ లవర్స్ సంస్థలో చేరారు. ఆ ఆర్ట్ లవర్స్ లో ఒక సందర్భంలో వచ్చిన కళ ఎవరి కోసం ? అనే చర్చ ఫలితంగా 'కళ ప్రజల కోసం' అనే అంతిమ సమాధానం విఠల్ ని ఎంతగానో ప్రభావితం చేసింది. 'ప్రజలను జాగృతం చేసే కళకు అంకితమవ్వాలి' అని నిర్దేశించుకున్న విఠల్ తన పాటల బాణీలను ప్రజల కోసం రూపొందించాడు. క్రమంగా గుమ్మడి విఠల్ 'గద్దర్'గా పరిణామం చెందారు.

నక్సల్బరీ, శ్రీకాకుళ పోరాటాలు నిర్వహిస్తున్న సమసమాజ పోరాటాలు, ఉస్మానియా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న అభ్యుదయ ఉద్యమాలు, ప్రత్యేక తెలంగాణ ఉద్యమ చైతన్యం, చైనాలో జరుగుతున్న సాంస్కృతిక విప్లవం చైతన్యం, జాతీయంగాను, అంతర్జాతీయంగాను సోషలిస్ట్ శిబిరాలు ఏర్పడడం మొదలైన సంఘటనలు అన్ని గద్దర్ ని విప్లవోద్యమం వైపు పయనింపజేయడానికి దోహదపడ్డాయి. నక్సల్బరీ, శ్రీకాకుళం పోరాటాలు లవర్స్ సంస్థని క్రమంగా 'జననాట్యమండలి'గా రూపొందించాయి. అలా జననాట్యమండలి వెలుగులో గద్దర్ అంబేద్కరిజం నుండి క్రమంగా 'మార్క్సిజం–లెనినిజం– మావో ఆలోచనా విధానం' దిశగా పరివర్తన చెందారు. అలా గద్దర్ 1973 నుండి పాటలు రాస్తూ జననాట్యమండలికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.
గద్దర్ 1975 లో సికింద్రాబాద్ లోని వెస్ట్ మారేడుపల్లిలో గల కెనరా బ్యాంక్ లో ఉద్యోగంలో చేరి 1992 లో అప్పటి పీపుల్స్ వార్ పార్టీ నిర్ణయం మేరకు ఆ ఉద్యోగానికి రాజీనామా చేసి పూర్తికాలపు జననాట్యమండలి సభ్యుడిగా కొనసాగారు. 1985–89 వరకు పూర్తిగా ఆట– పాట– మాట బంద్ కావడంతో జననాట్యమండలి బహిరంగంగా పనిచేయని విషమ పరిస్థితులు తలెత్తడంతో గద్దర్ అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. 1990, ఫిబ్రవరి 18 వ తేదీన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంతో గద్దర్ తిరిగి బహిరంగ జీవితంలోకి ప్రవేశించారు.

1995 లో పీపుల్స్ వార్ పార్టీ గద్దర్ ని పార్టీ నుండి బహిష్కరించింది. కాని తర్వాతి క్రమంలోపార్టీ ముందుకు పోవడంలో గొప్ప పాత్ర వహించి అవగాహనను సవరించుకొని తాను ఆలోచనా విధానాన్ని మార్చుకున్నానని ఆయన పేర్కొనడంతో పీపుల్స్ వార్ పార్టీ ఆయనను తిరిగి పార్టీలోకి చేర్చుకోవడం గమనార్హం.

1995 లో ప్రత్యేక తెలంగాణ ఉద్యమం ఊపందుకోవడంతో గద్దర్ తెలంగాణ రాష్ట్ర సాధన ఆవశ్యకతను తెలియజేస్తూ పాలకుల దోపిడీ, దౌర్జన్యాలను, అణచివేతలు మరియు తెలంగాణ వనరులు మొదలైన వాటి గురించి పాటలు రాసి పాడారు. అన్ని మార్క్సిస్ట్ – లెనినిస్ట్ పార్టీలు తెలంగాణను వ్యతిరేకించినప్పుడు ఒకే ఒక్క పీపుల్స్ వారి పార్టీ తెలంగాణను సమర్థించినప్పుడు ఆయన ఆ పీపుల్స్ వార్ పార్టీ వాయిస్ ద్వారా ప్రత్యేక తెలంగాణ తెలంగాణ ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లారు.

మృతదేహాల స్వాధీన కమిటీ కన్వీనర్ గద్దర్ బాధ్యతలు నిర్వహిస్తున్న క్రమంలో ఒక దశలో 'పాడెపై పడుకొని మృతదేహాలను అప్పగించే దాకా కదిలేది లేదు' అని పేర్కొనడం గమనార్హం. 'ఎన్ కౌంటర్ లు అన్నీ రాజకీయ హత్య'లే అనే స్థాయికి గద్దర్ నినాదాన్ని ముందుకు తీసుకెళ్లారు. అమరవీరుల బంధుమిత్రుల కమిటీ లేని కాలంలో గద్దర్ అమరవీరుల కుటుంబాలకు వెన్నుదన్నుగా నిలిచారు. న్యాయవాదులు కోర్టులలో పోరాటం చేస్తే గద్దర్ బూటకపు ఎన్ కౌంటర్ లకు వ్యతిరేకంగా ఉద్యమించి విజయం సాధించారు.

1997,ఏప్రిల్ 6 వ తేదీ నాడు అగంతకులు గద్దర్ పై కాల్పులు జరపడంతో ఆయన తృటిలో తప్పించుకొని మృత్యువుని జయించి తనపై జరిగిన దాడికి ఏమాత్రం వెనుకంజ వేయకుండా విప్లవోద్యమంలో మరింతగా మమేకమై ముందుకు సాగారు. 1998 లో అఖిల భారత విప్లవ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన కార్యదర్శిగా గద్దర్ ఎన్నుకోబడ్డారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, నక్సలైట్ పార్టీల మధ్య జరిగిన శాంతి చర్చలలో గద్దర్ తనవంతు పాత్రని నిర్వహించారు. 2004 చివరి నుండి గద్దర్ తెలంగాణ సాంస్కృతిక ఉద్యమంలో మమేకమై 'ధూమ్ ధామ్'కి గైడెన్స్ అందించారు. 2007 లో గద్దర్ గౌరవ అధ్యక్షులుగా 'తెలంగాణ సాంస్కృతిక సమాఖ్య' ఆవిర్భవించింది. 2007, ఫిబ్రవరి 2 నాడు గద్దర్ హైదరాబాద్ లోని అసెంబ్లీ అమరవీరుల స్మారక స్థూపం నుండి 'శాంతియాత్ర'ని ప్రారంభించి రాజకీయ నాయకుల శాంతి యాత్రల కన్నా భిన్నంగా అన్ని వర్గాల ప్రజలను ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఒకే వేదిక మీదికి తీసుకురావడంలో ఆయన సఫలీకృతం అయ్యారు.

కుల పోరాటం వర్గ పోరాటంలో భాగం అని విశ్వసించి మార్క్సిస్ట్–లెనినిస్ట్– మావో సిద్ధాంతాల తాత్విక దృక్కోణాలతో పురోగమించిన గద్దర్ తాను చైర్మన్ గాను 2010, అక్టోబర్ 9 నాడు హైదరాబాద్ లో 'తెలంగాణ ప్రజా ఫ్రంట్' ఆవిర్భవించింది. ఆ తెలంగాణ ప్రజా ఫ్రంట్ ఆవిర్భావం నాడే 'ఉద్యమాలు కాదు. ఎన్నికలు కూడా ఉండాలి' అని పేర్కొంటూ ఒక విప్లవ పార్టీ ఫ్రంట్ ని చీల్చాలి అని కుట్ర చేసినను గద్దర్ వాటన్నింటినీ సమర్థవంతంగా ఎదుర్కొని ముందుకు సాగారు. 'ఉద్యమాల ద్వారానే తెలంగాణ వస్తుంది' అనే గీటురాయికి ఆయన నాయకత్వం వహించి మొత్తం నక్సలైట్ ఉద్యమంలో తిరిగిన దానికంటే ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కొన్ని లక్షల కిలోమీటర్లు తిరిగి ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యవంతులను చేశారు.

ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించాక గద్దర్ సామాజిక తెలంగాణ సాధన కోసం ఉద్యమించారు. కాలక్రమంలో ఆయన ప్రజాస్వామ్య బాటలో అడుగులు వేసి ఓటు హక్కుని నమోదు చేసుకున్నారు. ఆయన రాజకీయ పార్టీ స్థాపనలో భాగంగా రిజిస్ట్రేషన్ కోసం ఎన్నికల కమీషన్ కి దరఖాస్తుని సమర్పించారు. తదనాంతర కాలంలో ఆయన ఆరోగ్య సమస్యలతో ఆసుపత్రిలో చేరి 2023 ఆగస్టు 6 నాడు అమరుడు కావడం విషాదకరం. ఆయన మరణం సాహిత్య, సాంస్కృతిక రంగాలకు మరియు పీడిత ప్రజానీకానికి తీరని లోటుని కలిగిస్తూనే ఉంది. నేడు గద్దర్ భౌతికంగా లేకున్ననూ ఆయన తన పాటల ద్వారా ప్రతినిత్యం పల్లవిస్తూనే ఉన్నారు. 'బతుకే ఒక పోరాటం' అని నినదించి సమసమాజ స్థాపన కోసం అనునిత్యం ఉద్యమించిన గద్దర్ అశేష జనం గుండె చప్పుళ్లలో ప్రతిధ్వనిస్తూ 'సమసమాజ స్వాప్నిక వేగుచుక్క'గా తరతరాలు ప్రభవిస్తూనే ఉంటారు.

- జె.జె.సి.పి. బాబూరావు
రీసెర్చ్ స్కాలర్
సెల్: 94933 19690



# కేంద్ర ఆర్థిక మంత్రిగా దేశంలో నిర్మలా సీతారామన్ ఓ చరిత్ర

## బిజెపి కార్యక్రమంలో ఎంపి పాకా సత్యనారాయణ

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం దేశ చరిత్రలో రికార్డు కానుందని బీజేపీ రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ వ్యాఖ్యానించారు. ఆమె అనుభవాన్ని, ఒకే ప్రభుత్వం పట్ల ప్రజలకున్న నమ్మకాన్ని తెలియజేస్తోందని పేర్కొన్నారు. ఈ బడ్జెట్ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు ప్రజల ఆశలకు అనుగుణంగా ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారని చెప్పుకొచ్చారు. విజయవాడలో బీజేపీ వారధి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి పాకా సత్యనారాయణ హాజరై మాట్లాడారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడం కోసం బీజేపీ ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టిందని వెల్లడించారు. ప్రజల సమస్యలను వివిధ ప్రభుత్వ శాఖల దృష్టికి తీసుకెళ్లి, వాటికి త్వరితగతిన పరిష్కరించేలా ఈ కార్యక్రమం చేపట్టామని వివరించారు. ప్రతి శుక్రవారం ఒక ప్రజా ప్రతినిధి ఆధ్వర్యంలో రాష్ట్ర పార్టీ కార్యాలయంలో ఈ సమావేశం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఆంధ ప్రదేశ్‌లో ప్రధానంగా నాలుగు ప్రాంతాల్లో ఈ 'వారధి' కార్యక్రమం ఏర్పాటు చేశామని తెలపారు. ప్రజలు తమకు ఉన్న ఇబ్బందులను, సమస్యలను ఈ వేదిక ద్వారా తెలియజేసి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం, ప్రజల మధ్య ఒక 'వారధి'లా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని పాకా సత్యనారాయణ






పేర్కొన్నారు.ఈ బడ్జెట్‌తో దేశ వృద్ధి రేటు గణనీయంగా పెరుగుతుందని వెల్లడించారు. ద్రవ్యోల్బణం తగ్గుముఖం పడుతుందని అంచనా వేస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్ రంగంలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానానికి చేరుకునే అవకాశం ఉందని వివరించారు. 2014లో 11వ స్థానంలో ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ, నేడు నాల్గోస్థానానికి చేరుకోవడం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పదేళ్ల అద్భుత పరిపాలనకు నిదర్శనమని ఉద్ఘాటించారు. 2014లో రూ. 14.30 లక్షల కోట్లుగా ఉన్న బ్జడెట్, నేడు రూ. 50.40 లక్షల కోట్లకు చేరుకుందని చెప్పుకొచ్చారు. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడమే కాకుండా, ప్రపంచ యుద్ధాల ప్రభావం భారత్‌పై పడకుండా ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించిందని తెలిపారు. రష్యా నుంచి చమురు దిగుమతులు, యూరోపియన్ యూనియన్‌తో కుదుర్చుకున్న ఒప్పందాలు భారతదేశ పరపతిని పెంచాయని తెలిపారు. భారత్ ఎదిగితే ప్రపంచం ఎదుగుతుందని యూరోపియన్ యూనియన్ అధ్యక్షులు చెప్పడం విశేషమని పేర్కొన్నారు. ఏపీ ప్రయోజనాల దృష్ట్యా ఈ బడ్జెట్‌లో కీలక అంశాలు ప్రస్తావనకు వచ్చాయని తెలిపారు. పోలవరం నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వమే పూర్తిగా తీసుకోవడంతో పనులు వేగవంతం కానున్నాయని చెప్పుకొచ్చారు. జగన్ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో రాష్టాన్ని నాశనం చేశారని ధ్వజమెత్తారు. అమరావతిని చట్టబద్ధమైన ఏకైక రాజధానిగా అభివృద్ధి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్యాకేజీలు, నాబార్డ్ వంటి సంస్థల నుంచి ఆర్థిక సహాయం అందనుందని వెల్లడించారు. ప్రపంచ ఆక్వా ఎగుమతుల్లో భారత్ వాటా 76 శాతం కాగా, అందులో 60శాతం కేవలం ఆంధ్రప్రదేశ్ నుంచే జరుగుతోందని వివరించారు. ఈ రంగానికి బ్జడెట్‌లో తగిన ప్రాధాన్యత లభించిందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ , మంత్రి నారా లోకేశ్ ప్రయత్నాల వల్ల ప్రపంచ వాణిజ్య సంస్థలకు ఆంధ ప్రదేశ్‌పై నమ్మకం పెరిగి, భారీగా పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని వెల్లడించారు. మొత్తంగా, ఈ బడ్జెట్ అటు దేశ భద్రతకు, ఇటు వ్యవసాయ, పారిశ్రామిక రంగాల అభివృద్ధికి పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు.

# ఆర్థికమంత్రిగా నిర్మలమ్మ రికార్డు

## వరుసగా తొమ్మిదోసారి బడ్జెట్ సమర్పణ

## అత్యధికసార్లు ప్రవేశ పెట్టిన మహిళా మంత్రిగా ఘనత

నిర్మలా సీతారామన్ ఆర్థికమంత్రిగా చరిత్ర సృష్టించేందుకు సిద్ధమయ్యారు. ఫిబ్రవరి 1న ఆమె పార్లమెంటులో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ వరుసగా ప్రవేశపెట్టనున్న 9వ బడ్జెట్ ఇది. పార్లమెంటులో 9 సార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన రికార్డు మాజీ మంత్రి పి.చిదంబరం సొంతం. 1996లో అప్పటి ప్రధాని హెచ్‌డీ దేవగౌడ సారథ్యంలో మంత్రి చిదంబరం తొలిసారిగా బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఆ తరువాత 1997లో రెండోసారి, 2004–08 మధ్య కాలంలో వరుసగా ఐదు సార్లు, 2013, 2014ల్లో మరో రెండు సార్లు ఆయన బడ్జెట్ ప్రవేశపెట్టారు. ఇక లోకసేభలో అత్యంత సుదీర్ఘ బడ్జెట్ ప్రసంగం చేసిన మంత్రిగా నిర్మలా సీతారామన్ ఇప్పటికే అరుదైన గుర్తింపును సొంతం చేసుకున్నారు. భారత్‌కు సంబంధించిన తొలి బడ్జెట్‌ను 1860లో అప్పటి ఆర్థిక మంత్రి జేమ్స్ విల్సన్ ప్రవేశపెట్టారు. భారత మండలి సభ్యుడిగా ఆయన ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. 1857 సిపాయి తిరుగుబాటు అనంతరం, భారత ఆర్థిక వ్యవస్థలో సంస్కరణల పేరిట వలసపాలకులు ఈ బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక స్వాతంత్ర్యానంతరం, 1947 నవంబర్ 26న భారత దేశ ఆర్థిక మంత్రి ఆర్‌కే షణ్ముఖం చెట్టి తొలి బడ్జెట్‌ను పార్లమెంటులో ప్రవేశపెట్టారు. అత్యధిక సార్లు బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన రికార్డును మాజీ ప్రధాని మోరార్జీ దేశారు సొంతం చేసుకున్నారు. మొత్తం 10 బడ్జెట్‌లను ఆయన పార్లమెంటు



ముందుకు తెచ్చారు. 1959–64 మధ్యకాలంలో ఆర్థిక మంత్రిగా ఆరు సార్లు, ఆ తరువాత 1967–1969 మధ్య మరో నాలుగు సార్లు ప్రవేశపెట్టారు. ఇక ప్రణబ్ ముఖర్జీ కూడా వివిధ సందర్భాల్లో మొత్తం 8 బడ్జెట్‌లను ప్రవేశపెట్టారు. 1982–84 మధ్యకాలంలో వరుసగా మూడు సార్లు, ఆ తరువాత 2009–12 మధ్య వరుసగా ఐదు సార్లు బడ్జెట్‌ను తీసుకొచ్చారు. ఇక మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ వరుసగా ఐదు సార్లు పీవీ నరసింహారావు ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.ఇప్పుడు తొమ్మిదోసారి నిర్మలమ్మ బడ్జెట్‌తో ముందుకు రానున్నరు. ఈ మూడేళ్లు ఆమె ఆర్థికమంత్రిగా కొనసాగితే రికార్డు సృష్టించడం ఖాయం.

# మానవసంబంధాల్లోని జీవిత సత్యాల్ని వివరించే కథలు
# వరికంకులు

ప్రసిద్ధ కథారచయిత పెమ్మరాజు విజయరామచంద్ర గారు కోనసీమలోని అమలాపురంలో పుట్టి పెరిగారు, వృత్తిరీత్యా భారతీయ స్టేట్ బ్యాంక్లో మేనేజర్గా పదవీ విరమణ చేశారు. అమ్మ ప్రోత్సాహంతో పాఠశాల విద్యార్థిగానే కవితలు రాయడం ప్రారంభించిన ఆయనకు, ప్రముఖ కవుల కవిత్వం ప్రేరణనిచ్చింది. ఉద్యోగ బాధ్యతల తర్వాత, భార్య కృష్ణవేణి ప్రోత్సాహంతో తిరిగి సాహితీ ప్రయాణం మొదలుపెట్టి, ఆంధ్రజ్యోతి, ఈనాడు వంటి పత్రికల్లో సుమారు డెబ్బైకి పైగా కథలు రాశారు, వాటిలో నలభైకి పైగా అచ్చురూపంలో వచ్చి బహుమతులు సాధించాయి. ఆయన తొలి కథా సంపుటి 'విరగని అల' 2024లో విడుదలై ప్రజాదరణ పొందగా, ప్రస్తుతం 'వరి కంకులు' పేరిట ఈ కథా సంపుటిని తీసుకొచ్చారు. దీనిలో పన్నెండు కథలున్నాయి.

"ఆత్మీయత" కథలో మానవ సంబంధాలు మరీ ముఖ్యంగా గ్రామీణ జీవితంలోని వాస్తవికతకూ ఆధునిక నగర జీవితంలోని యాంత్రిక జీవనానికీ మధ్య కనిపించే విభేదాలు, అనుబంధాలు ఎంతో సున్నితంగా, నైపుణ్యంతో కథనీకరించారు. నాగరిక అభివృద్ధి, సౌకర్యాలు కలిగిన పెద్ద ఇంటిలో కృత్రిమమైన మానవ సంబంధాలను కలిగిన కుటుంబాలు ఎదుర్కొంటున్న సామాజిక – సాంస్కృతిక విభిన్నతలు ఈ కథ ద్వారా అర్థమవుతాయి. శ్రీకాంత్ జీవితం ఆధునిక, మహానగర జీవితాన్ని ప్రతిబింబిస్తుంది, ఇది బంధాలను ఎలా ప్రభావితం చేస్తుందో వివరిస్తుంది. వేగవంతమైన జీవితం (Fast Paced Life) శ్రీకాంత్కు అనివార్యమవు తుంది."ఫారిన్ డెలిగేట్స్ తో మీటింగ్, కోట్లలో వ్యవహారం." అతనికి సమయమే డబ్బు. ఈ కారణంగా, కన్నతల్లి ఆబ్దికం కోసం కూడా సమయాన్ని కేటాయించలేకపోవడం, డ్రైవర్లు, మేనేజర్లు, చివరికి కర్తను కూడా పనివాళ్ళలా పంపడం ఆధునిక బిజీ జీవితంలోని శూన్యతను తెలియజేస్తుంది. శ్రీకాంత్ కుటుంబం ఎంత సంపన్నమైనదో, అంత ఏకాంతం (Isolation)గా ఉంది. అతిథులను ఇంట్లో కాకుండా బైట తిప్పమని డ్రైవర్కు చెప్పడం, భార్య తన స్నేహితుల కోసం గదిని కేటాయించడం, కుటుంబ సభ్యులతో కనీసం టిఫిన్ తినడానికి కూడా అందుబాటులో లేకపోవడం ఈ నగర జీవితంలోని ఒంటరితనాన్ని సూచిస్తుంది. శ్రీకాంత్, మాలిని ఇద్దరూ తమ సంస్కృతిని, సంప్రదాయాలను విస్మరించారు. ఆబ్దికం వంటి ముఖ్యమైన కార్యక్రమాన్ని కేటరింగ్ భోజనంతో, ఇంటి బైట, కిరాయి మనిషితో చేయించడం అనేది సంప్రదాయాలకు ఇచ్చే విలువ తగ్గిపోవడాన్ని సూచిస్తుంది. దీన్నే సాంస్కృతిక విస్మరణ (Cultural Neglect) అంటారు. సమకాలీన సమాజంలో కనిపించే భిన్న వైరుధ్యాలను ఈ కథ తెలియజేస్తుంది.

"వరికంకులు" కథ మానవత్వం, ధార్మికత, సామాజిక బాధ్యత అనే ప్రధానాంశాలను చుట్టూ తిరుగుతూ, మారిన కాలంలో పండితుల జీవితాల్లో వచ్చిన కష్టాలను, వాటిని ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన వైఖరిని సున్నితంగా చిత్రీకరిస్తుంది. కథా నేపథ్యం ఒకప్పుడు వైభవంగా వెలిగిన, సంస్కృతీ, సంప్రదాయాలకు ఆలవాలమైన ఒక పండిత కుటుంబపు ఇంటి చుట్టూ ఈ కథ అల్లుకుంది. కథ ప్రారంభంలో శివనాథశాస్త్రి ఇంటి 'అరుగు' గత వైభవాన్ని, ప్రస్తుత నిర్వేదాన్ని కళ్ళ ముందు ఉంచుతుంది. ఈ కథలో 'వరికంకులు' ఒక ముఖ్యమైన ప్రతీక. ఇవి ధాన్యాన్ని, లక్ష్మి ని, కడుపు నింపుకోవడాన్ని సూచిస్తాయి. చివరికి, శివుడు కుమారస్వామిలా (జ్ఞాన స్వరూపుడు), మహాదేవశాస్త్రి శంకరుడిలా (వరాలిచ్చే దైవం) పార్వతమ్మ కళ్ళకు కనిపిస్తారు. దీని ద్వారా ధర్మం, దయ, పరోపకారం అనేవి కేవలం గ్రంథాల్లో కాకుండా, ఆచరణలో ఉంటేనే ఇంటికి, సమాజానికి శ్రేయస్సు కలుగుతుందని చెప్తూ కథ సున్నితంగా ముగుస్తుంది. 'వరికంకులు' కథలో కేవలం మతపరమైన ఆచారాలు మాత్రమే కాకుండా, భారతీయ సంస్కృతికి మూలమైన మానవతా ధర్మం (Humanitarian Dharma), సామాజిక బాధ్యత (Social Responsibility) యొక్క పునరుద్ధరణ స్పష్టంగా కనిపిస్తుంది. కథలో పిల్లవాడు శివుడు పిచ్చుకల నుంచి నేర్చుకున్న పాఠం భారతీయ ధర్మానికి అత్యంత కీలకం."మన కడుపు నిండితే చాలు అనుకోకూడదు. పక్కవాడికి తినడానికి ఉందో లేదో ఆలోచించాలి" అనే లోకహితాన్ని (Welfare of the World) పునరుద్ధరిస్తుంది. ధర్మం అంటే కేవలం పూజలు, పౌరోహిత్యం మాత్రమే కాదు, పక్కవాని ఆకలిని తీర్చడం అనే సత్యాన్ని నెలకొల్పుతుంది. కథ పేదరికంలో ఉన్నవారిని ఆదుకోవడం, పరోపకారం, కరుణ అనే ఉదాత్తమైన మానవతా విలువలను పునరుద్ధరిస్తుంది. కేవలం ఆచారాలకే పరిమితం కాకుండా, కష్టాల్లో ఉన్న తోటి మనుషులను ఆదుకోవడమే నిజమైన భారతీయ ధర్మం అని మహాదేవ శాస్త్రి మార్పు ద్వారా తెలియజేస్తుంది. కథలో అత్యంత ప్రధానమైన ప్రతీక 'అరుగు'.శివనాథశాస్త్రి కాలంలో ఇది 'పండితులు కూర్చుండు మా అరుగు' గా, 'కష్టాల కాలువ దాటించే బల్లకట్టు' గా, 'చిలకలు వాలిన చెట్టులా' ఉండేది. (వైభవానికి ప్రతీక).వర్తమానంలో అది 'వేదం ఘోషించిన అరుగు మీద నిర్వేదం నృత్యం చేస్తున్నట్లుంది', 'ఆకులు రాలిన మోడులా ఎండిపోయింది' (దుస్థితికి ప్రతీక).ఈ ఒక్క ప్రతీక ద్వారానే రచయిత కాలక్రమేణా సంస్కృతి, పండితుల జీవితాల్లో వచ్చిన మార్పును దృశ్యమానం చేయగలిగారు.


'బతికించే జ్ఞాపకాలు' కథ, కుటుంబం అనేది కేవలం రక్త సంబంధాల ద్వారా మాత్రమే ఏర్పడదని, అవగాహన, ప్రేమ, పంచుకున్న అనుభవాలు ద్వారా కూడా ఏర్పడుతుందని బలంగా చెబుతుంది. చివరికి, భౌతికమైన ఉనికి (అంకుల్ శరీరాన్ని ఇంటికి తీసుకురాకపోవడం, కాంతి దూరం) కంటే, మానసికమైన బంధం (బతికించే జ్ఞాపకాలు), పొరుగువారి మానవత్వం (సుమన మద్దతు) జీవితంలో ఎంత ముఖ్యమో తెలియజేస్తుంది. కథ మొత్తం సావిత్రి ఆంటీ తీసుకున్న అసాధారణ నిర్ణయం (శవాన్ని ఇంటికి తీసుకురాకపోవడం) చుట్టూ కేంద్రీకృతమై ఉంటుంది. సుమన ఆ నిర్ణయాన్ని అర్థం చేసుకోలేక, దానిపై కోపంతో ఉండటం పాఠకుడిలో ఉత్సుకత (Suspense) పెంచుతుంది.చివరిలో, సుమన ఆంటీని సూటిగా ప్రశ్నించినప్పుడు, ఆంటీ ఇచ్చే సమాధానంతో కథనం ఒక తాత్విక ముగింపును పొందుతుంది. కథలోని సావిత్రి ఆంటీ, సాంప్రదాయ శోక ప్రక్రియను తిరస్కరించి, భర్త ప్రేమపూర్వక జ్ఞాపకాలనే తన జీవనాధారంగా మలచుకోవడం ద్వారా, దుఃఖాన్ని అధిగమించేందుకు ఆత్మస్థైర్యంతో కూడిన ఒక నూతన తాత్విక మార్గాన్ని ఎంచుకుంది. ఈ అసామాన్య నిర్ణయం, రక్త సంబంధాల కంటే ఆత్మీయ బంధాల (సుమనతో అనుబంధం) పట్ల మనిషికి ఉండే మానసిక భరోసాను, విశ్వాసాన్ని ప్రతిబింబిస్తుంది. భౌతిక వాస్తవికతకు మనమంతా సిద్ధపడాలనే సందేశాన్నిస్తుంది. జీవితం ఎప్పుడూ ఒకేలా సాఫీగా సాగిపోదు. ఒడిదుడుకులు వస్తూ ఉంటాయి. వాటిని తట్టుకుని జీవించడమే మానవ జీవన కర్తవ్యం. జీవితాన్ని నిత్యం పుష్పించడమెలాగో సాఫ్ట్వేర్ రంగంలో వచ్చిన సంక్షోభాన్ని నేపథ్యంగా చేసుకొని చెప్పారు. నిత్యం జీవితాన్ని చిగురించుకోవాలి. అమర్ లా ఆత్మహత్యలు చేసుకోవడం కాదని చెప్పే కథ ' ఆ ముగ్గురు...'

'సంచి' కథలో జ్ఞానం, ప్రవచనాల ద్వారా ఇతరులకు బోధించడం వేరు, కానీ వ్యక్తిగత జీవితంలో ఆ జ్ఞానాన్ని ఆచరించడం వేరు.శంకరరావు గొప్ప గ్రంథాల గురించి ఇతరులకు చెప్పినా, తన జీవితంలో ఒక కష్టం వచ్చినప్పుడు, అతను చెప్పిన జ్ఞానాన్ని తానే మరచిపోయాడు.చివరకు, అక్షరం ముక్కరాని సాధారణ మనిషి అయిన ఏసోబు మాటల ద్వారా జ్ఞానోదయం పొందడం అనేది, ఎవరైనా ఎవరికైనా జీవిత పాఠాన్ని నేర్పగలరు అనే సత్యాన్ని మరియు ఆచరణాత్మక జ్ఞానం యొక్క గొప్పతనాన్ని సూచిస్తుంది.ఈ కథ, కరిగిపోయే కనకానికి (బంగారానికి), శాశ్వతమైన ప్రేమకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని చూపించి, అంతిమంగా మనిషికి మానసిక ప్రశాంతత అనేది భౌతిక విషయాలపై మమకారాన్ని వదులుకోవడం ద్వారానే లభిస్తుందని నొక్కి చెబుతుంది.నిస్వార్థమైన ప్రేమ, కరుణ, మానవత్వం అనే భావాలకు మతం, కులం, ఆర్థిక అంతరాలు అడ్డుకావని మరియు ఈ భావాలే అన్ని మతాల సారం అని రచయిత నొక్కి చెప్పారు.శంకరరావు (హిందూ), ఏసోబు (క్రైస్తవుడు), ఫాతిమా (ముస్లిం) ఒకరికొకరు ఆత్మబంధువులుగా, కష్టసుఖాలలో తోడుగా నిలబడ్డారు. రచయిత మత సామరస్యాన్ని (Religious Harmony) ప్రదర్శిస్తూనే, అన్ని మతాల వారికి ప్రేమ, కష్టం, నష్టం అనే అనుభూతులు సమానమేనని, ఈ సార్వజనీన మానవ అనుభవాలే ప్రజలను ఐక్యం చేస్తాయని తాత్వికంగా చెబుతున్నారు. ఈ విరుద్ధమైన పాత్రల ద్వారా, నిజమైన జ్ఞానానికి, జీవిత సత్యానికి విద్య, మతం అడ్డుగోడలు కావని, అది సామాన్య మానవుడిలో కూడా సహజంగా ఉండవచ్చని రచయిత చూపించారు.

కథ ఆరంభం నుంచే ఒక ఉత్కంఠభరితమైన (Suspenseful) వాతావరణాన్ని సృష్టిస్తుంది. దీన్ని కథను ప్రారంభించడంలో నాటకీయ (Dramatic Opening) లక్షణంగా చెప్పవచ్చు.కథలో కథాకథన శిల్పంలో అత్యంత శక్తివంతమైన భాగం ఏసోబు పాత్ర ద్వారా వచ్చే ముగింపు మలుపు (Twist).రచయిత పాత్రలకు తగిన విధంగా మాండలికాన్ని (Dialect) ఉపయోగించారు.కథలో శంకరరావు పాత్ర ఒక పండితుడుగా చిత్రీకరించబడింది, కానీ ఆయనే స్వయంగా హిందూ మతాన్ని లేదా బ్రాహ్మణ ధర్మాన్ని తక్కువ చేసే ఆలోచన లేదు. ఆయన పాత్ర జ్ఞానం (Knowledge) ఆచరణ (Practice) మధ్య ఉన్న అంతరాన్ని చూపించడానికి మాత్రమే ఉపయోగించుకున్నారు. ఆయన బోధించిన వేదాలు, గీత వంటి విషయాలు సరైనవే, కానీ ఆయన వ్యక్తిగత జీవితంలో ఆ సత్యాలను ఆచరించలేకపోయారు. ఇది ఏ మత గురువైనా, పండితుడైనా ఎదుర్కొనే మానవ సహజమైన బలహీనత మాత్రమే.

"పొలం నవ్వింది" కథ ఆధారంగా, గ్రామీణ ప్రాంతాల్లో ఉండే రైతు (గంగాధరం) మరియు పట్టణాలు/నగరాల్లో ఉండే విద్యావంతుల (సుభాష్, మానస) ఆలోచనలను చక్కగా ప్రతిఫలించేలా ఉంది.ఈ కథ గ్రామీణ జీవనం యొక్క ఆత్మ (Soul), పట్టణ జీవనం యొక్క ఆచరణాత్మకత (Practicality) మధ్య ఉన్న తరం అంతరం (Generation gap), ఈ వైరుధ్యాల వల్ల ఏర్పడిన బంధాల వైరుధ్యాన్ని అద్భుతంగా చిత్రీకరించింది. గంగాధరం పాత్ర, సంప్రదాయ భారతీయ రైతుల ఆలోచనలు, విలువలకు ప్రతిరూపం. ఆయన దృష్టిలో వ్యవసాయం కేవలం వ్యాపారం కాదు, అదొక జీవిత విధానం, ధర్మం. రైతు పడే కష్టాల కంటే, అతనికి తన పొలం, మట్టి, పల్లెతో ఉన్న ఆత్మ బంధం (Emotional Connection), జీవన విధానం (Way of Life) చాలా విలువైనవి. డబ్బు, ఆరోగ్యం కంటే ఈ బంధమే అతనికి ఆయువు (ప్రాణవాయువు) వంటిది. తాను కోల్పోతున్నానని తెలిసినా, కోల్పోవడంలో కూడా తృప్తిపడే రైతుల సమస్యల్ని ఆలోచించేలా ప్రేరణనిస్తుంది. 'బాయిలో బతుకమ్మ' అనే ఈ కథ తెలంగాణ సామాజిక జీవితాన్ని, ముఖ్యంగా ఆర్థిక అసమానతలు, అణగారిన వర్గాల నిస్వార్థ త్యాగాన్ని, ధనిక వర్గాల స్వార్థాన్ని బతుకమ్మ అనే సాంస్కృతిక ప్రతీకను వాడుతూ బలంగా ఆవిష్కరించింది. కోనసీమకు చెందిన ఈ రచయిత తెలంగాణ భాష, పలుకుడిని అద్భుతంగా పట్టుకొని సందర్భోచితంగా ప్రయోగించడం సామాన్యమైన విషయం కాదు. ఆ భాష ఎంతో సహజంగా ఉంది.

యశోదాదేవి 'యశస్సు' కోసం బతుకమ్మను ఉపయోగించుకుంటే, అంజమ్మ బతుకమ్మలో అమ్మవారిని పవిత్రంగా భావిస్తుంది. తెలంగాణ రాష్ట్రం వచ్చినా, ఆ ప్రాంతంలో ఉన్న ఒక చేనేత కార్మికుని. జీవితాన్ని కేంద్రంగా చేసుకొని, దోపిడీ రూపం మార్చున్న తీరుని రచయిత కొత్త కోణంలో చూడమంటున్నారు. 'పెంపకం' కథలో మారుతున్న కాలానికి అనుగుణంగా పెద్ద లేదా తొలి, మలి తరానికి చెందిన వాళ్లు మారాలి. లేకపోతే అపార్థాలకు గురవుతారనీ, దాని వల్ల అనేక ప్రమాదాలు పొంచి ఉంటాయని తెలిపే కథ. "అంటుకడితే పెరిగే అందమైన గులాబీ మొక్కల్లా పిల్లల్ని పెంచాలి." దీని అర్థం, పిల్లలకు సరైన మార్గదర్శకత్వం (అంటుకట్టడం) అవసరం. అయితే, "శృతిమించిన కట్టుబాట్లు అంటకట్టి ఇబ్బంది పెట్టకూడదు." అని హెచ్చరించడం ద్వారా, ప్రేమతో కూడిన స్వేచ్ఛను ఇవ్వాలని, కఠినమైన నియంత్రణ పనికిరాదని స్పష్టం చేశారు. 'మాఫ్ కరో...' కథ పేద ముస్లిముల జీవితాల్లో దుబాయ్ షేక్ లు చిన్నపిల్లల్ని వివాహాలు చేసుకోవడం, దానికి తల్లిదండ్రుల స్పందనలు, చేసుకోబోయే యువతి మానసిక స్థితినీ వర్ణించారు. కథ చివరిలో పెళ్ళి చేసుకోవాల్సిన రజియా, కాశీం భార్య నసీమ్...ఇద్దరూ ఏమయ్యారనే ఆలోచన నుండి ఆవేదన, ముస్లింలలో దుబాయ్ షేక్ ల దుర్మార్గ సంస్కృతినీ ఏకకాలంలో కలిగిస్తారు రచయిత. 'పయనించే ఓ చిలుక' కథ మత సామరస్యానికి, విలువలకీ సంబంధించింది. మనిషి యొక్క అంతిమ విలువ, అతను అనుసరించే ఆచారాలు లేదా మతంలో లేదు, కానీ, అతను తన జీవితంలో తీసుకునే నిస్వార్థమైన నిర్ణయాలు, అతను ఇతరులకు అందించే ప్రేమ, గౌరవాలలో మాత్రమే ఉంది. సాంప్రదాయకంగా, 'చిలుక' అనే పక్షి అందాన్ని, పంజరంలో బంధించబడిన జీవితాన్ని సూచిస్తుంది. లక్ష్మి (రెబకా) జీవితం కూడా ఒక రకంగా బంధించబడినదే:మొదట, ఆమె వివాహం కాక, ఇంటికి భారంగా ఉండడం.తరువాత, ఆమె మత విశ్వాసాల (Religious beliefs)ను బయటకు చెప్పకుండా, సామాజిక కట్టుబాట్లనే పంజరంలో జీవించడం.'చిలుక' హిందూ మతం, ఇతర సంస్కృతులలో తరచుగా ఆత్మ (Soul)కు లేదా పునరావృత్తికి సంకేతంగా ఉపయోగిస్తుంటారు. కథలో లక్ష్మి తన జీవితమంతా కుంకుమ బొట్టు (హిందూ సంప్రదాయం), మగబిడ్డను కనడం (కుటుంబ ఆకాంక్ష), పుణ్యస్త్రీగా చనిపోవడం (సామాజిక అంచనా) వంటి అనేక బంధనాలకు లోబడి జీవించింది. ఆమె చివరి నిర్ణయం...శరీరాన్ని వైద్య కళాశాలకు దానం చేయడం. ఈ బంధనాలన్నింటినీ తెంచుకుని వెళ్ళిపోవడాన్ని 'పయనం' అనేది సూచిస్తుంది. 'పయనించే చిలుక' అనేది, పంజరం నుండి విడుదలైన పక్షిలాగా, ఆమె ఆత్మ అన్ని భౌతిక (Physical), సామాజిక (Social) వివాదాల నుండి, మత కర్మ కాండల నుండి విముక్తి పొంది, తన నిజమైన గమ్యం వైపు ప్రశాంతంగా ప్రయాణించడాన్ని సూచిస్తుంది.మతం (Religion) అనేది కేవలం బాహ్య ఆచారాలలో (కుంకుమ, కర్మకాండలు, ప్రార్థనా స్థలం) కాకుండా, వ్యక్తి యొక్క ఆంతరంగిక నిబద్ధత (Inner commitment) మరియు నిజాయితీ (Sincerity) లో ఉంటుందని ఒక తాత్విక సత్యాన్ని ఈ కథ ఆవిష్కరిస్తుంది. చనిపోయిన వ్యక్తి దృష్టికోణం నుండి కథను చెప్పడం, ఫ్లాష్బ్యాక్ల ద్వారా జీవిత సత్యాన్ని ఆవిష్కరించడం, వివిధ ప్రతీకలను సమర్థవంతంగా ఉపయోగించడం వల్ల ఈ కథ శిల్పనిర్మాణం కూడా గొప్పదని చెప్పొచ్చు.




"మాట కటువైనా, మనసు కర్పూరం" అనే నానుడికి అక్షర రూపం ఈ 'సోదెమ్మ' కథ. బాహ్య విమర్శలు, అపార్థాల తెరను చీల్చుకొని, కష్టం వచ్చినప్పుడు మాత్రమే వెల్లడయ్యే నిస్వార్థమైన మానవత్వపు విలువను ఈ కథ బలంగా ఆవిష్కరిస్తుంది.చదువు, హోదా అనే గీతలను చెరిపివేసి, నిజమైన సంస్కారం అనేది మన చుట్టూ ఉన్న మనుషుల పట్ల చూపించే కరుణ, త్యాగంలోనే ఉందనే లోతైన తాత్విక సత్యాన్ని ఈ కథ ద్వారా చెప్పారు. 'త్యాగ జ్జగతి పూజ్యంతే...' కథకకు పెట్టిన శీర్షిక ఇతర కథలకంటే భిన్నంగా ఉంది. (ప్రపంచంలో త్యాగం పూజింపబడుతుంది/గౌరవించబడుతుంది) అనేది ఈ సందేశాన్నిస్తుంది. నిస్వార్థంగా సేవ చేసిన వ్యక్తిని, ఆ వ్యక్తి కష్టంలో ఉన్నప్పుడు ఈ లోకం తిరిగి ప్రేమతో, సాయంతో ఆదరించి, గౌరవిస్తుందని చెప్పడమే ఈ కథలో కనిపించే ముఖ్య ఉద్దేశం. ఈ కథ, కేవలం కుటుంబ బాధ్యతలను మాత్రమే కాకుండా, విస్తృతమైన సమాజం పట్ల మనకున్న మానవత్వపు బాధ్యతలను కూడా గుర్తుచేస్తుంది.

మొత్తం మీద పెమ్మరాజు విజయరామచంద్ర గారి ఈ కథలన్నీ మానవ సంబంధాలు, సాంస్కృతిక విలువలు, ధార్మికత, సామాజిక బాధ్యత వంటి సార్వజనీన అంశాలను ఆధునిక సమాజపు వైరుధ్యాల నేపథ్యంలో సున్నితంగా ఆవిష్కరిస్తాయి. జీవితం పట్ల లోతైన అవగాహన లేకపోతే ఈ కథలను రాయలేరు. ఈ కథలు చదివేవాళ్ళు ఇవన్నీ తమ జీవితాల్లో కనిపించేవే కదా....మళ్ళీ వాటినే ఎక్కడో జరిగినట్లు రాస్తున్నడేమిటీ రచయిత అనుకుంటారు. అలా పాఠకులు అనుకోగలిగితే రచయిత విజయవంతమయ్యినట్లే. ఈ రచయిత ఆ విజయ పరంపరలో నడుస్తున్నారు. రచయిత కథా శిల్పం ప్రతీకాత్మకత, అవసరమైన చోట్లలో ఫ్లాష్ బ్యాక్ కథనం, చెప్పాల్సిన అంశాన్ని కీలకంగా చేసుకుని దానిచుట్టూ కథను విస్తరించడం, కథను ఒక ముఖ్యమైన సంఘటన, ప్రత్యేక విషయాలను ప్రస్తావిస్తూ ప్రారంభించడం, సందర్భానుసారంగా దాన్ని కథ పూర్తయ్యేలోగా పాఠకులకు వివరించడం అనే శిల్పరీతులు కనిపిస్తున్నాయి. ఒక్క 'మాఫ్ కరో...' కథ ముగింపు అద్భుతం. పాఠకుడ్ని మళ్ళీ మళ్ళీ కథ ఏంజరిగిందో చదివించేలా చేస్తుంది. మానవ సంబంధాల్లో అనివార్యంగా గుర్తించాల్సిన తాత్వికతను అర్థం చేసుకోవడం, అలా అర్థం చేసుకోగలిగితే మనలోని దుంఖః స్థానంలో వాస్తవిక సత్యాన్ని ఆవిష్కరించుకోగలుగుతామని ఈ కథలన్నీ ప్రబోధిస్తాయి.

ఆచార్య దార్ల వెంకటేశ్వరరావు,
పూర్వ అధ్యక్షులు, తెలుగు శాఖ,
స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్,
యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్,



## మార్కెట్

### ఒక్కరోజే రూ.30వేలు దిగొచ్చిన వెండి..
### బంగారం ధర ఎంత తగ్గిందంటే..?

అంతర్జాతీయ పరిణామాలతో గత కొంతకాలంగా రాకెట్ వేగంతో దూసుకెళ్తోన్న బంగారం, వెండి ధరలు శుక్రవారం తగ్గుముఖం పట్టాయి. మదుపర్ల లాభాల స్వీకరణతో భారీగా దిగొచ్చాయి. హైదరాబాద్ విపణిలో ఉదయం 11.30 గంటల సమయంలో 24 క్యారెట్ల మేలిమి పసిడి 10 గ్రాముల ధర రూ.1,74,700 పలికింది. గురువారం రాత్రి ఈ ధర రూ.1,79,700 ఉండగా.. నేడు దాదాపు రూ.5 వేల మేర తగ్గింది. ఇక, వెండి ధర కూడా భారీగా పడిపోయింది. నిన్న రాత్రి హైదరాబాద్ విపణిలో రూ.3,99,600 వద్ద స్థిరపడిన వెండి ధర శుక్రవారం ఉదయానికి రూ.3,70,000కు దిగొచ్చింది. అంటే.. దాదాపు రూ.30వేల మేర తగ్గింది. అంతర్జాతీయ మార్కెట్లలోనూ ఈ లోహాల ధరలు తగ్గుముఖం పట్టాయి. ఔన్సు పసిడి ధర 5,189 డాలర్లు, ఔన్సు వెండి ధర 110 డాలర్లు పలుకుతోంది.

**బాధపడకు 'బంగారం'**

అటు ఫ్యూచర్స్ ట్రేడింగ్లోనూ బంగారం, వెండి ధరలు భారీగా పడిపోయాయి. మల్టీ కమొడిటీ ఎక్స్ఛేంజీలో మార్చి డెలివరీకి వెండి ఫ్యూచర్స్ ధర శుక్రవారం రూ.12,169 తగ్గి రూ.3,87,724గా ఉంది. గురువారం ఈ ధర ఒక దశలో రూ.4.20 లక్షల వద్ద సరికొత్త జీవనకాల గరిష్ఠాన్ని తాకి చివరకు రూ.3,99,893 వద్ద ముగిసింది. ఇక, ఫిబ్రవరి కాంట్రాక్ట్కు బంగారం ఫ్యూచర్స్ రూ.2,162 తగ్గి 10 గ్రాముల ధర రూ.1,67,241 పలికింది. అమెరికా డాలర్ విలువ క్రమంగా కోలుకుంటోంది. దీంతో బంగారం, వెండి మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడమే ధరల తగ్గుదలకు కారణమని బులియన్ విశ్లేషకులు చెబుతున్నారు. ఇక, అధిక ధరల వల్ల భారత్లో గతేడాది బంగారం కొనుగోళ్లు తగ్గాయని ప్రపంచ స్వర్ణమండలి నివేదిక వెల్లడించింది. ఈ ఏడాది కూడా దేశంలో బంగారం దిగుమతులు తగ్గొచ్చని పేర్కొంది.



## బంగారం విలువ... నిమిషానికి
# రూ.5 లక్షల కోట్లు ఢమాల్!



అంతర్జాతీయ అనిశ్చితులతో గత కొన్ని రోజులుగా అసాధారణంగా పెరుగుతున్న బంగారం ధర.. గురువారం రాత్రి అనూహ్యంగా ఒడుదొడులకు లోనైంది. గంటల వ్యవధిలో దారుణంగా ఊగిసలాడింది. కేవలం ఒక ట్రేడింగ్ సెషన్లోనే పసిడి (Gold) మార్కెట్ విలువ ఏకంగా 5.5 ట్రిలియన్ డాలర్ల హెచ్చుతగ్గులకు గురైందంటే.. ప్రపంచ కమొడిటీ మార్కెట్ల పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు..! ఒక్క రోజులో బంగారం మార్కెట్ విలువ ఈ స్థాయిలో మార్పులు రావడం చరిత్రలో ఇదే తొలిసారి. ఈ మేరకు క్యాపిటల్ మార్కెట్స్ కామెంటరీ ప్లాట్ఫామ్ 'ది కోబెయిసీ లెటర్' తమ 'ఎక్స్' ఖాతాలో దీనిపై పోస్ట్ చేసింది. ఈస్టర్న్ టైమ్ ప్రకారం గురువారం ఉదయం 9.30 గంటల నుంచి 10.25 గంటల మధ్య (భారత కాలమానంలో రాత్రి 8-9 గంటల మధ్య) బంగారం మార్కెట్ విలువ 3.2 ట్రిలియన్ డాలర్లు కుంగింది. అంటే నిమిషానికి 58 బిలియన్ డాలర్ల (భారత కరెన్సీలో దాదాపు రూ.5 లక్షల కోట్లు) చొప్పున ఆవిరైంది. అయితే, ఈ నష్టాల పరంపర ఎంతోసేపు కొనసాగలేదు. గురువారం ఉదయం 10.25 గంటల (ఈస్టర్న్ టైమ్ జోన్లో) తర్వాత నుంచి మార్కెట్ ముగిసే సాయంత్రం 4 గంటల మధ్య బంగారం విలువ మళ్లీ పుంజుకుంది. ఈ వ్యవధిలో పసిడి మార్కెట్ విలువ మళ్లీ 2.3 ట్రిలియన్ డాలర్లకు పైగా పెరిగింది. అంటే మొత్తంగా ఒక ట్రేడింగ్ సెషన్లో 5.5 ట్రిలియన్ డాలర్ల మేర హెచ్చుతగ్గులకు లోనైనట్లు 'ది కోబెయిసీ లెటర్' వెల్లడించింది. 2008 నాటి ఆర్థిక మాంద్యం సమయంలోనూ బంగారం ఈ స్థాయిలో ఊగిసలాడలేదని పేర్కొంది. భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు, వాణిజ్యయుద్ధాల నేపథ్యంలో కరెన్సీ స్థిరత్వంపై ఆందోళనలు, ద్రవ్యోల్బణ భయాలు, వడ్డీరేట్లపై అస్పష్టత వంటి అనేక కారణాలతో ఈ మధ్య మదుపర్లు బంగారం, వెండి లోహాల్లో పెట్టుబడులను సురక్షిత సాధనంగా భావించారు. దీంతో వీటి ధరలకు రెక్కలొచ్చాయి. అయితే, గరిష్ఠాల వద్ద సంస్థాగత మదుపర్లు లాభాల స్వీకరణకు మొగ్గుచూపడంతో గురువారం వీటి విలువ ఒక్కసారిగా తగ్గింది. దీనికితోడు కంప్యూటర్ ఆధారిత ఆటోమెటిక్ అల్గారిథమ్ ట్రేడింగ్ కూడా ధరల కదలికలను తీవ్రంగా ప్రభావితం చేసిందని మార్కెట్ అనలిస్టులు చెబుతున్నారు. నేటి రోజుల్లో బంగారం ట్రేడింగ్ అనేది భౌతిక బంగారం డిమాండ్ మీద మాత్రమే ఆధారపడట్లేదని, ఈటీఎఫ్లే మార్కెట్ను ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాయని పేర్కొంటున్నారు. నిన్నటి ట్రేడింగ్లో కేవలం బంగారం మాత్రమే కాకుండా.. వెండి, ప్లాటినం విలువల్లోనూ భారీ హెచ్చుతగ్గులు కన్పించాయి.


## మైక్రోసాఫ్ట్కు ఏఐ దెబ్బ...
# గంటల్లోనే రూ.36 లక్షల కోట్లు ఆవిరి




ప్రముఖ టెక్దిగ్గజం మైక్రోసాఫ్ట్ స్టాక్ మార్కెట్లో కొన్ని గంటల్లోనే భారీగా నష్టాన్ని చవిచూసింది. కంపెనీ షేరు విలువ ఒక దశలో 12 శాతం కుంగింది. దాంతో ఆ సంస్థ విలువలో 400 బిలియన్ డాలర్ల మదుపర్ల సంపద ఆవిరైంది. భారతీయ కరెన్సీలో ఈ మొత్తం రూ.36 లక్షల కోట్లు. స్టాక్ మార్కెట్ చరిత్రలో ఒక్క రోజులో ఈ స్థాయిలో పతనం కావడం ఇది రెండోది. గతేడాది జనవరిలో చైనాకు చెందిన డీప్సీక్ ఏఐ మోడల్ ప్రవేశంతో చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 593 బిలియన్ డాలర్లను కోల్పోయింది. 2020 మార్చి తర్వాత మైక్రోసాఫ్ట్ ఈ స్థాయిలో నష్టాలను చవిచూడడం ఇదే తొలిసారి. 1986లో ఈ టెక్ సంస్థ ఐపీఓకు వచ్చిన తర్వాత ఈ స్థాయి నష్టాలను చూడటం చాలా తక్కువ. కృత్రిమ మేధపై కంపెనీ చేస్తున్న వ్యయాలతో ఇన్వెస్టర్లు ఆందోళన చెందుతున్నారు. కృత్రిమ మేధ, కొత్త సాంకేతికతపై చేస్తున్న ఖర్చులపై ఇప్పటికే భారీగా చర్చ నడుస్తోంది. గతేడాది పెట్టిన భారీ పెట్టుబడులకు ఏమేరకు ప్రతిఫలాలు అందాయో తెలుసుకోవాలని వాటాదార్లు భావిస్తున్నారు. మైక్రోసాఫ్ట్ తన క్లౌడ్, ఏఐ విభాగాలపై పెట్టుబడుల్లో 66 శాతం పెరుగుదల కనిపించింది. ఇటీవల త్రైమాసిక ఫలితాల్లో ఈ విషయం వెల్లడైంది. కానీ మైక్రోసాఫ్ట్ క్లౌడ్ ప్లాట్ఫామ్ అజ్యూర్ వృద్ధి గత త్రైమాసికంతో పోలిస్తే మందగించింది. ఇది మదుపర్ల సెంటిమెంట్ను దెబ్బతీసింది. రాబోయే ఏడాది కాలంలో డేటా సెంటర్ల మీద గూగుల్, మెటా, మైక్రోసాఫ్ట్, అమెజాన్ వంటి కంపెనీలు భారీ పెట్టుబడులు పెట్టనున్నాయి. దానికోసం గూగుల్ తప్ప మిగతా కంపెనీలన్నీ రుణాల బాట పట్టనున్నాయి. ఏఐతో తమకు స్వర్ణయుగం వస్తుందనే ఆశతోనే అప్పులు చేస్తున్నాయి. ఓపెన్ ఏఐ సంస్థ రానున్న సంవత్సరాల్లో 1.4 లక్షల కోట్ల డాలర్ల పెట్టుబడులు అవసరం అవుతాయని చెబుతోంది. అయితే 2030కి గానీ లాభాలు రావని ఇప్పటికే వెల్లడించింది. ఈ ఎదురుచూపులు మదుపర్లను నిరాశకు గురిచేస్తున్నట్లు తెలుస్తోంది.

# ఈఎంఐ ఆలస్యమైతే

బ్యాంకు లేదా ఆర్థిక సంస్థ నుంచి రుణం తీసుకున్నప్పుడు క్రమం తప్పకుండా వాయిదాలు చెల్లించాలి. కానీ, అనుకోని పరిస్థితుల్లో రుణ వాయిదా (ఈఎంఐ) చెల్లింపులో విఫలమైతే.. ఏంటి పరిస్థితి.. ఈ ఒక్క పొరపాటు భవిష్యత్తులో ఇబ్బంది పెడుతుందా? అనేది చాలామందికి ఆందోళన కలిగిస్తుంది. ఈ నేపథ్యంలో ఈఎంఐని చెల్లించకపోతే ఏం జరుగుతుంది? క్రెడిట్ స్కోరుపై ఎలాంటి ప్రభావం పడుతుంది? తెలుసుకుందాం.. మన దేశంలో చాలామందికి నగదు ప్రవాహం మారుతూ ఉంటుంది. జీతం పడటం ఆలస్యం కావడం, అనుకోని వైద్య ఖర్చులు లేదా ఇతర అత్యవసరాలు వల్ల నెలవారీ చెల్లింపుల చక్రం దెబ్బతినే అవకాశం ఉంది. ఈఎంఐను నిర్ణీత తేదీనాడు చెల్లించనప్పుడు.. ఆ తర్వాత రుణదాత ఎంత వేగంగా, బాధ్యతగా స్పందించారన్నదే దీర్ఘకాలిక ప్రభావాన్ని నిర్ణయిస్తుంది. ఒక్కసారి వాయిదాను తప్పినంత మాత్రాన బ్యాంకులు రుణగ్రహీత సామర్థ్యాన్ని తక్కువగా అంచనా వేయవు. క్రెడిట్ బ్యూరోలు ఒక వ్యక్తి దీర్ఘకాలిక చెల్లింపు ప్రవర్తనను గమనిస్తాయి. కానీ, అప్పుడప్పుడు జరిగే పొరపాట్లను ప్రామాణికంగా తీసుకోవు. ఒక ఈఎంఐ ఆలస్యమైనప్పటికీ, 30 రోజుల్లోపు దాన్ని చెల్లించిన వారి క్రెడిట్ స్కోరుపై పెద్దగా ప్రభావం ఉండదు. లేదా తాత్కాలికం మాత్రమే. అదే పనిగా ఆలస్యం చేయడం లేదా స్పందించకుండా మౌనంగా ఉండిపోవడం వల్ల జరిమానా పడుతుంది. రికవరీ చర్యలు, క్రెడిట్ స్కోరు శాశ్వతంగా పతనం కావడం వంటివి జరుగుతాయి. ఏం చేయాలి? రుణగ్రహీతలు వెంటనే తమ రుణదాతను సంప్రదించి, తమ పరిస్థితిని వివరించాలి. అందుబాటులో ఉన్న ప్రత్యామ్నాయాలను అన్వేషించాలి. మంచి చెల్లింపుల చరిత్ర ఉన్న రుణగ్రహీతలకు.. చెల్లింపు తేదీని మార్చడం, పాక్షిక చెల్లింపులు లేదా తాత్కాలిక ఉపశమన పద్ధతుల ద్వారా బ్యాంకులు వెసులుబాటు కల్పిస్తాయి. చాలామంది భయంతోనో, సరైన సమాచారం లేక.. బ్యాంకులను సంప్రదించరు. ఒక్క ఈఎంఐ చెల్లించకపోతే క్రెడిట్ చరిత్ర దెబ్బతింటుందని భావిస్తారు. కానీ, ఇది అపోహే. మరో ముఖ్యమైన విషయం.. వాయిదాలను చెల్లించకపోతే, అపరాధ రుసుములు, వడ్డీలతో భారం పెరిగిపోతుంది. దీనివల్ల వచ్చే నెల మరింత ఒత్తిడి ఎదురవుతుంది. ఆదాయంలో అనిశ్చితి ఉండే గిగ్ వర్కర్లు, తొలిసారి రుణం తీసుకున్న వారికి ఇది పెద్ద సవాలుగా మారుతుంది. కాబట్టి, వాయిదాలను చెల్లించకపోవడం ఆర్థిక ఇబ్బందిగా కాకుండా, ఒక హెచ్చరికగా భావించాలి. సరైన సమయంలో స్పందించడం, పారదర్శకంగా ఉండటం ఎప్పుడూ అవసరం.



## మహాత్మా గాంధీకి నివాళులర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**కాప్రా, జనవరి 30 (నినాదం)** : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నాచారం సర్కిల్ హెచ్ బి కాలనీ డివిజన్ పరిధి లోనీ హెచ్ బీ కాలని ప్రధాన కూడలిలో ఉన్న గాంధీజీ విగ్ర హానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీని వాస్ రెడ్డిలు. ఎమ్మెల్యే మాట్లా డుతూ దేశ ప్రజలందరినీ ఒకతాటిపై తెచ్చి స్వాతంత్రం అందించిన మహోన్నతమైన వ్యక్తి అని తెలిపారు. మహాత్మా గాంధీ ఆదర్శాలు భారతదేశానికి ఎంతో అవసరమని అన్నారు. అహింసా మార్గంలో నేటి యువత నడవాలని, గాంధీ ఆశయాలకనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ హెచ్ బి కాలనీ డివిజన్ మాజీ అధ్యక్షులు వంజరి ప్రవీణ్ కరిపే, ఆర్యవైశ్య సంఘము చైర్మన్ ఎర్రం సుధాకర్, చిత్తనూరి శ్రీనివాస్, సంఘము అధ్యక్షులు కె.అనిల్ కుమార్, చింత నర్సయ్య, తాడిశెట్టి రమేష్, భాస్కర్ రావు, అశోక్ కుమార్, వెంకటేశ్, నీల శివ కుమార్ స్థానిక నాయకులు వంజరి ప్రవీణ్ కరిపే, శేఖర్ గౌడ్, నిసార్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్ముడి అహింసా మార్గంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన రాష్ట్ర సాధకులు కేసీఆర్

**బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్, జనవరి30 (నినాదం)** : జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని నగరంలోని తెలంగాణ భవన్ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలు వేసి అంజలి ఘటించారు. అనంతరం నిర్వ హించిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతి పిత మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గాల స్ఫూర్తితో 13 ఏళ్ల సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన నాయకులు కేసీఆర్ అని పేర్కొన్నారు. గాంధీ సూచించి న శాంతి, అహింస మార్గాలను అనుసరించి దక్షిణాఫ్రి. కాలో నెల్సన్ మండేలా, అమెరికాలో సర్ మార్టిన్ లూథర్ కింగ్ అక్కడ స్వేచ్ఛా యుత వాతావరణాన్ని అందించడంలో సఫలీకృతమయ్యా రు. మహాత్మా గాంధీ సూచించిన శాంతి, అహింస మార్గాల ద్వారా మంచి ఫలితాలను సాధించవచ్చని వివరించారు




## విద్యుత్ లైన్‌మెన్‌పై ఫిర్యాదు



**వికారాబాద్, జనవరి 30(నినాదం)** : జిల్లా పరిధిలోని నవాబుపేట మండల పరిధిలోని ఎల్లకొండ విద్యుత్ శాఖ సబ్ స్టేషన్ లో పనిచేస్తున్న లైన్మెన్ శంకర్ వీధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ రైతులకు గ్రామస్తులకు అసభ్య కరంగా మాట్లాడుతూ విద్యుత్ సమస్య ఏదైనా వస్తే సమస్యలు తీర్చడం లేదని కాంగ్రెస్ నాయకులు లింగంపల్లి రంగారెడ్డి శుక్రవారం జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు మహితాబ్ ఖాన్ కూడా గ్రామానికి పనిచేస్తున్న లైన్మెన్ విద్యుత్ మీటర్లు అవసరం ఉన్నవారికి తెచ్చి ఇవ్వాలంటే అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు పేర్కొన్నారు విద్యుత్ లైన్మెన్ ను ఇక్కడి నుండి బదిలీ చేసి శాఖపరమైన చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఇటీవల లైన్మెన్ ప్రవర్తన గురించి మై తాబ్ ఖాన్ గూడ గ్రామంలో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారని తెలిపారు. అనంతరం ముబారక్ పూర్ మైతాఫ్ ఖాన్ గూడ గుబ్బడి ఫతేపూర్ గ్రామాల సర్పంచ్ లు లిఖితపూర్వకంగా విద్యుత్ శాఖ ఎస్ ఈ, డి ఈఈ లకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు

## మహాత్మా గాంధీ చూపిన మార్గం యువతకు ఆదర్శం

**మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కొలను హనుమంత రెడ్డి ఘన నివాళులు**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం)** : మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని జీడిమెట్ల విలేజ్‌లో మహాత్మా గాంధీ విగ్రహా నికి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొలన్ హన్మంత్ రెడ్డి పూలమాలలు వేసి ఘనంగా నివా ళులు అర్పించారు. ఈ సంద ర్భం గా ఆయన మాట్లాడుతూ, దేశా నికి మహాత్మా గాంధీ చూపిన అహింసా మార్గం, సత్యం, త్యాగ భావనలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తా యని అన్నారు. గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అమలు చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో శాంతి, సమానత్వం, సౌభ్రాతృత్వం నెలకొల్పేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. గాంధీజీ కలలుగన్న స్వతంత్ర భారతాన్ని నిజం చేయడమే మనందరి బాధ్యత అని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యకర్మంలో డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్, జేమ్స్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, ఎస్.పండరి రావు, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, బి.శివకుమార్, ఎం.డి .లాయక్, ఎం.డి.జాకీర్, సంతోష్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులూ బాలప్ప , రంగన్న, సిద్ధనోల సంజీవ రెడ్డి, మైసిగారి శ్రీనివాస్, ప్రవీణ్ , ఆకుల హరికిరణ్, డి.నాగిరెడ్డి, కరణ్, చందు, రాజు చారి, గఫ్ఫార్, ఖలీమ్ , పెంటయ్య ముదిరాజ్, అనిల్, జి.అంజనేయులు, సంతోష్ చారి, పిట్ల ప్రవీణ్ కుమార్, బి.ఆర్.లక్ష్మణ్, ఆనంద్ కుమార్, బి.దశరథ్, సత్యనారాయణ, సంతోష్ కుమార్, లక్ష్మి , నాగలక్ష్మి, రేవతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ దేవతను దర్శించుకున్న ప్రభుత్వ చీఫ్ విప్



**వికారాబాద్, జనవరి 30(నినాదం)** : జిల్లా పరిధిలోని తాండూర్ మండలం ఖాంజపూర్ గ్రామంలో మైసమ్మ దేవాలయం పునర్ని ర్మాణం చేసిన సందర్భంగా గ్రామ స్థుల ఆహ్వానం మేరకు శుక్రవారం ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి గ్రామ దేవత మైసమ్మ అమ్మ వారిని దర్శించుకొన్నారు. ఈ సందర్భంగా తాండూర్ నియోజకవర్గం ప్రజలందరూ సంతోషాలతో, పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో, సంతోషంగా ఉండాలని పూజలు చేశారు. పూజ కార్యక్రమ అనంతరం గ్రామ పెద్దలు మహేందర్ రెడ్డిని శాలువాతో సన్మానించారు. వారితో పాటు రాష్ట్ర టీపీసీసీ ప్రచార సమన్వయకర్త కర ణం పురుషోత్తం రావు,రాజేశ్వర్ రెడ్డి,ఉప సర్పంచ్ హేమ లత వీరేషం,చంద్రశేఖర్, శివ కుమార్, సర్పంచ్ రామ్ రెడ్డి, వెంకటయ్య, వీరేషం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కి బిగ్ షాక్

**బీఆర్ఎస్ పార్టీకి మున్సిపల్ పట్టణ అధ్యక్షుడు పల్లె వంశకృష్ణ గౌడ్ రాజీనామా!**



**దుబ్బాక, జనవరి 30(నినాదం)** : మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్ తగిలింది . ఆ పార్టీకి చెందిన మున్సిపల్ అధ్యక్షుడు రాజీనామా చేసి బిఆర్ఎస్ పార్టీని నమ్మవద్దంటూ హాట్ కామెంట్స్ ఇప్పుడు అందరిని ఆలోచించేలా చేస్తున్నాయి. పార్టీ కోసం పని చేసే కార్యకర్తలకు కాకుండా డబ్బు సంచులకు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రాధాన్యత ఇస్తున్నారని ఆ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు పల్లె వంశీకృష్ణ గౌడ్ అన్నారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కొంతమంది స్వార్ధం కోసం పనిచేసే నాయకులు మాటలు నమ్మి ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి కార్యకర్తల గొంతు కోస్తున్నారని విమర్శించారు. అవినీతి, అక్రమాలకు పాల్పడిన బిఆర్ఎస్ నాయకుల అనుచరులకు మున్సిపల్ ఎన్నికల్లో ఓటు వేయవద్దని సూచించారు. ఓటర్లను చులకన చేసి మాట్లాడే నాయకులకు మున్సిపల్ ఎన్నికల్లో బుద్ధి చెప్పేలా చేస్తామన్నారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వగ్రామంలోనే కాంగ్రెస్ సర్పంచ్ ను ఏకగ్రీవం చేయడం ఆయన ఆయన అవివేకానికి నిదర్శనం అన్నారు. స్వార్థం కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ పార్టీకి తాను రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. దుబ్బాక మున్సిపాలిటీలోని ప్రజలు, సేవ చేసే కౌన్సిలర్లకు ఓటు వేసి ఎన్నుకోవాలి తప్ప, బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను ఓడించి తగిన గుణపాఠం చెప్పాలని సూచించారు..

## ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపిన చాణిక్య పూరి కాలనీ వాసులు

**మల్కాజిగిరి, జనవరి 30(నినాదం)** : మల్కాజిగిరి జోనల్ పరిధిలో నిసఫిల్ గూడ, వాజ్పేయి నగర్ (ఆర్ యు బి) శాంక్షన్, నిర్మాణం లో ముఖ్య పాత్ర పోషించిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ని శుక్రవారం మల్కాజిగిరి మాజీ కార్పొరేటర్ నిరుగొండ జగదీష్ గౌడ్ ఆధ్వర్యంలో చాణిక్య పూరి కాలనీ వాసులు మర్యాదపూర్వకంగా కలిసి ఎమ్మెల్యే ను శాలువా తో సత్కరించి, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ ప్రెసి డెంట్ ఆల్విన్ జోసెఫ్, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ విశ్వనాథ్, సెక్రటరీ సజ య్ కుమార్, వీణ, సుజా కిషోర్, రెజీనా మాథ్యూస్, మోసెస్, శ్రీనివా స్, రేవతి, జోస్, శ్రీనాథ్, గోపు కుమార్, తదితరులు పాల్గొన్నారు.



## మునిసిపల్ ఎన్నికల పట్ల సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా

**జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్**




**వికారాబాద్, జనవరి 30(నినాదం)**: వికారాబాద్ జిల్లాలో జరగ నున్న నాలుగు మున్సిపాలిటీల ఎన్నికలను స్వేచ్ఛాయు తంగా, నిష్ప ఓక్షపాతంగా, శాంతియుత వాతావరణంలో నిర్వహిం చేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా, ఐపీఎస్ శుక్రవారం తెలి పారు. ఎన్నికల సమయంలో తప్పుడు ప్రచారం, అవాస్తవ వార్తల వ్యాప్తిని అరికట్టేందుకు సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ పేర్కొన్నారు. శాంతి భద్రతలకు విఘా తం కలిగించేలా ఎవరైనా తప్పుడు సమాచారం, రెచ్చగొట్టే పో స్టులు లేదా అసత్య ప్రచారాలు చేసిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ఎన్నికలను విజయవంతం చేయడంలో ప్రతి పౌరుడి పాత్ర కీలకమని ఆమె అన్నారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియా గ్రూపుల అడ్మిన్లు అత్యంత బాధ్యతాయుతంగా వ్యవహ రించాలని, సమాజంలో విద్వేషాలు రెచ్చగొట్టే మెసేజ్‌లు, వీడియోలు లేదా పోస్టులను ప్రోత్సహిం చవద్దని సూచించారు. ఏ సమాచారాన్ని ఇతరులకు ఫార్వార్డ్ చేసే ముందు దాని నిజానిజాలను నిర్ధారించు కోవాలన్నారు. అభ్యంతరకర కంటెంట్ విషయంలో గ్రూపు అడ్మిన్లు తక్షణమే వాటిని తొలగించాలని తెలిపారు. జిల్లా ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు అభ్యర్థులు పోలీసు యంత్రాంగానికి పూర్తి సహకారం అందిస్తూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలని ఎస్పీ తెలిపినారు.

## ఘనంగా మహాత్మా గాంధీ వర్ధంతి



**మల్కాజిగిరి, జనవరి 30 (నినాదం)** : మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా శుక్రవారం మానవసేవే మాధవసేవ గ్రూపు ఆధ్వర్యంలో మల్కాజిగిరి సర్కిల్ గౌతమ్ నగర్ డివిజన్ పరిధిలోని ఇందిరా నెహ్రూ నగర్‌లో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మానవసేవే మాధవసేవ గ్రూపు అధ్యక్షులు కుమ్మరి రాజు మాట్లాడుతూ అహింసను ఆయుధంగా మార్చుకొని దేశ స్వాతంత్ర్య పోరాటంలో కీలక పాత్ర పోషించిన మహా పురుషుడు మహాత్మా గాంధీ అని అన్నారు. గాంధీతో పాటు ఎందరో మహనీయులు చేసిన త్యాగాల ఫలితం గానే మన దేశానికి స్వాతంత్ర్యం లభించిందని, అలాంటి మహనీయులను వారి జయంతి, వర్ధంతి వేడుకలలో స్మరించుకొని గౌరవించుకోవడం ప్రతి భారతీయుడి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్డిపల్లి శ్రీనివాస్ ముదిరాజ్, జంగాల శ్రీరామ్ యాదవ్, శ్రీనివాస్ చారి, యాదగిరి, హాస్టల్ లింగం, ముస్తఫా, తదితరులు పాల్గొన్నారు.

## మనిషి విజయం సాధించేవరకు.. సాధన చేస్తూనే ఉండాలి

**సత్యాగ్రహమే ఆయుధం.. సంతృప్తియే ఆభరణం**

**మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్**

**జవహర్ నగర్, జనవరి 30 (నినాదం)** : మనిషి విజయం సాధించే వరకు సాధన చేస్తూనే ఉండాలని, సత్యాగ్రహమే తన ఆయుధమని, అహింస పరమోధర్మమని, విజయం సాధించే వరకు కఠినమైన సాధన చేస్తూనే ఉండాలని ఇవి మహాత్ముని బోధనలని.... బృహత్ నగర పరిధిలోని జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ తెలిపారు. జాతిపిత మహాత్మా గాంధీ 78వ వర్ధంతి సందర్భంగా జవహర్ నగర్ పరిధిలోని పాపయ్య నగర్ కాలనీలో గాంధీ విగ్రహానికి మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ శుక్రవారం పూలమాలలు వేసి వందనం సమర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లా డుతూ మహాత్మా గాంధీ ఆంగ్లేయుల పాలన నుండి భారతదేశానికి స్వాతంత్రం సంపాదించి పెట్టిన అగ్ర గన్యులలో మహాత్మా గాంధీ ముందు వరసలో ఉన్నారన్నారు. ప్రజలు అతన్ని మహాత్ముడని జాతిపిత అని గౌరవిస్తారు అన్నారు .సత్యము అహింస గాంధీజీ నమ్మే సిద్ధాంతాలని అవే సహాయ నిరాకరణ, సత్యాగ్రహం, అతని ఆయుధాలు అన్నారు. కొళాయి కట్టి చేత కర్ర బట్టి నూలు వడికి మురికి వాడలను శుభ్రం చేసి అందరము ఒక్కటే అని చాటి చెప్పిన మహా వ్యక్తి అని తెలిపారు. అహింసా విధానంలో కోట్లాదిమంది ప్రజలను ఒక్కతాటిపై నడిపి స్వాతంత్రం సంపాదించి పెట్టిన ధీరుడు అన్నారు. గాంధీజీ సిద్ధాంతాలలో మహిళా సాధికారికత గ్రామ స్వరాజ్యం పేదరిక నిర్మూలన వంటి అనేక ఆశయాలను నిజం చేయడానికి జవహర్ నగర్ లోని ప్రజలందరూ కలిసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలు ముదిరాజ్, భారతి, మల్లేష్, మోహన్ రెడ్డి, కరుణాకర్ రెడ్డి, విజయ్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## సీఎం కప్ క్రీడలను ప్రారంభించిన సర్పంచ్ పాగాల శోభా కొండల్ రెడ్డి



**సిద్దిపేట దుబ్బాక (నినాదం)**: తొగుట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల సీఎం కప్ క్రీడలను సర్పంచ్ అధ్యక్షతన పాగాల శోభా కొండల్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ చెరుకు విజయ్ రెడ్డి (అమర్),మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలో కూడా రాణించాలి సెల్ ఫోన్ మత్తులో పడకూడదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏంపిడివో నాగేశ్వర్, ఏంఆర్వో మహ మ్మద్ అహ్మద్ ఖాన్ ,సిఐ లాతీప్, ఇంచార్జీ హెడ్ మాస్టర్ అన్నపూర్ణ, సర్పంచ్లు గొడుగు జయమ్మ నర్సింలు,రవీందర్, మార్కెట్ వైస్ చైర్మన్ కొంగరీ నర్సింలు,ఆత్మ కమిటీ డైరెక్టర్లు ప్రవీణ్, బాల మల్లు,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చందా సత్తయ్య,ఆన్సర్,గ్రామ పార్టీ అధ్యక్షులు భారత్ తేజ,సీనియర్ నాయకులు చిలివేరి రాంరెడ్డి,భూపాల్ రెడ్డి, పంది రాజు,వెంకటేశం రమేష్ గౌడ్ పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చట్ట పరమైన చర్యలు

**సీపీ సాధన రష్మి పెరమాల్**




**దుబ్బాక, జనవరి 30 (నినాదం)** : దుబ్బాక మున్సిపల్ ఎన్నికల్లో ఎన్నికల కమిషన్ నియమావళిని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని సిద్ధిపేట సీపీ సాధన రష్మి పెరమాల్ హెచ్చరించారు. శుక్రవారం దుబ్బాక మున్సిపల్ పరిధిలోని ఎన్నికల నామినేషన్ సెంటర్ ఏసీపీ రవీందర్ రెడ్డి తో కలిసి సీపీ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కౌన్సిలర్ గా పోటీ చేసే అభ్యర్థులు ఎన్నికల నియమాలను పాటించాలని అన్నారు. ఈ మున్సిపల్ ఎన్నికల్లో పటిష్టమైన భద్రతను పోలీసు శాఖ ఏర్పాటు చేస్తుందని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి అధికారులు, రాజకీయ నాయకులు, ప్రజలు సహకరించాలని కోరారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ కళ్యాణం రమేష్ కుమార్, సీఐ టీ. రాజేష్, ఎస్ ఐ కీర్తి రాజు ఉన్నారు.

## ఇష్టానుసారంగా బిల్లు వసూలు చేస్తున్న జలమండలి అధికారులు

**18వ డివిజన్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్లేయర్ కార్డుల నిరసన**



**రాజేంద్రనగర్ జనవరి 30 నినాదం** : ఇస్టానుసారంగా నీటి బిల్లులు వసూలు చేస్తున్న జల మండల అధికారులు 18 వ డివిజన్ వివిధ సంఘాల ఆధ్వర్యంలో ప్లే కార్డుల నిరసన మర్రి చెట్టు కూడలిలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ త్రాగు నీటి వ్యవస్త చట్టబద్ధతతో కూడుకున్న హక్కనీ, అట్టి వనరులు అందుబాటులోకి తేవడం ప్రజా స్వామ్య ప్రభుత్వం బాధ్యత అందుకు విరుద్ద ముగా తెలంగాణ ప్రభుత్వం 18 వ డివిజన్ జలమండలి అధికారులు గడచిన ఐదు సంవత్సరముల కాల పరిమితికి సంబంధిం చిన లెక్కా పత్రం లేకుండా బిల్లులు వసులు చేస్తున్నారని వాటిపై అదనపు రుసుములు కట్టాలని ప్రజలను వత్తిడి చేస్తున్నారు, రుసుము కట్టని యెడల నీటి సరఫరా బందు చేస్తామని తెలియజేస్తున్నారు. పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తీసుకెళ్ళినను ప్రయోజనం లేకపోవడంతో గురువారం పురజనుల కార్యచరణ కమిటీ, అసంఖ్యాక స్థానిక ప్రజానీకంతో పాటు నరేందర్ రెడ్డి, శ్రీకాంత్ స్వామి, సిద్ధప్ప, రవికాంత్ రెడ్డి, సాయి రెడ్డి, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీది నరేందర్, సీతారాం ధూళిపాళ, స్థానిక నాయకులు, కాలనీ అసోసియేషన్ సభ్యులు పెద్ద ఎత్తున కలసి కట్టుగా జలమండలి అవలంబిస్తున్న దుశ్చర్యలకు విరుద్ధముగా నీటిని అమ్మొద్దనే నినాదాలతో ప్లకార్డ్ లు ప్రదర్శిస్తూ, నినాదాలు చేస్తూ శాంతియుత నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. 18 వ డివిజన్ జలమండలి జనరల్ మేనేజర్ శ్రీనివాస్ రెడ్డినీ కలసి రెండు బిల్లులను జతపరచిన వినతి పత్రం అందజేశామన్నారు ఆయన స్పందిస్తూ ఈ విషయాన్ని పరిశీలించి సమస్యలను పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు

## గద్దర్ జయంతి వేడుకలు విజయవంతం చేయండి



**అల్వాల్, జనవరి 30 (నినాదం)** : గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వ ర్యంలో ప్రజాయుద్ధనౌక ప్రపంచ ప్రజావాగ్గేయ కారుడు తాత్విక వేత యుద్ధనౌక గద్దర్ 78 వ జయంతి వేడుకలు 31 జనవరి 2026 శనివా రం న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్నట్లు నిర్వా హకులు గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి గద్దర్ కుమారుడు గుమ్మడి సూర్య కిరణ్ తెలి పారు. ప్రజలు అభిమానులు మేధావులు , రచయి తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజ యవంతం చేయాలని కోరారు. గద్దర్ ఫౌండేషన్ తెలంగాణ సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో సంయుక్తంగారవీంద్రభారతిలో నిర్వహించే కార్యక్రమంలో సాయంత్రం నాలుగు గంటల నుండి సాంస్కృతిక కార్యక్రమాలతో కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ప్రధానంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రిమల్లు భట్టి విక్రమార్క, హైదరాబాద్ పార్లమెంట్ సభ్యులు అసదుద్దీన్ ఓవైసీతో పాటు రాష్ట్ర మంత్రులు, కవులు కళాకారులు రాజకీయ నాయకులు,ప్రజా సంఘాలు వామపక్ష పార్టీ నాయకులు,దళిత గిరిజన వర్గాల మేధావులు నాయకులు గద్దర్ 78 వ జయంతి వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ సందర్భంగా గద్దర్ పాటల్లో ఒకటి ప్రముఖమైన సిరిమల్లె చెట్టు కింద లక్ష్మమ్మ పుస్తక సంకల్నాన్ని ఆవిష్కరిస్తామని గద్దర్ ఫౌండేషన్ వ్యవస్థాపక కార్యదర్శి జీవి సూర్యకిరణ్ తెలిపారు.ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున 31 జనవరి శనివారం సాయంత్రం రవీంద్ర భారతికి హాజరై నివాళి అర్పించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తా

**బొంగునూరు కిషోర్ రెడ్డి**



**కుత్బుల్లాపూర్, జనవరి 30 (నినాదం)** : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 294 డివిజన్ బహదూర్ పల్లి జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలను గణతంత్ర దినోత్సవం రోజున సందర్శించిన బికెఆర్ ట్రస్ట్ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి అక్కడ ఉన్న ప్రధాన సమస్యలు ప్రధానోపాధ్యాయులు కిషోర్ రెడ్డి దృష్టికి తెచ్చారు. ముఖ్యంగా విద్యార్థులకు గ్రౌండ్ పూర్తిగా గుంతల మయమై మురికి నీటితో విద్యార్థులు పడుతున్న ఇబ్బందులను కిషోర్ రెడ్డి కి తెలిసింది. వెంటనే స్పందించి 40 ట్రిప్పుల మొరం మట్టిని పంపి ఉదయాన్నే స్కూల్ గ్రౌండ్ కి చేరుకొని జెసిపి డోజర్లతో లెవెల్ చేయించి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా బొంగునూరు కిషోర్ రెడ్డి మాట్లాడుతూ ఇక్కడున్న విద్యార్థులకు ఎలాంటి సమస్య ఉన్న అందుబాటులో ఉంటానని మరుగుదొడ్లతో పాటు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తానని ఉపాధ్యాయులకు విద్యార్థులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏ ఆర్ సాదు యాదవ్, మాజీ సర్పంచ్ కావలి గణేష్, పిట్ల శ్రీనివాస్, ప్రవీణ్ ముదిరాజ్, వేణు కుమార్, రచ్చ నాయక్, శ్రీనివాస్ చారి, హైమద్ భాయ్, టీం బి కే ఆర్ సభ్యులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పేరును

# చెరిపివేయాలని కుట్ర చేస్తున్న బిజెపి

### స్వాతంత్ర పోరాట యోధుల విలువలు తెలియని పార్టీ బిజెపి

### సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్




**కరీంనగర్, జనవరి 30(నినాదం):** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకొని కరీంనగర్ డిసిసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ హాజరై పలువురు నాయకులతో కలిసి గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించినారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని విదేశించి సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ,మోహన్ దాస్ కరం చంద్ గాంధీ ఈ దేశ స్వాతంత్రం కోసం ఎన్నో ఉద్యమాలు చేపట్టి రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని తరిమి కొట్టడంలో కీలకపాత్ర వహించిన గొప్ప నాయకులు, ఉద్యమంలో భాగంగా ఈ దేశంలోని ప్రజలందరినీ సంఘటితం చేసి అహింస మార్గంలో స్వాతంత్రాన్ని సాధించిన మహనీయులు వారు చేసిన పోరాటాలు ఉద్యమాలు త్యాగాలతో ప్రపంచవ్యాప్తంగా ఎన్నో దేశాలు గుర్తించి ఇప్పటికి వారిని కీర్తిస్తున్నాయి. కానీ నేడు ఈ దేశంలో భారతీయ జనతా పార్టీ మహాత్మా గాంధీ చేసిన పోరాటాలను ప్రజల హృదయాల నుండి చెరిపివేయాలని కుటీల ప్రయత్నాలు చేస్తున్నారు, కానీ ప్రజలందరికీ తెలుసు నాడు ఈ దేశ స్వాతంత్రం కోసం ఎవరు ఎంత మేరకు పోరాడినారు కృషి చేసినారు ముఖ్యంగా నాడు ఉన్నది ఒక కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆ జెండా చేతపట్టి మహాత్మా గాంధీ దేశ పర్యటన చేపట్టి ప్రజల్లో చైతన్యం తీసుకురావడం ద్వారా స్వాతంత్ర సాధనకు పునాదులు వేసినారు, మహాత్మా గాంధీ ద్వారా కాంగ్రెస్ పార్టీకి పేరు వస్తుందని కుట్రలు పని నేడు వారు చేసిన త్యాగాన్ని కనుమరుగు చేసే విధంగా బిజెపి చేస్తున్న ప్రయత్నాలు మానుకోవాలి.. నాడు వారు చేసిన సూచనలు సలహాల మేరకు నేడు ఈ దేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందంజలో ఉంది, తప్పకుండా వారు చూపిన మార్గంలో నడుస్తూ వారు కన్న కలలను నెరవేర్చడానికి దేశంలోని ప్రతి పౌరుడు కృషి చేయాలని కోరుకుంటున్నాను.మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్ మాట్లాడుతూ గాంధీ భారత దేశ స్వతంత్ర పోరాటంలో ప్రముఖ పాత్ర పోషించేయడమే కాక ఆనాటి అన్ని వర్గాలను కూడా కట్టుకొని ఉప్పు సత్యాగ్రహంతో పాటు బ్రిటిష్ ఉత్పత్తులన్నిటినీ నిరాకరించి స్వదేశీ అనే విధానానికి ఆనాడే అంకురార్పణ చేసిన గొప్ప వ్యక్తి మహాత్మా గాంధీ, వారు చూపిన మార్గంలో శాంతి మార్గంలో అహింసా మార్గంలో ప్రజలందరూ నడవాలని, ఆ నాయకుని స్మరించుకుంటూ 2004లో నాటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరు పెడితే నేడు బిజెపి ఆ పేరును జి రామ్ జి అనే పేరుగా మారుస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో బానోతు శ్రవణ్ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, అబ్దుల్ రహమాన్, కంకణాల అనిల్ కుమార్ గుప్తా, కుర్ర పోచయ్య, గాలి అనిల్ కుమార్, మాదాసు శ్రీనివాస్, ఇన్నా రెడ్డి, పోతారపు సురేందర్, సిరికొండ శివప్రసాద్, జూపాక సుదర్శన్, సుధాకర్ నాయక్, శిల్ప, జొన్నల రమేష్, సత్తినేని శ్రీకాంత్, కుంట రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు.

### వాసవీ క్లబ్ ఆధ్వర్యంలో గాంధీ వర్ధంతి వేడుకలు

**జమ్మికుంట, జనవరి 30 (నినాదం) :** వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మహత్మ గాంధీ విగ్రహానికి పూల మాలవేసి ఘన నివాళులు అర్పించారు. మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా మహాత్ముడు చేసిన సేవలను కొనియాడుతూ ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని ఆయన చూపిన మార్గాన్ని ఎంచుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. నేటి యువత శాంతి మార్గంలో పయనించాలని శాంతియుతంగా ఏ సమస్యనైనా సులభంగా పరిష్కరించు కోవచ్చునని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రధాన కార్యదర్శి రేణిగుంట రాజు కోశాధికారి అయితు శ్రీనివాస్ జెడ్ సి రమేష్ జిల్లా ఆఫీసర్లు వాసవి క్లబ్ సభ్యులు ఆర్యవైశ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మపురిపై కాంగ్రెస్ జెండా ఎగరాల్సిందే!

### మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు భారీ మెజార్టీ కావాలి : మంత్రి అడ్లూరి పిలుపు

### వాడవాడలా ప్రచారం అభివృద్ధి హామీల పార్టీలోకి భారీ చేరికలు





**ధర్మపురి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** ధర్మపురి పట్టణ భవిష్యత్తు మున్సిపల్ ఎన్నికల ఫలితాలపైనే ఆధారపడి ఉందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపిస్తేనే పట్టణ అభివృద్ధికి నిరంతర ఊపు వస్తుందని ఆయన పేర్కొన్నారు. శుక్రవారం ధర్మపురి పట్టణంలో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారంలో మంత్రి వాడ వాడలా తిరిగి ఓటర్లను నేరుగా కలిసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ధర్మపురి పట్టణానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇచ్చి అనేక అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసిందని గుర్తు చేశారు. మౌలిక వసతుల అభివృద్ధి, రహదారుల విస్తరణ, పారిశుధ్యం, తాగునీటి సమస్యల పరిష్కారానికి చేపట్టిన చర్యలతో పట్టణ రూపురేఖలు మారుతున్నాయన్నారు. ఈ అభివృద్ధి కొనసాగాలంటే మున్సిపాలిటీపై కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం తప్పనిసరి అని స్పష్టం చేశారు.మొత్తం 15 వార్డుల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఓటర్లను కోరిన మంత్రి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని పరిష్కార దిశగా అడుగులు వేస్తామని హామీ ఇచ్చారు. ధర్మపురి పట్టణంలో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కార్యాలయాలను పరిశీలించిన మంత్రి, పార్టీ శ్రేణులకు పలు కీలక సూచనలు చేశారు. ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు.

**చేరికలతో పెరిగిన కాంగ్రెస్ బలం** ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు నమోదయ్యాయి. ధర్మపురి పట్టణానికి చెందిన ఒడ్డెర యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ఓల్లెపు శంకర్ రాజు, ఒడ్డెర యువజన సంఘం ధర్మపురి మండల అధ్యక్షుడు తాపల్ల శంకర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వారికి పార్టీ కండువా కప్పి ఘనంగా ఆహ్వానించారు. శంకర్ రాజుతో పాటు యువనాయకులు సంపంగి రవి, ఉప్పుల శివ, దండ్ల రాజేశ్, సంపంగి శేఖర్, సంపంగి సంజీవ్, రాజేష్ తదితరులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలం మరింత పెరి గిందని పార్టీ వర్గాలు పేర్కొన్నాయి. ఈ కార్యక్రమంలో ధర్మపురి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనభట్ల దినేష్, పట్టణ కాంగ్రెస్ నాయకులతో పాటు నియోజకవర్గానికి చెందిన పలువురు ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.ధర్మపురి మున్సిపల్ పోరు రోజురోజుకి ఉత్కంఠగా మారుతుండగా కాంగ్రెస్ శిబిరంలో ఉత్సాహం పతాక స్థాయిలో కనిపిస్తోంది.

# వనదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలి

### సమ్మక్కను దర్శించుకున్న ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్

**జమ్మికుంట జనవరి 30 (నినాదం):** జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామంలో సమ్మక్క సారలమ్మ జాతరలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీకి జాతర కమిటీ సభ్యులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం గద్దెల పైన ఉన్న సమ్మక్క సారలమ్మలను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చిన భక్తులతో



పాటు నాయకులను పలుకరించి కరచాలం చేశారు. జాతర కమిటీ సభ్యులు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం వీణవంక మండల కేంద్రంలో మినీ మేడారం గా ప్రసిద్ధి చెందిన సమ్మక్క సారలమ్మ లను ఎమ్మెల్సీ బల్మూరు వెంకట దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా యాప్ టీవీ అధినేత పాడి ఉదయానందరెడ్డి ఎమ్మెల్సీకి ఘన స్వాగతం పలకగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జరుగుతున్న జాతర నిర్వహణ పట్ల ఎమ్మెల్సీ వెంకట్ సంతృప్తి వ్యక్తం చేసి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎర్రబెల్లి రాజేశ్వరరావు చింతల శ్యాంసుందర్ రెడ్డి వంగ రామకృష్ణ చరణ్ పటేల్ చిన్నాల శ్రీకాంత్ యాదవ్ సింగిరెడ్డి రంజిత్ రెడ్డి ఉమ్మడి సందీప్ తోపాటు పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి మున్సిపల్‌పై కమలం పూయబోతోంది

### - చైర్మన్ స్థానం బీజేపీదే : డా. రఘు



**మెట్‌పల్లి జనవరి 30( నినాదం):-** ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుపొందనున్నారని, మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ స్థానం బీజేపీదేనని పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు అన్నారు.శుక్రవారం పట్టణంలోని పలు వార్డులకు చెందిన బీజేపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసే ముందు డాక్టర్ రఘును కలిశారు. ఈ సందర్భంగా ఆయన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించి అభ్యర్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పారు.తదుపరి పట్టణంలోని బీజేపీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందుతున్నాయని చెప్పారు. అభివృద్ధి, పారదర్శక పాలన కోసం ప్రజలు బీజేపీ వైపే చూస్తున్నారని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులకే ప్రజలు పట్టం కట్టనున్నారని స్పష్టం చేశారు.మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని కైవసం చేసుకుంటుందని, మెట్‌పల్లి మున్సిపల్‌లో బీజేపీ జెండా ఎగరేస్తామని డాక్టర్ రఘు ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎన్నికల ఇంచార్జీ అమ్దాపూర్ రాజేష్, పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ ఏలేటి నరేందర్ రెడ్డి, బొడ్ల ఆనంద్, కోయ్యల లక్ష్మణ్, న్యాయవాది బద్దం గంగాధర్, బొడ్ల అనిల్, ముక్క నరేష్, జెట్టి సతీష్, భోగ త్రిలోక్, జెట్టి రూపేష్ తదితరులు పాల్గొన్నారు.

## సమ్మ సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రణవ్



**జమ్మికుంట జనవరి 30 (నినాదం):** జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపూర్ లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతరలో పాల్గొని తల్లులను దర్శనం చేసుకున్న హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ..ఈ సందర్భంగా జాతర నిర్వహణ కమిటీ డప్పుచప్పుళ్ళతో కొలాటాలతో భారీగా ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవార్లకు పూజలు చేసి,నెత్తిన బెల్లం(బంగారం) పెట్టుకొని గద్దెలపై సమర్పించారు.వనం నుండి జనంలోకి తల్లులు వచ్చిన వేళ హుజురాబాద్ నియోజక వర్గంలో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆ తల్లులను వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మక్క సారలమ్మ జాతర చైర్మన్ బ్రద్రయ్య, డైరెక్టర్లు, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి,జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్, సీనియర్ నాయకులు పొనగంటి మల్లయ్య,దేశిని కోటి,సాయిని రవి, అజయ్, రమేష్, కేశవాపూర్ కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## పెంపుడు కుక్కకు తులాభారం



**జమ్మికుంట, జనవరి 30 (నినాదం):** కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రం లోని బోగంపాడుకు చెందిన యువకుడు వనదేవతలకు తన పెంపుడు కుక్క కు తులాభారం వేసి మొక్కులు చెల్లించుకున్నాడు. బోగంపాడు గ్రామానికి చెందిన జిల్లెల్ల సందీప్ రెడ్డి తన శునకం రెండేళ్ల క్రితం అనారోగ్యానికి గురికాగా తన ఆరోగ్యం కుదుటపడి త్వరగా కోలుకోవాలని రెండు సంవత్సరాల క్రితం వనదేవతలకు మొక్కుకున్నాడు. తన కోరిక ప్రకారం శునక ఆరోగ్యం బాగుపడటంతో వనదేవతలకు శునకం ఎత్తు బంగారాన్ని తల్లులకు సమర్పించాడు. ఈ వింత ఘటనను ప్రజలు ఆశ్చర్యంగా తిలకించారు.

# ఎమ్మెల్యే జాతరను అడ్డుకోవడం హేయమైన చర్య

### ప్రోటో కాల్ ప్రకారమే నిబంధనలు పాటించాం

### యాప్ టీవీ అధినేత పాడి ఉదయానంద రెడ్డి




**జమ్మికుంట, జనవరి 30 (నినాదం) :** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కావాలనే రాజకీయం చేస్తూ వీణవంక మండల కేంద్రంలో జరుగుతున్న జాతరను అడ్డుకోవడం హేయనీయమైన చర్య అని యాప్ టీవీ అధినేత పాడి ఉదయానంద రెడ్డి అన్నారు. వీణవంక మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాడి ఉదయానంద రెడ్డి మాట్లాడుతూ 1976లో పాడి సుధాకర్ రెడ్డి మొట్టమొదటిసారిగా సమ్మక్క సారలమ్మ జాతరను నిర్వహించడం జరిగిందని నాటి నుండి నేటి వరకు 50 సంవత్సరాలుగా జాతరను తమ కుటుంబ సభ్యుల నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. జాతర జరిగే స్థలంలో ఎండోమెంట్ ల్యాండ్ ఉందని అధికారులకు తప్పుడు నివేదికలు ఇవ్వడం జరిగిందని దానిని పరిశీలించిన అధికారులే జాతర నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చినట్లు హైకోర్టు ద్వారా తీర్పు వచ్చినట్లు వెల్లడించారు. వనదేవతలు వచ్చే ముందు ఎమ్మెల్యే ఫోటో కాల్ ప్రకారమే తన ఇంటి ముందు 40 నిమిషాలు ఆపడం జరిగిందని అయినప్పటికీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి హైకోర్టు తీర్పును దిక్కరించి సమ్మక్క రాకముందే తామే జాతర నిర్వహిస్తామని గద్దె ఎక్కి ఎక్కి ఎమ్మెల్యే కుటుంబం కూర్చోవడం జరిగిందన్నారు. సర్పంచ్ జాతరలో పాల్గొనాలని ఫోన్ చేయడం జరిగిందని తాము ఎక్కడ ఫోటో కాల్ తప్పకుండా పూర్తి నిబంధనల ప్రకారమే నడుచుకున్నామని, సిపితోపాటు మహిళా ఏసీపీ నీ తిట్టడం సరైనది కాదని అన్నారు. వీణవంక లో జరిగే జాతర విషయం ముందస్తుగానే కెసిఆర్ కేటీఆర్ లకు వివరించడం జరిగిందని అయినప్పటికీ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మా తాత పాడిసుధాకర్ రెడ్డి పేరును వాడుకోవద్దని కెసిఆర్ కు సైతం చెప్పినట్లు వెల్లడించారు. తెలంగాణ ఉద్యమంలో రాళ్లు వేసిన చరిత్ర ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అని తాను ఏ పార్టీలోకి వెళ్తే ఆ పార్టీ విచ్ఛిన్నం కావడం ఖాయమని ఆయన అన్నారు. ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చే అభివృద్ధి చేయవలసిన ఎమ్మెల్యేని జాతరను అడ్డుకునేలా గొడవలు సృష్టించడం సరైనది కాదని మీడియా ఎదుట పేర్కొన్నారు.

## పాత్రికేయుడి మాతృమూర్తి ప్రథమ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్సీ




**జమ్మికుంట, జనవరి 30 (నినాదం):** జమ్మికుంట మండలంలోని విలాసాగర్ గ్రామానికి చెందిన నినాదం పాత్రికేయుడు అయిత రాధాకృష్ణ మాతృమూర్తి అయిత రాజ్యలక్ష్మి ప్రథమ వర్ధంతికి ఎమ్మెల్సీ డాక్టర్ బల్మూరి వెంకట్ హాజరై ఘన నివాళులు అర్పించారు. రాధాకృష్ణ కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో అయిత వేణుగోపాల్ ఎర్రబెల్లి రాజేశ్వరరావు, చిన్నాల శ్రీకాంత్ యాదవ్ ఉమ్మడి సందీప్ రంజిత్ రెడ్డి తోపాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముస్లిం సమాజానికి క్షమాపణ చెప్పాలి

### పోలీస్ అధికారుల విధులకు ఆటంకం కలిగించిన పాడి కౌశిక్ రెడ్డి ని కఠినంగా శిక్షించాలి

### జిల్లా మైనారిటీ చైర్మన్ మహమ్మద్ తాజోద్దీన్




**కరీంనగర్, జనవరి 30(నినాదం):** హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఒక వీధి రౌడీ వలె మాట్లాడటం సిగ్గు చేటు అని జిల్లా మైనారిటీ చైర్మన్ తాజోద్దీన్ అన్నారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం లో తాజోద్దీన్ మాట్లాడుతూ, వీణవంక లో సమ్మక్క సారలక్క జాతర సందర్భంగా పోలీసులు, కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్ళాలి మిగత వారు వెనుకకు తిరిగి వెళ్లి పోవాలి హైకోర్టు ఆదేశాలు ఉన్నాయిఅని చెప్పారు. పాడి సుధాకర్ రెడ్డి 1976 నుండి సమ్మక్క సారలమ్మ జాతర నిర్వహిస్తున్నారు. వీరే జాతర వంశీకులు కానీ మధ్యలోకి ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి జాతర జరిగే స్థలం మాది అంటూ, హైకోర్టు లో కేసు వేసినారు. హై కోర్టు పాడి సుధాకర్ రెడ్డి వంశీకులదే మొత్తం జాతర నిర్వహన అని కోర్టు తీర్పు ఇచ్చింది, గొడవ చేద్దామని కౌశిక్ రెడ్డి జాతరకు, కుటుంబ సభ్యులు, మంది మర్బలం తో జాతరకు వస్తుంటే కోర్టు ఆదేశాలు ఉన్నాయి, మీరు కుటుంబ సభ్యులు మాత్రమే వెళ్ళాలి మిగత వారు వద్దు అన్నందుకే డ్యూటీ లో ఉన్న పోలీసులు అధికారులపై తిరుగ పడి ఇష్టం వచ్చినట్లు దురుసుగా మాట్లాడుతూ, జిల్లా పోలీసు అధికారి సీపీ గౌస్ ఆలం పై తుర్కోడు అని ముస్లీం సమాజాని కించ పరిచే విధగా మాట్లాడిన ఎమ్మెల్యే పై కఠినంగా శిక్షించాలని జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యే మైనారిటీ చైర్మన్ మొహమ్మద్ తాజోద్దిన్ కోరారు. గతంలో నుండి కౌశిక్ రెడ్డి ది నేర చరిత్ర కోర్టు లో ఉద్యోగాలు ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేశాడు ఎమ్మెల్యే టిక్కెట్ ఇప్పిస్తానని 3 కోట్లు తీసుకున్నాడు, కాంగ్రెస్ నుండి తెరాస టికెట్ పై హుజురాబాద్ ఎమ్మెల్యే గా పోటీ చేసే ఎన్నికల ప్రచారం లో నాకు ఓటు వేయకపోతే నా కుటుంబ సభ్యులు భార్య, కూతురు నేను ఆత్మహత్య చేసుకుంటామని ప్రజలను మోసం చేసి గెలిచి హుజురాబాద్ ప్రజలను మోసం చేశావు ఏడాది కింద జిల్లా సమీక్షా సమావేశంలో ఇంచార్జ్ మంత్రి, జిల్లా మంత్రి, జిల్లా కలెక్టర్, అధికారుల ముందు, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ని ఒక వీధి రౌడీ వలె నెట్టి వేయటం జరిగిందన్నారు.

## అగ్ని ప్రమాద బాధితులకు మంత్రి భరోసా



**ధర్మపురి ప్రతినిధి, జనవరి 30(నినాదం):** ధర్మపురి పట్టణంలో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైన స్టార్ బిర్యాణి సెంటర్‌ను రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ శుక్రవారం సందర్శించారు. ఘటన స్థలాన్ని పరిశీలించిన మంత్రి, ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలను బాధితుల నుంచి తెలుసుకున్నారు.ఇంతకుముందు కూడా బిర్యాణి సెంటర్ యాజమానికి చెందిన టెంట్ సామాగ్రి అగ్నికి ఆహుతైన విషయాన్ని మంత్రి ప్రస్తావించారు. వరుసగా జరుగుతున్న ఈ ఘటనల వెనుక ఏవైనా అనుమానాస్పద అంశాలు ఉన్నాయా అనే కోణంలో దర్యాప్తు చేపట్టాలని ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డిని ఆదేశించారు.ఈ రెండు అగ్ని ప్రమాదాల వల్ల సుమారు రూ.30 లక్షల వరకు ఆస్తి నష్టం వాటిల్లిందని బాధితులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ట్రాన్స్‌కో సీ అండ్ ఎండీ తో ఫోన్‌లో మాట్లాడి, ప్రభుత్వ పరంగా బాధిత కుటుంబానికి తగిన ఆర్థిక సహాయం అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వం బాధితులకు అండగా ఉంటుందని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రి వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సంగనభట్ల దినేష్ , చీపిరిశెట్టి రాజేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఎన్నికల సిబ్బందితో సమీక్ష

### -నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్



**కరీంనగర్, జనవరి 30(నినాదం):** నామినేషన్ల పరిశీలనను సమర్థవంతంగా నిర్వహించాలని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ ఆర్వో, ఏఆర్వోలను ఆదేశించారు. కరీంనగర్ నగరపాలక సంస్థ సమావేశ మందిరంలో ఉదయం ఆర్వో ఏ, ఆర్వో ఇతర ఎన్నికల అధికార సిబ్బంది తో సమీక్షా సమావేశం జరిగింది. ఎన్నికల సంఘం ఆదేశాలు, సూచనలను అనుసరించి చేపట్టాల్సిన నామినేషన్ల స్వీకరణ, వాటి పరిశీలన, ఇందులో అనుసరించాల్సిన నియమ, నిబంధనలు, పరిగణలోకి తీస్కోవాల్సిన అశాల పై రిటర్నింగ్ అధికారులతో సుదీర్ఘంగా చర్చించారు. 31 వ తేదిన జరగబోయే (స్క్రూటిని) నామినేషన్ల పరిశీలన ప్రక్రియకు పలు సూచనలు చేశారు. అనంతరం నగరపాలక సంస్థ కార్యాలయంలో కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ టౌన్ ప్లానింగ్ ఎన్నికల అధికారులతో కలిసి నామినేషన్ల పరిశీలనకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. స్క్రూటిని కి కావల్సిన ఏర్పాట్లను సిద్దం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ, ఆర్వో, ఏఆర్వోలు వచ్చిన నామినేషన్ల పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన చేయాలన్నారు.

## బీజేపీలో చేరిన బీఆర్ఎస్

# మాజీ కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్



### బీఆర్ఎస్‌కు చెందిన పలువురు నేతలు బీజేపీలో చేరిక

### 35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్, బండి ప్రశాంత్‌లను బీజేపీలోకి ఆహ్వానించిన కేంద్ర మంత్రి

**కరీంనగర్, జనవరి 30(నినాదం):** బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్. బీఆర్ఎస్ సీనియర్ నేత, 35వ వార్డు కార్పొరేటర్ సాధవేని శ్రీనివాస్ బీఆర్ఎస్ కు రాజీనామా చేశారు. కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయనతోపాటు కరీంనగర్ అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బండి ప్రశాంత్ సైతం కాషాయ కండువా కప్పుకున్నారు. తమ అనుచరులతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిశారు. సంజయ్ సమక్షంలో బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు కోమాల అంజనేయులు వారికి కాషాయ కండువా కప్పి బీజేపీలోకి సాదరంగా ఆహ్వానించారు. కరీంనగర్ మాజీ మేయర్ సునీల్ రావు, బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ, రాష్ట్ర నాయకులు ఓదెలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంజయ్ మాట్లాడుతూ, బండి సంజయ్ కరీంనగర్ అభివృద్ధి కోసం నయాపైసా తీసుకురాలేదంటూ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలు చేస్తున్న ఆరోపణలను తోసిపుచ్చుతూ కరీంనగర్ కార్పొరేషన్ అభివృద్ధికి కేంద్రం తెచ్చిన నిధుల వివరాలను వెల్లడించారు. కేంద్రం నుండి దాదాపు 1500 కోట్ల రూపాయలకు పైగా నిధులు తెచ్చి కరీంనగర్ ను అభివృద్ధి చేశానని తెలిపారు.

## ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి అరెస్టును ఖండించిన జివి రామకృష్ణా రావు



**కరీంనగర్, జనవరి 30(నినాదం):** హుజూరాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే పాశి కౌశిక్ రెడ్డిని సమ్మక్క-సారలమ్మ జాతరకు వెళ్లే సమయంలో అడ్డుకుని అరెస్టు చేయడాన్ని తెలంగాణ రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా పార్టీ తీవ్రంగా ఖండిస్తోంది.అని జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షులు జివి రామకృష్ణ రావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వంత మండలమైన వీనవంక మండలంలో జరుగుతున్న ప్రపంచ ప్రసిద్ధి చెందిన సమ్మక్క - సారలమ్మ జాతర సందర్భంగా, జాతర ఏర్పాట్లు, భక్తులకు కల్పిస్తున్న మౌలిక సదుపాయాలు, తాగునీరు, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించి, భక్తులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లడం జరిగింది. ఒక ప్రజాప్రతినిధిగా, శాసనసభ సభ్యుడిగా ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి ప్రజా ప్రదేశాలను, ముఖ్యంగా మతపరమైన సాంస్కృతిక కార్యక్రమాలను సందర్శించడం ఒక బాధ్యతగా, విధిగా వుంది అన్నారు. సమ్మక్క జాతర వంటి మహత్తరమైన జాతర సందర్భంగా ప్రజల ఇబ్బందులు తెలుసుకొని, సంబంధిత అధికారులకు సూచనలు చేయడం ప్రజాప్రతినిధి యొక్క ముఖ్యమైన కర్తవ్యం. ఈ విధిని నిర్వర్తించేందుకు వెళ్లిన ఎమ్మెల్యేను అడ్డుకోవడం సరైన చర్య కాదని జిల్లా పార్టీ అభిప్రాయపడుతోంది. ఎమ్మెల్యేకు ఉన్న రాజ్యాంగబద్ధమైన హక్కులు, ప్రోటోకాల్ గౌరవించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా జిల్లా పార్టీ స్పష్టం చేస్తోంది. ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులు తమ బాధ్యతలను నిర్వర్తించే సమయంలో సహకారం ఉండాల్సిన అవసరం ఉందని మా అభిప్రాయం.ఈ ఘటనపై సంబంధిత అధికారులు పునఃసమీక్ష చేయాలని,అన్నారు. ప్రజాప్రతినిధుల విధులు బాధ్యతలను గౌరవిస్తూ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూడాలని తెలంగాణ రాష్ట్ర సమితి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు.జివి రామకృష్ణా రావు కోరారు.

## సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న కాంగ్రెస్‌ను ఆశీర్వదించండి

**కరీంనగర్, జనవరి 30(నినాదం):** దేశంలో ఎక్కడా లేని విధంగా బృహత్తర సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్న కాంగ్రెస్ ను కార్పొరేషన్ ఎన్నికల్లో ప్రజలంతా ఆశీర్వదించాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు కోరారు. శుక్రవారం నగరం లోని 11వ డివిజన్ కట్ట రాంపూర్ లో ఆకుల నర్మదా నర్సన్న నామినేషన్ సందర్భంగా నిర్వహించిన ర్యాలీలో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్రావు మాట్లాడుతూ, కరీంనగర్లో 11వ డివిజన్ కు అత్యధికంగా నిధులు సాధించి అభివృద్ధి చేసిన ఘనత మాజీ కార్పొరేటర్ ఆకుల నర్మద నరసన్నదేనని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో డివిజన్ ను అన్ని రంగాల్లో తీర్చిదిద్దుతామని రోడ్లు డ్రైనేజీల డ్రైనేజీలు నిర్మిస్తామని తెలిపారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించి అండగా నిలిచి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి బృహత్తర పథకాలను పేదల సంక్షేమానికి అమలు చేస్తున్నారని తెలిపారు.

## బాల్యవివాహాల నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**కోదాడ,జనవరి 30 (నినాదం):** బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వాయలసింగారం సర్పంచ్ నందిగామ శ్రీనివాసులు అన్నారు. గ్రామంలోని జిల్లా హైస్కూల్లో న్యాయ సేవా కమిటీ వారి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన బాల్య వివాహాల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. బాల్యవివాహాలు నేరమని ఆడపిల్లలను చదివించాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థులచే ,గ్రామస్తులచే ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి సౌమ్య , ప్రధానోపాధ్యాయులు చలసాని శేఖర్, నాగేందర్ రెడ్డి మండల న్యాయ సేవా సమితి కోఆర్డినేటర్ కోటయ్య, కొల్లు సుబ్బారావు, దాములూరి మురళి తదితరులు పాల్గొన్నారు.

## నేత్ర వైద్య శిబిరాల ఏర్పాటు అభినందనీయం



**నూతనకల్,జనవరి 30 (నినాదం):** మండల పరిధిలోని లింగంపల్లి గ్రామంలో సెంట్ మేరీస్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో ఉషోదయ లేజర్ హాస్పిటల్ (నకిరేకల్) సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పాల్గొన్న ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా సి.ఎస్.ఏ కౌన్సిలర్ మెంబర్ సిస్టర్ విజయ మాట్లాడుతూ ఈ వైద్య శిబిరం లో పాల్గొన్న వారికి ఉచితంగా మందులు,కళ్ల అద్దాలు అందజేశారు. ఆపరేషన్ అవసరం అయిన వాళ్ళకి నకిరేకల్ లో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుంది అన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సెంటర్ నిర్వాహకులు సిస్టర్ హర్ట్ మేరీ, సిస్టర్ సునీతతో పాటు వైద్య బృందం,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల వాల్‌పోస్టర్ ఆవిష్కరణ



**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** గుడిపల్లి మండలంలోని కోదండాపురం గ్రామంలో ఫిబ్రవరి 6 నుంచి 12 వరకు జరగనున్న శ్రీ పద్మావతి-గోదాదేవిల సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల వాల్ పోస్టర్‌ను శుక్రవారం దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ నేనావత్ బాలు నాయక్ ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని, భక్తుల ఆసక్తిని పెంపొందించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ భక్తులకు శ్రీ వెంకటేశ్వర స్వామి అనుగ్రహం పొందాలని, భక్తి భావాన్ని మరింతగా పెంపొందించాలని ఆశీర్వదించారు. కార్యక్రమంలో నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, శిరందాస్ కృష్ణయ్య, మాజీ ఎంపీపీ తెర సత్యం, మాజీ జడ్పీటీసీ మరుపాకల అరుణ సురేష్ గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ గజ్జల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.

## బొజ్జగూడెం తండాలో మహాత్మాగాంధీ వర్ధంతి



**కోదాడ,జనవరి 30 (నినాదం):** బొజ్జగూడెం తండాలో మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. సర్పంచ్ గుగులోతు నీలాబాయి శ్రీనివాస్ నాయక్ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. మహాత్ముడు ఆశయ సాధనకు ప్రతిఒక్కరు కృషి చేయాలని అన్నారు. గాంధీ ఆశయాలను గౌరవిస్తూ ప్రతి ఒక్కరూ కృషి వ్యాధి నిర్మూలనకు కృషి చేయాలని సర్పంచ్ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా నాగమణి, రవి, పంచాయతీ కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు గ్రామపెద్దలు పాల్గొన్నారు.

# క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్

**చదువుతో పాటు క్రీడలలో సత్తా చాటాలి**

**క్రీడలతో నాయకత్వ లక్షణాలు**

**గెలుపోటములను సమానంగా స్వీకరించాలి**

**ఎస్వి డిగ్రీ కళాశాల పాలకమండలి చైర్మన్ ఎం.సురేష్ రాజ్, సెక్రటరీ బి. సురేందర్ రెడ్డి**

**సూర్యాపేట ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** విద్యార్థులు చదువుతోపాటు క్రీడలలో సైతం రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని జాతీయస్థాయిలో రాణించిన వారికి ఉన్నత విద్య ను అభ్యసించడానికి ఉపాధి రంగంలో క్రీడా రిజర్వేషన్ ఉంటుందని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల చైర్మన్ డాక్టర్ ఎం .సురేష్ రాజ్, సెక్రటరీ బి .సురేందర్ రెడ్డి అన్నారు. ఆల్ ఇండియా 85 వ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్ సర్దార్ వల్లభాయ్ పటేల్ ఎయిడెడ్ కళాశాలలో నిర్వహించిన కబడ్డీ పోటీలలో గెలుపొందిన విద్యార్థులను శుక్రవారం కళాశాల ప్రిన్సిపల్ కెప్టెన్ డాక్టర్ వి. వెంకటేశులుతో కలిసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలతో విద్యార్థులలో నాయకత్వ లక్షణాలు అలవరుతాయని గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలని సూచించారు. యాజమాన్యం కళాశాల అభివృద్ధికి తోడ్పడుతుందని విద్యార్థులు కళాశాల కల్పిస్తున్న అన్ని రకాల సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎన్ ఎస్ఆర్ శాస్త్రి ,అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## వనదేవతలకు మొక్కులు సమర్పించిన భక్తులు



**కమలాపూర్, జనవరి 30 (నినాదం):** మండలంలోని కన్నూరు, కమలాపూర్ ,మాదన్నపేట,మర్రిపల్లి గూడెం గ్రామాల్లో జరుగుతున్న సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో గురువారం రాత్రి సమ్మక్క గద్దెకు రావడంతో తల్లి కుతూళ్లా గద్దెలపై ఉండడంతో మొదలైన మొక్కులు. శుక్రవారం భక్తులు అమ్మలను దర్శించు కోవడానికి అధిక సంఖ్యలో తరలి రావడంతో గద్దెలు కిక్కిరిసి పోయాయి. దింతో వాలింటిరులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా భక్తులను క్యూ లైన్ లలో పంపించడంతో భక్తులు దర్శనాలుచేసుకొని మొక్కులు సమర్పించుకున్నారు. భక్తులు తల్లులకు పసుపు కుంకుమ ఎత్తు బంగారం( బెల్లం),కొబ్బరికాయలు కొట్టి మొక్కులు సమర్పించారు. అదేవిదంగా తల్లులకు ఎదురు కోళ్ళు వేసి పలువురు భక్తులు మొక్కులు చెల్లించు కున్నారు. పలు రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు వన దేవతలను దర్శించుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు,భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఎస్సై మధు ఆద్వర్యంలో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

## భక్తులకు వెయ్యి బట్ట బ్యాగులు పంపిణీ



**కమలాపూర్, జనవరి 30 (నినాదం):** ప్లాస్టిక్ వాడకం నిరోదించి పర్యావర్ణాన్ని కాపాడుదాం అనే నినాదంతో మండల కేంద్రంలో గల విశ్వభారతి పాఠశాల యాజమాన్యం శుక్రవారం కమలాపూర్ జాతరలో భక్తులకు వెయ్యి బట్ట బ్యాగులను గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్, స్థానిక ఎస్సై మధు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ మధు, డైరెక్టర్ రాజు, ప్రభుత్వ ఉపాధ్యాయులు జక్కు క్రిష్ణ మూర్తి, ఉపాధ్యాయులు శిల్ పాక క్రిష్ణ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 13వ వార్డుకు తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోటీ



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ అభ్యర్థి శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. పట్టణంలోని 13 వార్డు నుండి తెలంగాణ రాజ్యాధికార పార్టీ తరపున కౌన్సిలర్ అభ్యర్థిగా బాలరాజు సాగర్ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షులు డి.విజయ యాదవ్, ప్రధాన కార్యదర్శి పూజారి స్వామి, దండు రాములు, బాలరాజు, సత్యం, కొండయ్య, చీర్ల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## గొడకొండ్లలో నూతన చెత్త బండి ప్రారంభం



**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** గొడకొండ్ల గ్రామంలో పరిశుభ్రత పెంపొందించడానికి ఒక ముఖ్యమైన పౌర సేవా కార్యక్రమ ఘట్టానికి శ్రీకారం చుడుతూ ఆ గ్రామ సర్పంచ్ కాశగోని వెంకటయ్య శుక్రవారం నూతనంగా చెత్త బండిని ప్రారంభించారు. గ్రామంలో ఇళ్లు, ఆసుపత్రులు, మార్కెట్లు పరస్పరం దూరంగా ఉండటం, పండుగల సమయంలో ఆలయ ఉత్సవాలు జరగడం, గ్రామ పరిధిలోని వి టి నగర్. ఒక పెద్ద వ్యాపార కేంద్రమైనందున చెత్త సమస్యలు తరచుగా ఎదురవుతాయి. ఈ కొత్త చెత్త బండితో చెత్త సేకరణ సులభతరమవుతుందని భావించి చెత్త బండిని ప్రారంభించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్ర గ్రామంగా తీర్చి దిద్దడమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నట్లు ఆయన చెప్పారు. స్వచ్ఛ మైన గ్రామం, సుస్థిర సమాజ నిర్మాణం కోసం కృషి చేయడమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సదుపాయాన్ని గ్రామ ప్రజలు వినియోగించుకొని, గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో తమ భాగస్వామ్యం అందించాలనిఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలి



**కోదాడ,జనవరి 30(నినాదం):** మహాత్మా గాంధీ ఆశయం మేరకు కుష్టు వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అనంతగిరి సర్పంచ్ నకిరేకంటి వీరభద్రమ్మ అన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి నిర్వహించారు. గాంధీ ఆశయాలను గౌరవిస్తూ కుష్టు వ్యాధి బాధ్యతలకు మద్దతుగా వ్యాధి నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయడానికి ప్రతిజ్ఞ గావించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రామకృష్ణ నాయకులు డేగ కొండయ్య ఎం ఎల్ హెచ్ పి సృజన, హెచ్ ఈ ఓ ఉపేందర్, సూపర్వైజర్ ఉమామహేశ్వరి, ఏఎన్ఎం శాంతకుమారి, నరసింహారావు, ఆశా కార్యకర్తలు మరియమ్మ, కనకమ్మ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## 31వ వార్డు నుంచి యెర్నేని కుసుమ నామినేషన్ దాఖలు



**కోదాడ, జనవరి 30(నినాదం):** కోదాడ మాజీ సర్పంచ్ యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు మునిసిపల్ ఎన్నికల్లో 31వ వార్డు నుంచి నామినేషన్ దాఖలు చేసి ఎన్నికల బరిలోకి దిగారు. గ్రామ పాలనలో తనకున్న అనుభవం, ప్రజాసేవ నేపథ్యం ఆధారంగా ఈ ఎన్నికల్లో పోటీ చేస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతిల ఆశీస్సులు, మద్దతుతోనే తాను ఈ ఎన్నికల్లో బరిలోకి దిగుతున్నట్లు యెర్నేని కుసుమ వెంకట్ రత్నం బాబు తెలిపారు. గతంలో సర్పంచ్‌గా ఉన్న సమయంలో చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తనకు ప్రధాన బలమని ఆమె అన్నారు. కాగా నామినేషన్ కు ముందు ఆమె దేవాలయాల్లో ప్రత్యేకపూజలు నిర్వహించారు.

## ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించాలి

**అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్**



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 30 (నినాదం) :** ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో జిల్లా ఇంటర్మీడియట్ , సంబంధిత శాఖల అధికారులతో ఇంటర్ ప్రాక్టికల్స్ పరీక్షల పై సమావేశం నిర్వహించారు. ఇంటర్మీడియట్ ప్రాక్టికల్ పరీక్షలు ఫిబ్రవరి 2 నుండి 11 వరకు ఉంటాయని,ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు తిరిగి మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉంటాయని తెలిపారు. ఈ పరీక్షలకు జిల్లాలోని 143 జూనియర్ కళాశాలల నుండి మొత్తం 9,251 మంది విద్యార్థులు హాజరుకానున్నారని, ఇందులో జనరల్ విభాగంలో 6,092 మంది, వొకేషనల్ విభాగంలో 3,159 మంది పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. అలాగే రెండవ సంవత్సరం విద్యార్థుల్లో ఎంపిసి లో 3,850 మంది, బైపిసి లో 2,016 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షల నిర్వహణ కు నల్గొండ జిల్లాలో మొత్తం 86 ప్రాక్టికల్ పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. ఇందులో 57 జనరల్ జూనియర్ కళాశాలలు మరియు 29 వొకేషనల్ జూనియర్ కళాశాలలు పరీక్షా కేంద్రాలుగా గుర్తించినట్లు వెల్లడించారు.. పరీక్షల నిర్వహణలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా ఫ్లయింగ్ స్క్వాడ్స్‌ను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ చేయాలని, పరీక్షా కేంద్రాల వద్ద క్రమశిక్షణ, నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని చెప్పారు. విద్యార్థులు పరీక్ష విధులు నిర్వహించే సిబ్బందికి ఇబ్బందులు లేకుండా తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (ఆర్టీసీ) సహకారంతో ప్రత్యేక బస్సు సదుపాయాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాశాఖ అధికారి దశ్రు ప్రిన్సిపల్స్ రాకేందు కుమార్, ధనరాజ్, పద్మ, శ్రీదేవి పాల్గొన్నారు.

## రెండవ వార్డులో భార్యా భర్తల నామినేషన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** ఒకే వార్డులో భార్యా భర్తలు నామినేషన్ దాఖలు చేశారు. వనపర్తి పట్టణంలోని రెండవ వార్డులో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన బి.కృష్ణ, బి.రమాదేవి శుక్రవారం నామినేషన్ పత్రాలను ఎన్నికల అధికారులకు దాఖలు చేశారు. బి.కృష్ణ మున్సిపల్ వైస్ చైర్మన్‌గా బి.రమాదేవి కౌన్సిలర్‌గా పనిచేశారు. గత 26 సంవత్సరాల నుండి భార్యా భర్తలు మున్సిపల్ కౌన్సిలర్లుగా గెలుస్తూ వస్తున్నారు. మున్సిపాలిటీలో ఓటమి ఎరగని నేతలుగా వారికి పేరు ఉంది. గతంలో వారు బిజెపిలో ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కాంగ్రెస్ పార్టీలో చేరారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎప్పుడు పోటీ చేసిన వార్డు ప్రజలు నా వెంటే ఉంటున్నారని, ఈ సందర్భంగా వార్డు ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని బి.కృష్ణ చెప్పారు.


## ఫిర్యాదులన్నిటిని ఎప్పటికప్పుడు రిజిస్టర్‌లో నమోదు చేయాలి

**కలెక్టర్ బి.చంద్రశేఖర్**



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 30(నినాదం):** మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్‌లో సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు ఫిర్యాదులన్నింటిని రిజిస్టర్‌లో నమోదు చేయాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ ఆదేశించారు. శుక్రవారం అయన కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మున్సిపల్ ఎన్నిక్షల జిల్లా కంట్రోల్ రూమ్ ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఇప్పటివరకు కంట్రోల్ రూమ్ కు వచ్చిన ఫిర్యాదులు, టోల్ ఫ్రీ నెంబర్ 18004251442కు వచ్చిన ఫిర్యాదులు, అలాగే వాట్సాప్ నంబర్ 6305951279కు వచ్చిన ఫిర్యాదులను రిజిస్టర్‌లో తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్ కు వచ్చిన అన్ని రకాల ఫోన్ కాల్స్ ఫిర్యాదులన్నింటిని ప్రత్యేకంగా రిజిస్టర్లు ఏర్పాటు చేసి టోల్ ఫ్రీ నెంబర్ కు వచ్చిన ఫిర్యాదులు ,వాట్సాప్ నెంబర్‌కు వచ్చిన ఫిర్యాదులను నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. కంట్రోల్ రూమ్‌లో ఎన్నికలకు సంబంధించిన అన్ని రకాల సమాచారాన్ని సిద్ధంగా ఉంచుకోవాలని ,ముఖ్యంగా నోడల్ అధికారులు వారి ఫోన్ నెంబర్లు, మున్సిపాలిటీ వారిగా సమాచారం , ఇతర సమాచారం అంతా సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిబ్బందికి ఫిర్యాదుల నమోదు పై పలు సూచనలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రజలు ఏదైనా ఫిర్యాదులను చేయదలిస్తే జిల్లా కంట్రోల్ రూమ్ నంబర్ 18004251442 కు ఫోన్ చేసి తెలియజేయవచ్చని తెలిపారు.

## బీఆర్ఎస్ అభ్యర్థిగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి నామినేషన్



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి పట్టణంలోని 29 వ వార్డు బీఆర్ఎస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి శుక్రవారం నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని అభ్యర్థికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా భారతి ప్రేమ్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని, వార్డు అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని హామీ ఇచ్చారు.

# ఘనంగా జాతిపిత వర్ధంతి



**చింతపల్లి, జనవరి 30 (నినాదం):** మండల కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో శుక్రవారం జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి హోమంతాలపల్లి సర్పంచ్ వంగాల స్రవంతి రమేష్ ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షుడు వందనపు ఆంజనేయులు, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి కొరివి గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు కొమిరిశెట్టి వినోద్ కుమార్ , బిజెపి మండల అధ్యక్షుడు సముద్రాల నగేష్, వి.కే. శ్రీనివాస్,చెట్లపల్లి హరిప్రసాద్, కొకొండ్ల నారాయణ, వీరమళ్ళ యాదయ్య, దాచేపల్లి మధు, ఆగిరి రవీందర్, మంచన శ్రీనివాస్, మిల్లు సురేష్, మిల్లు జంగయ్య, ఆగిరి నరేందర్ ,ఆగిరి శ్రీనివాస్ , ఆకారపు శ్రీకాంత్, టి.కిశోర్,మంచుకొండ జంగయ్య, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటేశ్వర కళ్యాణంలో ఎమ్మెల్యే దంపతులు



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** ఖిల్లా ఘణపురం మండలం గట్టుకాడిపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శుక్రవారం నిర్వహించిన కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, శారదా రెడ్డి దంపతులు పాల్గొని స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించి కైంకర్యాలను నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో పాల్గొనేందుకు ఎమ్మెల్యే దంపతులకు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు. దాదాపు మూడు గంటల పాటు కొనసాగిన కళ్యాణ మహోత్సవంలో తలంబ్రాలు, జీలకర్ర బెల్లం, మాంగళ్య ధారణ కార్యక్రమాలను వేద పండితులు ఎమ్మెల్యే దంపతులతో ప్రత్యేకంగా చేయించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ శ్రీ వేంకటేశ్వర స్వామి వారి కరుణ కటాక్షాలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. అనంతరం వేద పండితులు దంపతులకు వేద ఆశీర్వాదాలు అందించారు. అనంతరం భక్తులతో కలిసి వారు స్వామివారి అన్న ప్రసాదాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు, మహిళలు, యువకులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నామినేషన్ దాఖలు చేసిన మాజీ వైస్ చైర్మన్ వాకిటి



**వనపర్తి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** వనపర్తి మున్సిపాలిటీలోని 30 వ వార్డు నుండి బీఆర్ఎస్ అభ్యర్థిగా అయిదవసారి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ శుక్రవారం తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. ఎన్నోసార్లు కౌన్సిలర్ గా గెలుపొంది వార్డు అభివృద్ధి కోసం కృషి చేశారు. గత కౌన్సిల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ గా పనిచేశారు. దీంతోపాటు బీఆర్ఎస్ అధికార ప్రతినిధిగా కూడా పనిచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో తనను ఆదరించి గెలిపించాలని వార్డు ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారాలమ్మ
# ఆశీస్సులు ప్రజలపై ఉండాలి

- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- ఇచ్చిన మాట మేరకు సమ్మక్క సారలమ్మ జాతరకు నూతన తారు రోడ్లు..
- ఇచ్చిన మాట తప్పేది లేదు.. భక్తులకు మెరుగైన సౌకర్యాలను కల్పించాలి
- వనదేవతలు దర్శించుకున్న ఎమ్మెల్యే



**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం):** సమ్మక్క సారలమ్మ తల్లుల ఆశీస్సులతో ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నిలువెత్తు బం గారం సమర్పించారు.పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి, జూలపల్లి, ఎలిగేడు, సుల్తానాబాద్ మండలం నారా యణపూర్ గ్రామంలో గురువారం సమ్మక్క, సారల మ్మల జాతర మహోత్సవం సందర్భంగా గద్దెలపై కొలువు తీరిన వనదేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ముందుగా ఎలిగేడు మండల కేం ద్రంలో తుర్కలమద్దికుంట గ్రామం లో అమ్మవార్లకు నిలువెత్తు బంగారాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ,ఇచ్చిన హామీ మేరకు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ రూ. 1 కోటి రూపాయలతో, పెద్దపల్లి మండలం తురకల మద్ది కుంట గ్రామంలో రూ. 1 కోటి రూపాయల నిధులతో సమ్మక్క సారలమ్మ జాతరకు వచ్చే భక్తుల సౌకర్యార్థం నూతనంగా తారు రోడ్లు నిర్మాణం పూర్తి చేయడం జరిగింది అని అన్నారు. ఇచ్చిన మాట నెరవేర్చడమే తప్పా మాట తప్పేది లేదని స్పష్టం చేశారు. సమ్మక్క సారలమ్మ జాతరకు విచ్చేసే భక్తులకు ఎలాంటి లోటుపాట్లు లేకుండా మెరుగైన సౌకర్యాలు కల్పించాలని జాతర కమిటీ సూచించారు.ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## సమ్మక్క సారలమ్మ ఆశీస్సులు
# ప్రజలపై ఉండాలి

పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు - నిలువెత్తు బంగారాన్ని సమర్పించిన ఎమ్మెల్యే





**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం):** వన దేవతలు సమ్మక్క సారలమ్మ ఆశీస్సులతో పెద్దపల్లి నియోజక వర్గం ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని అమ్మవార్ల కు నిలువెత్తు బంగారాన్ని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు సమర్పించారు. శుక్రవారం సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి, నీరుకుల్ల, తొగర్రాయి గ్రామా ల్లోని శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర లను సందర్శిం చి అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా నీరుకుల్ల గ్రామంలో అమ్మవార్లకు ని లువెత్తు బంగారాన్ని సమర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, రైతులు, అ న్ని వర్గాల ప్రజలు పాడిపంటలతో, సుఖ సంతోషాలతో విరజిల్లుతూ జీవించాలని అన్నారు. ఆయా గ్రామాలలో అధికార యంత్రాంగం భక్తులకు ఎలాం టి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసి నట్లు తెలిపారు. రూ 1 కోటి వ్యయం తో నీరుకుల్ల జాతర వరకు తారు రోడ్డు నిర్మించినట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మి నుపాల ప్రకాష్ రావు, సర్పంచులు జూపల్లి తిరు మలరావు, వీరగొని రమేష్ గౌడ్,కాంపల్లి సతీష్, నీరుకుల్ల జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్, దామోదర్ రావు,కల్లేపల్లి జానీ శ్రీగిరీ శ్రీనివాస్,ప డాల అజయ్ గౌడ్,చిలుక సతీష్,సాయిరి మహేం దర్, పలువురు కాంగ్రెస్ పార్టీ లీడర్లు, జాతర కమి టీల చైర్మన్లు, సర్పంచులు, అధికారులు పాల్గొన్నారు.

# వనంలో నుంచి జనంలోకి

- గద్దెలపై కొలువు దీరిన సమ్మక్క సారలమ్మ
- లక్షలాది భక్తులతో కిటకిటలాడుతున్న మినీ మేడారం నీరుకుల్ల
- జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్



**సుల్తానాబాద్, జనవరి 29 (నినాదం):** వనంలో నుంచి జనంలోకి డప్పుచప్పులతో శివ సత్తుల పూనకాలతో గద్దెలపై సమ్మక్క సారలమ్మ దేవతలు కొలువు దీరారని జాతర చైర్మన్ పొన్నం చంద్రయ్య గౌడ్ స్పష్టం చేశారు.సుల్తానాబాద్ మం డలం నీరుకుల్లలో రెండేళ్ల కోసారి జరుగుతున్న సమ్మక్క సారాలమ్మ మినీ మేడారం జాతరను పుర స్కరించుకొనిబుధవారం సారాలమ్మ, గురువారం సమ్మక్క తల్లి దేవతలు రంగనాయకుల గుట్ట నుం డి వనదేవతలు ప్రత్యేక పూజలతో గద్దెలపైకి చేరు కున్నారు. సమ్మక్క సారలమ్మ గద్దెలపైకి చేరుకోవ డంతో శివశక్తులు పూనకాలు డప్పు చప్పులు మా రుమోగాయి. భక్తులు భక్తిశ్రద్ధలతో నిలువెత్తు బం గారం సమర్పించుకొని, దేవతలను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. సీఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, అశోక్ రెడ్డి పోలీస్ సిబ్బంది ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా భక్తులకు ఎలాం టి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకుం టున్నారు. ఈ కార్యక్రమంలో నీరుకుల్ల సర్పంచ్ కాంపల్లి సతీష్, వెగురుపల్లి తోపాటు ఉప సర్పం చ్ సతీష్ గౌడ్, ఈవో ముద్ద సాని శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మంథనిలో ఘనంగా మహాత్ముని వర్ధంతి



**మంథని టౌన్ జనవరి 30 (నినాదం) :** జాతిపిత మహాత్మా గాంధీ వర్ధంతిని మంథని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో గల మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయిలి ప్రసాద్ మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమ పోరాటాన్ని ఏకతాటిపై నడిపి స్వాతంత్ర ఫలాలను అందించిన మహనీయుడు మహాత్మా గాంధీ అనికొనియాడారు. భారతదేశ స్వాతంత్రం కోసం మహాత్మా గాంధీ సత్యం, అహింసా మార్గంలో చేసిన పోరాటం ప్రపంచ వ్యాప్తంగా పౌర హక్కుల ఉద్యమాలకు స్ఫూర్తిని చ్చిందని అన్నారు.భారత ఆర్థిక వ్యవస్థ బలోపేతం కోసం ఖాదీ, గ్రామీణ పరిశ్రమలను ప్రోత్సహించారన్నారు.బ్రిటిష్ పాలకుల నుండి భారత దేశానికి స్వాతంత్ర్యం తీసుకు రావడంలో కీలక పాత్ర పోషించిన నాయకుడు, సామాజిక కార్యకర్త మహాత్మా గాంధీ అని కొనియాడారు. బిజెపి ప్రభుత్వం మహాత్మా గాంధీ ఉపాధి హామీ పేరును లేకుండా చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సత్యం అహింస బాటలో నడుస్తూ ప్రతి ఒక్కరికి హింస అనేది లేకుండా శాంతితో కూడుకున్న నైతిక విలువలతో ముందు కెళ్లాలని మాకు ఎల్లప్పుడు దిశా నిర్దేశం చేస్తూ ఉంటారని శ్రీధర్ బాబు నిజమైన గాంధీయవాది అని అన్నారు. ఈకార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్, పెంటరి రాజు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, కిషన్ జి, మాజీ ఎంపీపీ కొండా శంకర్, ఎరుకల ప్రవీణ్, బండారి ప్రసాద్ ,మూల పురుషోత్తం రెడ్డి, మారుపాక నిహారిక పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబా పూలే బి.సి. బాలికల
# గురుకులలో స్పర్శ్ లెప్రసీ అవేర్‌నెస్ క్యాంపెయిన్

- అనగా జాతీయ కుష్టు నిర్మూలన అవగాహన
- జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె. ప్రమోద్ కుమార్



**పెద్దపల్లి ప్రతినిధి, జనవరి 30 (నినాదం):** మహాత్మ గాంధి వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతి బాపులే బిసి బాలికల గురుకులలో స్పర్శ్ లెఫ్రసి అవగాహన సదస్సు నిర్వహించారు.అనంతరం కుష్టు వ్యాధి నిర్మూలనలో భాగస్వాములు అవుదామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీ వర్ధంతి రోజున ప్రతి సంవత్సరం జాతీయ కుష్టు నిర్మూలన దినోత్సవం యాంటీ లేప్రోసి డే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.ఈ నెల 30వ తేదీ నుండి ఫిబ్రవరి 13వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో డీ.పీ.ఎం.ఓ,లతో పాటు అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు, ఏ.ఎన్.ఎం.లు, సూపర్వైజర్లు పాల్గొని ప్రజల్లో అవగాహన కల్పిస్తారని అన్నారు. అలాగే అన్ని గ్రామ పంచాయతీలలో యూత్ సంఘాలు,అంగన్వాడీ కేంద్రాలు, డ్వాక్రా గ్రూప్ మహిళలను భాగస్వాములుగా చేసి ప్రతిజ్ఞలు చేయించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. స్పర్శ లేని రాగి లేదా గోధుమ రంగు మచ్చలు కనిపించిన వెంటనే సమీప ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని సూచించారు. కుష్టు వ్యాధిని ప్రాథమిక దశలో గుర్తించి పూర్తి చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని, నిర్లక్ష్యం చేస్తే అంగవైకల్యం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి.శ్రీరాములు, డిప్యూటీ పారా మెడికల్ అధికారులు కె.రమేష్, బి. దేవి సింగ్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఉమా మహేశ్వర్, ఎం.పీ.హెచ్.ఈ.ఓ రాజేష్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, పాఠశాల ప్రిన్సి పాల్ దీప్తి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కార్పొరేట్లకు ఊడిగం చేసేలా నూతన లేబర్ కోడ్స్

ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలి - ఐ.ఎఫ్.టీ.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెంకన్న



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 30(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన లేబర్ కోడ్స్ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసేలా ఉన్నాయని, వాటితో కార్మిక వర్గానికి ఎలాంటి లాభం లేదని సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఐ.ఎఫ్.టీ.యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ.వెంకన్న అన్నారు. కేంద్ర ప్రభుత్వ నియంత ధోరణిని నిరసిస్తూ ఫిబ్రవరి 12న తలపెట్టిన దేశవ్యప్త సమ్మెలో భాగంగా శుక్ర వారం సింగరేణి రామగుండం రీజియన్-3 ఏరియా జనరల్ మేనేజర్ మధుసూధన్ కు సమ్మె నోటిస్ అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడులను ఏప్రిల్ నుండి అమలు చేసేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఎన్డీఏ హయంలోని బిజెపి ప్రభుత్వం కార్మిక చట్టాలు మార్చవద్దని కేంద్ర కార్మిక సంఘాలు హితవు పలికిన పేడచెవిన పెట్టి బీహార్ ఎన్నికల తర్వాత మరింత వేగం పెంచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక వర్గంలో ఎంత వ్యతిరేకత వచ్చినప్పటికీ, బీజేపీ తమ విధానాలు అమలు చేయడం లక్ష్యంగా ముందుకుసాగుతుందని విమర్శించారు. సంఘటిత, అసంఘటిత కార్మికులు వీధుల్లోకి వచ్చి బలమైన కార్మిక ఉద్యమాలు నిర్మించాలని, లేదంటే బిజెపి ప్రభుత్వం మరింత కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతుందన్నారు. కార్మిక సంఘాలు తలపెట్టిన సమ్మెను విఫ లం చేసేందుకు కేంద్ర సర్కార్ అనేక కుట్రలతో ప్రయత్నం చే స్తుందని మండిపడ్డారు. పోరాడి సాధించుకున్న 8 గంటల పని సమయాన్ని 12 గంటలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ప్రధానంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులందరూ పార్టీలు, యూనియన్లకు అతీతంగా మద్దతుగా నిలిచి ఫిబ్రవరి 12న జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారుఎస్ సి సి డబ్ల్యూ యు నాయకులు నరేష్ మోహన్. రవీందర్, శివ, రాజు, శ్రీకాంత్ పాల్గొన్నారు.

## శ్రీ శ్రీ శ్రీ విద్య ప్రకాశానందగిరి ఆశ్రమమును సందర్శించిన ఎమ్మెల్యే



**నిర్మల్ ప్రతినిధి, (సారంగాపూర్) జనవరి 30 (నినాదం):** సారంగాపూర్ మండలం బీరవెల్లి గ్రామంలో శ్రీ శ్రీ శ్రీ విద్యా ప్రకాశ నందగిరి గీతాశ్రమ 43 వ వార్షికోత్సవ కార్యక్రమంలో బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షులు బస్వపురం లక్ష్మీ నర్సయ్య, మాజీ ఎమ్మెల్యే నల్ల ఇంద్రకరణ్ రెడ్డి, సర్పంచ్ ఎల్లయ్య, కంకేట సర్పంచ్ సాహెబ్ రావ్, సీనియర్ నాయకులు రాంశంకర్ రెడ్డి, సాగర్ రెడ్డి, ఉప సర్పంచ్ లు ప్రశాంత్, తాండ్ర సర్పంచ్ నర్సయ్య, మండల నాయకులు మధు, ఆనంద్,తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# కాషాయ జెండా ఎగరేస్తాం



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పై కాషాయ జెండా ఎగరేస్తామని జెండా ఎమ్మెల్సీ మల్క కొమురయ్య పేర్కొన్నారు. శుక్ర వారం మున్సిపల్ ఎన్నికల సందర్భంగా మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ 60 డివిజన్ల బీజేపీ అభ్యర్థులు మరియు బీజేపీ శ్రేణులతో కలిసి మంచిర్యాల పట్టణం విశ్వనాథ ఆలయం నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు నిర్వహించిన బీజేపీ విజయ సంకల్ప ర్యాలీలో బీజేపీ జాతీయ నాయకులు ప్రేమేందర్ రెడ్డి గారు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి గారు మరియు బీజేపీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్ గారితో కలిసి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ లో భాజపా సర్కారు తో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించాలని ఆయన కోరారు.

# ప్రజలందరిపై వనదేవతల ఆశీర్వాదం ఉండాలి



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** వనదేవతల ఆశీర్వాదం ప్రజలందరిపై ఉండాలని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గోదావరి నది తీరంలో కొలువుదీరిన సమ్మక్క-సారలమ్మలను దర్శించుకుని, మొక్కులు చెల్లించుకొన్నారు.మంచిర్యాల నియోజకవర్గ ప్రజలు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో ఎల్లప్పుడూ ఉండాలని సకుటుంబ సమేతంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు నడిపెల్లి విజిత్ కుమార్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# ఐ ఆర్ సి భవిత కేంద్రాలను సందర్శించిన సీఎంఓ



**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 30 (నినాదం)** సిర్పూర్, కౌటాల చింతలమానేపల్లి ఐఆర్ సి భవిత కేంద్రాలను శుక్రవారం సీఎంఓ బి. శాంతి కుమార్ సందర్శించారు. విద్యార్థుల హాజరు, ప్రత్యేక అవసరాలు గల పిల్లల గృహ సందర్శన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఫిజియోథెరపీ వివరాలను తెలుసుకొని, రికార్డులను పరిశీలించి తగు సూచ నలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌటాల, చింతల మానేపల్లి ఎంఈఓలు జి. హనుమంతు, పి. జయరాజు పాల్గొన్నారు.

# ఆశీర్వదించండి.. అభివృద్ధిని కొనసాగిద్దాం



**మంచిర్యాల, జనవరి 30(నినాదం):** రానున్న ఎన్నికల్లో మంచిర్యాల కార్పొరేషన్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించాలని, అభివృద్ధిని కొనసాగిద్దామని ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు పేర్కొన్నారు. శుక్రవారం ఆయన మంచిర్యాల మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్పొరేషన్ పరిధిలోని 60 డివిజన్ అభ్యర్థులు విజయం సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. రెండేళ్లలో చేసిన అభివృద్ధి పనులు కాంగ్రెస్ కు పట్టంకడతాయని అన్నారు. కార్పొరేషన్ ను కాంగ్రెస్ వశం చేసుకుని పాలక మండలితో మరింత అభివృద్ధి లోకి తీసుకువెళ్తామని స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నుంచి పెద్ద ఎత్తున నిధులు తీసుకువస్తానని భరోసా ఇచ్చారు. రెండు వేల పడకల ఆసుపత్రి ఏర్పాటు చేయడం తన లక్ష్యమని అన్నారు. విద్య, వైద్యం కోసం ఎవరు కూడా ఇతర ప్రాంతాలకు వెళ్లే పరిస్థితి రాదని వివరించారు. గుడిపేటలోని ఎల్లంపల్లి ప్రాజెక్టు వద్ద చేప పిల్లల పెంపకం కేంద్రం జాతీయ స్థాయిలో అక్కడ ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రజలే ఊపిరిగా పని చేస్తా

- నిరంతర అభివృద్ధి కోసం శ్రమిస్తా
-3వ వార్డు అభ్యర్థి కందునూరి సమత కుమార్
- ముస్లిం మహిళ బలపర్చిన బిజెపి కౌన్సిలర్ అభ్యర్థి నామినేషన్



**సుల్తానాబాద్, జనవరి 30 (నినాదం):** ప్రజలే ఊపిరిగా పనిచేస్తూ, నిరంతరం అభివృద్ధి కోసం శ్రమిస్తానని మూడో వార్డు కౌన్సిలర్ అభ్యర్థి కందునూరి సమత కుమార్ స్పష్టం చేశారు. మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపల్ పరిధిలోని 3వ వా ర్డుకు ముస్లిం మహిళ బలపరిచిన బీజేపీ కౌన్సిలర్ గా కందునూరి సమత కుమార్ గురువారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చే శారు. అంతకంటే ముందు పట్టణంలో వార్డు ప్రజలతో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ, 3వ వార్డు ను అభివృద్ధి , ప్రజలకుసేవ చేసేందుకు ఎన్నికల్లో మీ ముందుకు వస్తున్నానని పెద్ద మనసుతో ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక ఓట్ల మెజార్టీతో గెలిపించాలని కోరారు . వార్డులో అనేక మౌలిక సదుపాయాల విద్యుత్ వీధిదీపాలు, మంచినీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ, సీసీరోడ్లు, వార్డు పరి శుభ్రత పరిష్కారానికి అధికారుల సహాయసహ కారాలతో పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలి పారు. ఈ కార్యక్రమంలోబిజెపి శ్రేణులు, మూడో వార్డు ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొ న్నారు.

## ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలి : కలెక్టర్ కోయ శ్రీ హర్ష

- ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్రస్థాయిలో పంట పోలాల పరిశీలన
- ఆయిల్ ఫామ్ పంట పోలాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**పెద్దపల్లి ప్రతినిధి,జనవరి 30(నినాదం):** ఫిబ్రవరి నెలలో 50 ఎకరాల ఆయిల్ ఫామ్ ప్లాంటేషన్ పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. పెద్దపల్లి మండలం రంగాపూర్,గట్టి సింగారం గ్రామాలలో రవీందర్ రెడ్డి అనే రైతు నూతనంగా సాగు చేస్తున్న ఆయిల్ ఫామ్ పంట పొలాలను ట్రాక్టర్ పై ప్రయాణిస్తూ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రంగా పూర్, గట్టి సింగారం గ్రామాలలో రైతులందరూ కలిసి 100 ఎకరాల వరకు ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకు వచ్చారని తెలిపారు.ఆయిల్ ఫామ్ పంట ప్రోత్సహించేందుకు ఇక్కడ గుట్ట పై విద్యుత్ సరఫరా నిమిత్తం 9 లక్షల రూపాయలు కలెక్టరేట్ నుంచి కేటాయించి పనులు పూర్తి చేసామని కలెక్టర్ పేర్కొన్నారు.ఫిబ్రవరి నెలలో 50 ఎకరాలలో ఆయిల్ మొక్కల నాటే పనులు పూర్తి కావాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట జిల్లా హార్టికల్చర్ అధికారి జగన్ మోహన్ రెడ్డి,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అధికార మదంతో సీపీ గౌస్ ఆలంపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

- తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలి
- మైనారిటీ నేత ఎండీ.ఫయాజ్



**యైటింక్లయిన్ కాలనీ, జనవరి 30(నినాదం):** ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలంను ఉద్దేశించి చేసిన అహంకారపూరిత వ్యాఖ్యలను మైనారిటీ నేత ఫయాజ్ తీవ్రంగా ఖండించారు. శుక్రవారం అయన మీడియాతో మాట్లాడుతూ..విధి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించే అధికారులను రాజకీయాల్లోకి లాగి వారిని వ్యక్తిగతంగా దూషించడం సరైన పద్ధతి కాదని ఆయన పేర్కొ న్నారు. ఒక సమర్ధవంతమైన అధికారిగా పేరు తెచ్చుకున్న సీపీ గౌస్ ఆలం పై ఇష్టారితిన మాట్లాడటం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ డిపార్ట్మెంట్ కె వన్నెతెచ్చే విధంగా కృషి చేస్తున్నటువంటి అధికారి పై కౌశిక్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మైనారిటీ వర్గాల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని పేర్కొన్నారు. చట్టాన్ని గౌరవించాల్సిన ఎమ్మెల్యేలే పోలీసులను బెదిరించడం, వారిని కించపరచడం ప్రజాస్వామ్యానికి చేటని మండిపడ్డారు. ఏ పార్టీకో, ఏ వ్యక్తికో అధికారులు కొమ్ముకాయరని, కేవలం రాజ్యాంగానికి లోబడి పనిచేస్తారన్న విషయాన్ని గ్రహించాలన్నారు. శాంతి భద్రతల పరిరక్షణకై నిరంతరం కృషి చేస్తున్న సీపీ పట్ల అసభ్యకరంగా మాట్లాడినందుకు ఆయన వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కౌశిక్ రెడ్డి తన భాషను మార్చుకోవాలని హితావు పలికారు. రాజకీయ ప్రయోజనాల కోసం అధికారుల ప్రతిష్టను దిగజార్చే ప్రయత్నం చేస్తే మైనారిటీ వర్గాల తరపున పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని హెచ్చరించారు.

## అభ్యర్థులు తప్పనిసరిగా ఎన్నికల ఖర్చులు సమర్పించాలి ఎన్నికల పరిశీలకులు జి వీరారెడ్డి

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 30.(నినాదం):** మున్సిపల్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులంతా తమ ఎన్నికల ఖర్చుల వివరాలను తప్పనిసరిగా నిర్ణీత గడువులోగా సమర్పించాలని జిల్లా మున్సిపల్ ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. వీరా రెడ్డి తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్‌తో కలిసి సంబంధిత అధికారులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను నిరంతరం పర్యవేక్షిస్తూ, అన్ని రకాల ఫారాలు, రిజిస్టర్లను సక్రమంగా పూరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు షుజావుద్దీన్, డీఈవో భోజన్న, డీసీఓ నర్సయ్య, అసిస్టెంట్ వ్యయ పరిశీలకులు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



# సమ్మక్క సారలమ్మలను దర్శించుకున్న ప్రముఖులు






**మేడారం, జనవరి 30 ( నినాదం):** శుక్రవారం మేడారం సమ్మక్క సారలమ్మ జాతరలో పలు ప్రముఖులు పాల్గొని అమ్మవారి దర్శనం చేసుకుని మొక్కులు చెల్లించుకున్నారు. రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ,రాష్ట్ర పంచాయతీ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ కుటుంబ సమేతంగా అమ్మవార్ల దర్శనం చేసుకున్నారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ సైతం అమ్మవారి దర్శనం చేసుకున్నారు. కవిత, తలసాని శ్రీనివాస్ యాదవ్, ఎంపీ బలరాం నాయక్, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, సికింద్రాబాద్ కంటోన్మెంట్ శాసనసభ్యులు గణేష్, భూపాల్ పల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణ మేడారం జాతరను సందర్శించి అమ్మవారు దర్శనం చేసుకున్నారు. పొలిటికల్ ఎకనామిక్ అడ్వైజర్ నళిని రఘురాం, రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ సౌమ్య మిశ్రా అమ్మవార్లకు మొక్కులు చెల్లించారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ గ్యారత్ వెన్ వుమెన్ అమ్మవారి దర్శనం చేసుకున్నారు. బ్రిటిష్ డిప్యూటీ హై కమిషన్ కు గద్దెల వద్ద జరిగిన నూతన కట్టడాలు అభివృద్ధి గురించి అందులోని విశేషాలు గురించి మంత్రి సీతక్క వివరించారు.

## విశ్వసనీయత సత్య నిష్టతకు...

# నిలువెత్తు నిదర్శనం నినాదం

### మాజీ కో ఆప్షన్ సభ్యులు మహమ్మద్ నూరుద్దీన్ ఫరూక్



**జవహర్ నగర్, జనవరి 30 ( నినాదం):** విశ్వసనీయత సప్రమాణత కు నిలువెత్తు నిదర్శనం నినాదం పత్రిక అని గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని జవహర్ నగర్ మాజీ కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ నూరుద్దీన్ ఫరూక్ అన్నారు. విశ్వసనీయత, సత్యనిష్టత, ప్రామాణికత, సార్వజనీయత యోజిత గల నినాదం పత్రిక నూతన క్యాలెండర్ 2026 ను శుక్రవారం మాజీ కోఆప్షన్ సభ్యులు మహమ్మద్ నరుద్దీన్ ఫారుక్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా చేసుకొని కలం వీరులు చేసే పోరాటం అజరామర మైనది అని వారి సేవలు సమాజానికి ఎంతో స్ఫూర్తినిస్తాయన్నారు. సమాజంలో మార్పు తీసుకురావాలని తపనతో అక్షరాన్ని ఆయుధంగా చేసుకున్న నేటి జర్నలిస్టులు భావితరాలకు ఆదర్శమన్నారు. జర్నలిజం అనేది కేవలం ఒక వృత్తి కాదు అది సామాజిక బాధ్యత సమాజపు చీకటి కోణాలను వెలుగులోకి తెచ్చే క్రమంలో ఒక జర్నలిస్టు తన జీవితాన్ని ఏ విధంగా పనంగా పెడతాడో వివరించే అక్షర సైనికుల అజరామరణ పోరాటం విలువ కట్టలేమన్నారు. సమాజానికి వార్తలను వడ్డించే క్రమంలో జర్నలిస్టులు తమ జీవితాన్ని వార్తగా మార్చుకుంటున్న తీరు ఆదర్శనీయమన్నారు. నినాదం పత్రిక ఆంధ్ర ప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలోనే కాక యావత్ భారతదేశం లోని అన్ని వర్గాల ప్రజలు నాయకులు జనులు మెచ్చిన పత్రిక అని కొనియాడారు. నిజాలను నిర్భయంగా వ్రాసే నినాదం పత్రిక పత్రికా రంగంలో నూతన వరవడికి శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. నినాదం దినపత్రిక ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ సమాజంలో జరుగుతున్న అవినీతి అక్రమాలపై నిరంతరం పర్యవేక్షిస్తూ నిఘానేత్రంలా పనిచేస్తున్న దినపత్రిక కీర్తి ఎన్నదగినది అన్నారు. నినాదం దినపత్రిక యాజమాన్యం ప్రతినిత్యం ప్రజా ఉపయోగకరమైన వార్తలను అందిస్తూ శైలిలోనూ భావంలోనూ యాస, భాషలోనూ వినూత్న పందాను అవలంబిస్తూ పత్రికాలోకానికి దిక్సూచిగా మారడం హర్షనీయమన్నారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక తన ప్రత్యేకతను చాటుకుంటూ ప్రధాన పత్రికలతో పోటీపడుతూ నినాదం నెంబర్ వన్ దినపత్రికగా నిలుస్తుందని జోష్యం చెప్పారు. జనామోదమైన కథనాలకు నిలవెత్తు నిదర్శనం నినాదం దినపత్రిక అని ఉన్న నానుడికి సరైన నిర్వచనం అన్నారు. రానున్న రోజుల్లో నినాదం దినపత్రిక నెంబర్ వన్ స్థానంలోకి ఎదుగుతుంది అనడంలో అతిశయోక్తి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు, పాఠకులు పాత్రికేయులు, కొలిపాక లక్ష్మణ్, ఆకుల నరసింహా, తూటి శ్రీనివాసులు, శ్రీధర్, పందిరి శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా వేయకుండా

# తీవ్ర అన్యాయం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

### బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి

**డోర్నకల్ మరిపెడ మున్సిపాలిటి పై బీఆర్ఎస్ జెండా ఎగరవేస్తాం: మాజీ మంత్రి రెడ్యానాయక్**




**డోర్నకల్/మరిపెడ జనవరి 30(నినాదం)** అమలుకాని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వానికి మరిపెడ మున్సిపాలిటీ ప్రజలు ఓట్లు వేయకుండా తగిన బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల పర్యవేక్షకులు ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 5,6,7,8,9,10,11,12,13,14,15 వార్డులలో నామినేషన్లు దాఖలు చేసిన అభ్యర్థుల తరపున ర్యాలీగా పాల్గొని నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం జిల్లా గ్రంధాలయ మాజీ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు గెస్ట్ హౌస్ లో విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం కేవలం మాటల ప్రభుత్వం మాత్రమేనని తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఎన్నికలో ఇచ్చిన 420 హామీలో ఏ ఒక్క ఆమెని కూడా నెరవేర్చలేదని,ఆరు గ్యారెంటీలను 100 రోజులలో పూర్తి చేస్తామని ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మాయలో పాలన చేస్తున్నారన్నారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాత్రమే అభివృద్ధి,సంక్షేమ ఫలాలు ప్రజలకు అందాయన్నారు. మారుమూల గ్రామాలను,తండాలను గ్రామపంచాయతీలుగా చేసి మా తండాలో మాదే రాజ్యం అనే నినాదాన్ని న్యాయం చేసిన ఏకైక నాయకుడు మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్తు, పెట్టుబడి సహాయంగా రైతుబంధు,రైతు అకాల మరణం చెందితే రైతు బీమా,గిట్టుబాటు ధర కల్పించి రైతులను రాజుగా చేసిన ఘనత కూడా మాజీ సీఎం కేసీఆర్ కే దక్కుతుందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తి కావస్తున్న ప్రతిపక్ష పార్టీపై అబద్దాలను చెప్పుకుంటూ పబ్బం గడుపుతున్నారే తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు.ఎన్నికలు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మున్సిపాలిటీ ఎన్నికలలో ఓట్లతో బుద్ధి చెప్పాలన్నారు.బీఆర్ఎస్ గ్రామస్థాయి నాయకులు,కార్యకర్తలు ధైర్య పడవద్దని అందరికీ అండగా బీఆర్ఎస్ నాయకులు ఉంటారన్నారు.మరిపెడ మున్సిపాలిటీలోని అన్ని వార్డులలో తిరుగుతూ ప్రతి ఇంటికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన అమలుకు అని హామీలను ప్రజల చెంతకు చేర్చాలన్నారు. మున్సిపాలిటీ వార్డులలో ఎలాంటి సమస్యలు ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపాలిటీ పీఠం ఎక్కగానే తీర్చు తామనే దీమాను ఓటర్లకు కల్పించాలన్నారు.మాజీ మంత్రి రెడ్యానాయక్ మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజల కష్టసుఖాలను చూడకుండా సూర్యాపేట, హైదరాబాద్ తిరుగుతూ పబ్బం గడుపుతున్నారే తప్ప డోర్నకల్ నియోజకవర్గంలో తట్టెడు మట్టి తీసిన పాపాన పోలేదన్నారు. నా రాజకీయ జీవితంలో ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల కష్ట సుఖాలను విని తీర్చానని,ఓడిన గెలిచిన ప్రజల మధ్యనే ఉంటూ ప్రజలలో తిరుగుతున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నీటిలో పోసిన పన్నీరు లాగే ఉంది తప్ప,ప్రజలకు చేకూరేది ఏమీ లేదన్నారు.ఇప్పటికైనా మున్సిపాలిటీ ప్రజలు మున్సిపాలిటీ ఎన్నికలలో ఆలోచించి ఓటు వేయాలన్నారు. స్థానికంగా ఉండే నాయకులనే ఎన్నుకోవాలని కోరారు. డోర్నకల్,మరిపెడ మున్సిపాలిటీలలో బి ఆర్ ఎస్ జెండా ఎగురవేస్తామని ధీమను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి మంజుల నవీన్ రావు,బీఆర్ఎస్ నాయకులు మహేందర్ రెడ్డి,రామడుగు అచ్చుతారావు,మాజీ జడ్పీటీసీ శారదా రవీందర్ నాయక్, మాజీ ఎంపీపీ అరుణ రాంబాబు నాయక్,పట్టణ అధ్యక్షులు ఉప్పాల నాగేశ్వర్ రావు, బీఆర్ఎస్ మండల నాయకులు రాంపల్లి రవి,గంధసిరి కృష్ణ, అజ్మీరా రెడ్డి నాయక్, పాంగోత్ వేంకన్నా,బోడ భాస్కర్ నాయక్,నాయకులు కార్యకర్తలు ఇంకా తదితరులు పాల్గొన్నారు.

# మారేడు ఆకుపై అమ్మవార్ల ప్రతిరూపం

### గుండేటి రాజు కుంచె నుండి జాలువారిన అపురూపం



**జగిత్యాల ప్రతినిధి, జనవరి 30, నినాదం** జగిత్యాల జిల్లాలో కవులు, కళాకారులకు కొదవదలేదని మరోసారి నిరూపితమైంది. తెలంగాణలో నాలుగు రోజుల పాటు జరిగే గిరిజన జాతర కుంభమేలాను తలపించేలా లక్షలాది మంది భక్తులు మొక్కులు చెల్లించుకుంటున్నారు.అయితే జగిత్యాలకు చెందిన చిత్రకారుడు కళాశ్రీ గుండేటి రాజు మారేడు ఆకుపై సమ్మక్క– సారక్క ప్రతిమలను తన కుంచెతో చిత్రీకరించి కళను చాటుకుని అందరి ప్రశంషలు అందుకున్నారు. శుక్రవారం సమ్మక్క, సారక్క ఇద్దరు తల్లులు గద్దెపై కొలువుదీరిన సందర్భంగా అమ్మవార్లపై ఉన్న భక్తితో మారేడు ఆకుపై తల్లులను గీసి అందరిని అబ్బురపర్చారు. గుండేటి రాజు కుంచె నుండి జాలువారిన సమ్మక్క–సారలమ్మల అపురూప చిత్రాన్ని చుసి జగిత్యాల జిల్లా వాసులు ఆయనకు అభినందనలు తెలియజేశారు.





## అమెజాన్‌లోకి

# నారీ నారీ నడుమ మురారి

సంక్రాంతి కానుకగా విడుదలై, విజయం అందుకున్న కామెడీ ఎంటర్‌టైనర్ మూవీ 'నారీ నారీ నడుమ మురారి' ఓటీటీ విడుదల తేదీ తాజాగా ఖరారైంది. 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో ఫిబ్రవరి 4 నుంచి స్ట్రీమింగ్ కానుంది. తెలుగుతో పాటు కన్నడ, తమిళం, మలయాళం, హిందీలోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతుందని సదరు సోషల్ మీడియా వేదికగా ప్రకటించింది. సంక్రాంతి బరిలోకి చివరిగా వచ్చిన ఈ చిత్రం ప్రేక్షకులను నవ్వుల్లో ముంచెత్తింది. ఇద్దరమ్మాయిల మధ్య నగిలిపోయే వ్యక్తిగా హీరో శర్వానంద్ , హీరోయిన్లుగా సాక్షి వైద్య, సంయుక్త ఆకట్టుకున్నారు. సీనియర్ నటుడు నరేశ్, సత్య, సునీల్, వెన్నెల కిశోర్ తమ మార్క్ కామెడీతో అలరించారు.

NINADAM CINEMA



# కమల్, రజనీ, మల్టీస్టారర్ మూవీ

### జైలర్ డైరెక్టర్ చేతికి ప్రాజెక్ట్



ఇండియన్ సినిమా స్థాయిని మరో మెట్టు పైకి తీసుకెళ్లిన పాన్ ఇండియా చిత్రాలు, సీక్వెల్స్, ప్రీక్వెల్స్ హవా కొనసాగుతూనే ఉంది. ఇదే క్రమంలో మల్టీస్టారర్ సినిమాలపై కూడా ప్రేక్షకుల్లో ఆసక్తి పెరుగుతోంది. ముఖ్యంగా టాప్ స్టార్స్ కలిసి కనిపిస్తే ఆ సినిమా రిలీజ్‌కు ముందే భారీ హైప్ క్రియేట్ అవుతోంది. అలాంటి క్రేజీ కాంబినేషన్‌లో ఒకటిగా సూపర్ స్టార్ రజినీకాంత్ మరియు యూనివర్సల్ స్టార్ కమల్ హాసన్ కలిసి నటించే సినిమా గత కొన్నాళ్ల క్రితం ఒక్కసారిగా సెన్సేషన్‌గా మారిన విషయం తెలిసిందే. ఇప్పటికే ఈ ఇద్దరు లెజెండరీ నటులు కలిసి కనిపించే ఒక ప్రాజెక్ట కమల్ హాసన్ నిర్మాణంలో ఉందన్న వార్తలు ఉన్నప్పటికీ, అది కాకుండా మరోసారి వీరి కలయికలో కొత్త సినిమా రాబోతుందన్న ప్రచారం ఇప్పుడు తమిళ సినీ వర్గాల్లో హాట్ టాపికగా మారింది. తాజాగా వినిపిస్తున్న బజ్ ప్రకారం, ఈ భారీ మల్టీస్టారర్ ప్రాజెక్టను 'జైలర్' దర్శకుడు నెల్సన్ దిలీప్ కుమార్ టేకోవర్ చేసినట్టు టాక వినిపిస్తోంది. ఈ వార్తలకు మరింత బలం చేకూర్చేలా, నెల్సన్ ఇప్పటికే రజినీకాంత్ కమల్ హాసన్ కలయికపై ఒక అనౌన్స్మెంట్ కట్ లేదా కాన్సెప్ట్ వీడియో తరహా విజువల్‌ను సిద్ధం చేస్తున్నాడన్న రూమర్స్ కూడా వినిపిస్తున్నాయి. అయితే ఈ ప్రాజెక్ట వెంటనే సెట్స్‌పైకి వెళ్లే అవకాశం మాత్రం తక్కువగా ఉందని సమాచారం. ప్రస్తుతం నెల్సన్ 'జైలర్ 2'తో పాటు ఇతర కమిట్‌మెంట్స్‌లో బిజీగా ఉండగా, తెలుగులో కూడా ఒక సినిమా చేయాల్సి ఉన్నట్టు తెలుస్తోంది.



# టాలీవుడ్‌కు కొత్తందం.. రషా థడానీ

ఘట్టమనేని జయకృష్ణ హీరోగా అజయ్ భూపతి తెరకెక్కిస్తోన్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఇందులో హీరోయిన్‌గా రవీనా టాండన్ కుమార్తె రషా థడానీ నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఆమె ఫస్ట్‌లుక్‌ను పంచుకున్నారు. మంగ అనే పాత్రలో ఆమె నటిస్తున్నట్లు వెల్లడించారు. ఇందులో రషా చాలా బలమైన.. నటనకు ప్రాధాన్యమున్న పాత్రలో కనిపించనున్నారు. జయకృష్ణకు ఇది తొలి సినిమా కాగా.. రషా ఇప్పటికే 'ఆజాద్' సినిమాతో బాలీవుడ్‌లో తొలి అడుగు వేశారు. ఇప్పుడీ కొత్త చిత్రంతో తెలుగు ప్రేక్షకుల్ని పలకరించనున్నారు. ఈ సినిమా కథలో మహేశ్‌బాబు, రవీనా టాండన్ ప్రమేయం ఏమీ లేదని ఇటీవల ఓ ఇంటర్వ్యూలో అజయ్ భూపతి చెప్పారు. వాస్తవికతకు పెద్దపీట వేస్తూ భావోద్వేగాలతో మనసుల్ని హత్తుకునే ప్రేమకథలా దీన్ని రూపొందించనున్నట్లు తెలిపారు.

## జియో హాట్‌స్టార్‌లోకి

# 6న వస్తున్న రాజాసాబ్



ప్రభాస్ హీరోగా మారుతి దర్శకత్వంలో వచ్చిన ఫాంటసీ హారర్ కామెడీ చిత్రం 'ది రాజాసాబ్'. సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకువచ్చిన ఈ సినిమా ఇప్పుడు ఓటీటీలోకి వచ్చేందుకు సిద్ధమైంది. జియో హాట్‌స్టార్ వేదికగా ఫిబ్రవరి 6 నుంచి స్ట్రీమింగ్ కానుంది. దేవనగర సంస్థానానికి ఒకప్పుడు జమిందారు గంగాదేవి (జరీనా వహాబ్). అంత గొప్ప నేపథ్యమున్నా తన మనవడు రాజు అలియాస్ రాజాసాబ్ (ప్రభాస్)తో కలిసి గంగమ్మగా సాధారణ జీవితం గడుపుతుంటుంది. తన నాన్నమ్మ అంటే రాజుకు ప్రాణం. వయసు ప్రభావం కారణంగా మతిమరుపు సమస్యలతో బాధపడుతూ ఉంటుంది గంగమ్మ. తనకు సంబంధించిన చాలా విషయాల్ని మరిచిపోయినా తన భర్త కనకరాజు (సంజరుదత్)ని మాత్రం మరిచిపోదు. తనకు కలలో కనిపిస్తున్న తాతని ఎలాగైనా వెతికి తీసుకురమ్మని రాజాసాబ్‌ని కోరుతుంది. కానీ, కనకరాజే తనకున్న రకరకాల విద్యలతో నాన్నమ్మ, మనవడిని నర్సాపూర్ అడవిలోని రాజమహల్‌కి వచ్చేలా చేస్తాడు. ఒక దశలో ఇద్దరినీ చంపేయాలని కూడా అనుకుంటాడు. మార్మిక విద్యలెన్నో తెలిసిన కనకరాజుని రాజాసాబ్ ఎలా ఎదుర్కొన్నాడు అసలు కనకరాజు గతమేమిటిఅతని లక్ష్యమేమిటి రాజాసాబ్ జీవితంలోకి వచ్చిన ముగ్గురమ్మాయిలు భైరవి (మాళవిక మోహనన్), లబెస్సీ (నిధి అగర్వాల్) అనిత (రిద్ధి కుమార్) ఎవరు తదితర విషయాలను సినిమా చూసి తెలుసుకోవాల్సిందే.

# పల్నాడు నేపథ్యంలో భగవంతుడు

టాలీవుడ్ యువ నటుడు తిరువీర్ ప్రధాన పాత్రలో నటించిన తాజా చిత్రం 'భగవంతుడు'. పల్నాడు నేపథ్యంలో ఈ సినిమా రాబోతుండగా.. తాజాగా చిత్ర యూనిట్ టీజర్‌ను విడుదల చేసింది.పల్లెటూరి నేపథ్యంలో సాగే పీరియడ్ డ్రామాగా రూపొందుతున్న ఈ చిత్రం టీజర్‌లో చూపించిన విజువల్స్ మరియు తిరువీర్ పవర్‌ఫుల్ డైలాగ్ డెలివరీ సినిమాపై భారీ ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. మసూద, ది గ్రేట్ ప్రీ వెడ్డింగ్ షో వంటి చిత్రాలతో నటుడిగా తన సత్తా చాటిన తిరువీర్ ఇందులో మరో విభిన్నమైన మరియు భావోద్వేగపూరితమైన పాత్రలో కనిపించబోతున్నాడు. జీజీ విహారి దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని రవి పనస ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్‌పై రవి పనస నిర్మిస్తుండగా ఫరియా అబ్దుల్లా కథానాయికగా నటిస్తోంది. రిషి నాగరాజు, కాలకేయ ప్రభాకర్, రవీంద్ర విజరు, మురళిధర్ గౌడ్ తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఈ చిత్రం తెలుగుతో పాటు, తమిళం, మలయాళం, కన్నడ, హిందీ భాషల్లో ఏకకాలంలో విడుదల కాబోతుంది.



Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787